ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
3-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 216 పేజీలు: 10+4 వెల: 6.50

కొట్టుకుపోయిన ఏడు వంతెనలు 2లో
ఒక్కడే 41 మంది పోలీసులను ఎలా గాయపరిచాడు: స్వామి 5లో


మోకాలిలోతు నీటిలో వరదబాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న సిఎం చంద్రబాబు

# అంతులేని జలవిషాదం



## ఇంకా భారీ వరదల్లోనే చిక్కుకున్న విజయవాడ

● రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెగని వర్షాలకు కకావికలైన రాష్ట్ర ప్రజలు ● బుడమేరు పొంగడంతో మరింత దిగజారిన పరిస్థితి ● పెదలంకలో కొట్టుకుపోయిన 300 పాడి గేదెలు ● ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు ● ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ప్రత్యేక హెలికాప్టర్లతో బాధితులకు చేయూత

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాలు వరద గుప్పిట చిక్కుకున్నాయి. రెండురోజుల పాటు కురిసిన వర్షాలకు నగరం నీట మునిగింది. బుడమేరు పొంగడంతో పరిస్థితి మరింత దిగజారింది. దాదాపు 2.76 లక్షల మంది ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వారి ఇళ్లన్నీ ఆరడుగుల మేర నీటిలో మునిగాయి. ముందస్తుగా భారీ వర్ష సమాచారం ఉన్నా అధికార యంత్రాంగం సమర్థంగా వ్యవహరించలేదు. అనుకున్న విధంగా సహాయక చర్యలు చేపట్టలేకపోయింది. ఇంత వరద వస్తుందని అంచనా వేయలేకపోవడంతో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. దీంతో సిఎం చంద్రబాబు రంగంలోకి దిగాల్సి వచ్చింది. సింగ్‌నగర్ ప్రాంతంలో ఆయన పడవలో పర్యటించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి అక్కడే మకాం వేయాల్సి వచ్చింది. బుడమేరు ముంపు సమస్య ఇప్పటిది కాదు. దీన్ని నిర్లక్ష్యం చేసిన పాపం ఇప్పుడు నగరాన్ని ముంచెత్తింది. వరద ప్రభావంతో విజయవాడ నగరం, శివారు ప్రాంతాలు, పలుకాలనీలు నీటమునిగాయి. నగరానికి రాకపోకలు పూర్తిగా స్తంభిం >>2

# అవిశ్రాంత సహాయం

## మోకాలిలోతు వరదనీటిలో నడుస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని బుడమేరు వరద ముంచెత్తిన క్రమంలో వరద బాధితులకు పునరావాసం, సహాయక చర్యలు కల్పించే విషయంలో సిఎం చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా, ఆయన వరద నీటిలో బోటుల్లో ప్రయాణం చేస్తూ బాధితులను కలుసుకుంటున్నారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు ఆయన వరదబాధితులను కలుసుకుంటున్నారు. మధ్య, మధ్యలో ఆయన విజయవాడ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ వెంటనే మళ్లీ సహాయక చర్యల పర్యవేక్షణకు >>2


వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు 2లో

# విజయవాడ - హైదరాబాద్ రాకపోకలు పునరుద్ధరణ

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా సంభవించిన అతిభారీ వర్షాలు వరదలకు దారితీసి వేలాది కుటుంబాలకు నరకాన్ని చూపాయి. కట్టుబట్టలతో ఉన్నఫళంగా ఇంటిని, పశువులను వదిలి ప్రాణాలు కాపాడుకోడాన్ని పరుగులు తీసిన ప్రజలు పెద్దసంఖ్యలో ఆస్తులను, గృహోపకరణ వస్తువులను కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రలను కలుపుతున్న గరికపాడు పాలేటి కొత్తబ్రిడ్జినుండి హైవే-65పై వాహనాల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శ్రీరాం బ్రదర్స్ ధనుంజయ, సాయిప్రసాద్ హైవేపై నిలిచిపోయిన వాహనదారులకు ఆహారం, మంచినీరు అందజేశారు. నందిగామ మండలం ఐతవరం వద్ద మునేటి వరద ప్రవాహం తగ్గటంతో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత వాహనాలకు రాకపోకలకు అనుమతి ఇచ్చారు. దాదాపు గం.24ల పాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేయటంతో ప్రయాణీకులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకుంటున్న బాధితులను కలుసుకున్న నేతలు రాజగోపాల్, రఘురామ్ వారిని పరామర్శించి ప్రభుత్వంద్వారా తగిన పరిహారం అందే విధంగా కృషిచేస్తామని, ఎవరికి అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. జగ్గయ్యపేట పట్టణ ప్రాంతంలోని బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర నిత్యావసర వస్తువుల కిట్స్‌ను వితరణగా అందజేశారు.


వరద ప్రవాహానికి దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిస్తున్న రైల్వే జిఎం జైన్

ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జిఎం జైన్ 2లో

# వరద సాయానికి అడ్డంకులు లేవు

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద సహాయక చర్యలకు ఎటువంటి ఆర్థిక సమస్యలు అడ్డంకిగా లేవని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ విజయవాడ అన్నారు. వరదల్లో చిక్కుబడిన వారిని పునరావాస కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వర్షాలు కురియడంతో సింగ్ నగర్ ప్రాంతంలో వరద ఉధృతి పెరిగింది. 100,200 ఏళ్ల చరిత్ర చూసినా ఇంత భారీగా వర్షం అదే విధంగా విజయవాడలో వరద ప్రభావం లేదని తెలుస్తోంది. 2009 కంటే ఇప్పుడు భారీగా వర్షాలు కురిసాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఇంత పెద్దస్థాయిలో వరద వస్తుందని ఊహించలేదు. తెలంగాన ప్రాంతంలో ఎగువన కురిసిన వర్షాలకు స్థానికంగా వర్షాలు తోడవడంతో ఈ పరిస్థితి ఎదురైంది.

ముఖ్యమంత్రి దార్శనికత ముందుచూపు వల్ల ఆపదలో ఉన్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టేందుకు వీలైంది. అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు సాయం అందించడంతో అధికార యంత్రాం గాన్ని సర్వసన్నద్ధం చేశారు. రెవెన్యూ, పోలీస్ పురపాలక అన్ని శాఖల అధికారుల సమ న్వయంతో ముంపు ప్రభావిత బాధితులకు సహాయ సహకారాలుఅందించడం జరుగుతోంది. మానవ >>2

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

## మరింతగా వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ, ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. సెప్టెంబర్5వ తేది నాటికి పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయని తెలిపింది. కోస్తాంధ్ర తీరాన్ని అనుకొని ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు పేర్కొంది.

రాజస్తాన్ జైసల్మేర్ నుంచి విదర్భ తెలంగాణా మీదుగా మచిలీపట్టణం వరకు రుతుపవన ద్రోణి ఆవరించి ఉండనున్నట్లు అంచనా వేసింది. ఇప్పటికే పలు చోట్ల కురుస్తోన్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగి ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. పంట పోలాలు దెబ్బతిన్నాయి., రవాణా వ్యవస్థ దెబ్బతింది. వంతెనలు ఒరిగాయి. 15మంది వరకు మరణించారు. మళ్లీ తుఫాను అంటుంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# వరదసాయంలో ఇంత అలసత్వమా?

## నేను స్వయంగా రంగంలోకి దిగినా మొద్దనిద్ర వదలని అధికారులు

## ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు: సిఎం చంద్రబాబు ఆగ్రహం


సహాయ చర్యలపై ఓ అధికారితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆపదలో ఉన్న వారికి సహాయక చర్యలు అందించడంలో నిర్లక్ష్యం ఏమిటీ? అని సిఎం నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇది ఎంత మాత్రం సహించరాని విషయమన్నారు. స్వయంగా తానే రంగంలోకి వరద సహయక చర్యల్లో పాల్గొంటుంటే కొందరు అధికారులు మొద్దునిద్ర వదలకపోవడం దారుణమన్నారు. అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించినా వరద బాధితులకు అందించడంలో ఆలస్యం దారుణమన్నారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని వచ్చేదిగా ఉండాలన్నారు. సహయక చర్యలో ఇప్పటి అధికారులు మొద్దు నిద్ర వదలలేదన్నారు. ఇదే రకంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వం మాదిరిగా తాను సహించనన్నారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న కొందరు ఉన్నతాధికారుల కారణగా ఆహారం పంపిణీలో జాప్యం జరిగిందని ఓ మంత్రి సిఎం దృష్టికి తీసుకుని వచ్చారు. గత ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వ విధేయులుగా ముద్రపడి, నాటి అధికారపార్టీలో అంటకాగిన కొందరు అధికారులు విధుల్లో ఉన్న చోట ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పంపిణీ సక్రమంగా వేగంగా జరుగకుండా ఉద్దేశపూర్వకంగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరును గుర్తించినట్లు తెలిపారు. వీఆర్‌లో ఉండి వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు డిఎస్పీ నుంచి డిఐజీ స్థాయి అధికారులు కొందరు వచ్చారని, వారిలో కొందరు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మంత్రులు చేసిన వాదనతో సిఎం చంద్రబాబు ఏకీభవించారు. ఆయా అధికారుల పనితీరుపై వెంటనే నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు కోరారు.

ఆహారం పంపిణీ ఎందుకు ఆలస్యమైందో వివరణ కావాలన్నారు. బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై మంత్రులు ఉన్నతాధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న హెలికాప్టర్ ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి సిఎం తెలుసుకున్నారు. మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైతో పాటుగా పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. బాధితులు సెల్‌ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడ >>2

# కొత్తగా ఏడు వ్యవ'సాయం' పథకాలు

**గుజరాత్‌లోని సనంద్‌లో మొట్టమొదటి సెమికండక్టర్ యూనిట్**

**ఉద్యానవన సుస్థిర అభివృద్ధికి 1129.30 కోట్లు**

**కృషివిజ్ఞాన కేంద్రాలకు 1202 కోట్లు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్రక ఏబినెట్ ఏడు ప్రధాన పథకాలను ఆమోదించింది. రైతుల జీవనశైలినిపెంపొందించి వారికి రాబడులను మరింత పెంచేందుకుగాను ఈస్కీంలు తోడ్పడతాయని కేంద్రం వెల్లడించింది. మొత్తం ఏడు పథకాలకు 14,235.30 కోట్ల వ్యయం కాగలదని ఈ మొత్తం కేటాయింపులకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మొదటగా డిజిటల్ వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటుచేసి రైతుల జీవితాలను మరింత మెరుగుచేసేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకోసం ఈమిషన్ ఏర్పాటుకు 2817 కోట్ల వ్యయంతో అంచనాలు వచ్చాయి.

ముందు రైతుల రిజిస్ట్రీని ఏర్పాటుచేస్తారు. గ్రామాలు, భూమి మ్యాప్‌లతో రిజిస్ట్రీ ఉంటుంది. అలాగే సాగుచేసిన పంటల రిజిస్ట్రీకూడా ఉంటుంది. ఇక రెండో అంశంకింద కృషి నిర్ణాయక ప్రోత్సాహక వ్యవస్థ ఉంటుంది. భూసారం వివరాలు, డిజిటల్ వ్యవస్థలో పంట అంచనాలు, మొత్తం పటల దిగుబడుల వివరాలను డిజిటైజ్‌చేస్తారు. పంటరుణాలకు కూడా ఈ మిషన్‌లోనే అనుసంధానంచేస్తారు. కృత్రిమ మేధ, బిగ్‌డేటా వంటి ఆధునిక టెక్నాలజీలు అమలవుతాయి. మొబైల్‌ఫోన్లలోనే కొత్త పరిజ్ఞానాన్ని అందచేస్తారు. ఇక ఆహార పౌష్టికాహార భద్రతకు మొత్తం ఆరు కీలకాంశాలతో మరో పథకం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 3979 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా. ఈ కార్యాచరణవల్ల 2047 నాటికి ఆహారభద్రతను కల్పించవచ్చని అంచనా. వ్యవసాయంలో కొత్తకొత్త పద్ధతులపై విద్యావిధానం, పర్యవేక్షణ, సోషల్ సైన్సెస్ వంటి వాటికి 2291 కోట్లు కేటాయించారు.

ఈ పథకం కింద వ్యవసాయ విద్యార్థులు, పరిశోధకులు ప్రస్తుత సవాళ్లకు ధీటుగా ఎదురయ్యేవిధంగా ఈ పథకం అమలుచేస్తారు. ప్రకృతి వ్యవసాయం, వాతావరణ మార్పులపై ఈ చర్యలుంటాయి. అలాగే పశుసంవర్ధకశాఖకు సంబంధించి మరో 1702 కోట్లతో కొత్తపథకం తీసుకువస్తున్నారు. పశుసంవర్ధక, డైయిరీపరంగా మరింతగా అధునాతన పద్ధతులతో >>2

# రాజస్థాన్‌లో కుప్పకూలిన మిగ్29 యుద్ధ విమానం

**బార్మర్(రాజస్థాన్), సెప్టెంబరు 2:** భారత వాయుసేనకు చెందిన మిగ్29 యుద్ధవిమానం కుప్పకూలిపోయింది. ప్రమాదానికి సాంకేతిక లోపమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే పైలట్‌మాత్రం సురక్షితంగా బయట పడినట్లు పోలీసులు తెలిపారు. రాత్రివేళ శిక్షణా సమయంలో ఈ యుద్ధవిమానం కూలిపోయింది. బార్మర్ సెక్టార్‌లో రాత్రివేళల్లో యుద్ధవిమానాలపై శిక్షణ ఇస్తారు. ఐఎఫ్ మిగ్ 29 విమానం ఆదిశగానే రాత్రివేళల్లో శిక్షణ ఇస్తున్న తరుణంలో తీవ్రస్థాయి సాంకేతిక లోపం తలెత్తి కుప్పకూలిపోయినట్లు తేలింది. అయితే ముందుగానే సమస్యను గుర్తించిన పైలట్ పారాచూట్ సాయంతో బయటపడినట్లు చెపుతున్నారు. పైలట్ సురక్షితంగానే ఉన్నాడని, ఎలాంటిప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని ఎయిర్‌పోర్స్ వెల్లడించింది. అయితేప్రమాదానికి గల కారణాలపై కోర్టు ఆఫ్ ఎంక్వయిరీకి ఆదేశించారు. రాత్రి పదిగంటలనప్రాంతంలో ఈ యుద్ధవిమానం నివాసిత ప్రాంతంలోనే కుప్పకూలింది.



వరదనీటిలో చిక్కుకున్న విజయవాడ నగరం



వరదబాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం



ప్రకాశం బ్యారేజ్ గేట్లను ఢీకొన్న బోట్లు

# అవిశ్రాంత సహాయం

>> వెళ్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయన నిర్విరామంగా సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేసారు. సోమవారం ఉదయం వరకు ఆయన ఆయన ఈ పర్యటన కొనసాగించారు. నేరుగా వరద బాధితులను కలుసుకున్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బోటులో పర్యటిస్తు న్నారు. అజిత్‌సింగ్‌నగర్, కృష్ణలంక, ఇబ్రహీం పట్టణం, ఫెర్రీ, జుపూడి, మూలపాడు ప్రాంతాల్లో పర్యటించారు. మూలపాడు, జూపూడి ప్రాంతాల్లో పర్యటించారు. జూపూడి, మూలపాడుల్లో ఇళ్ళలోకి నీళ్లు వచ్చి చేరడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో బాధి తుల వద్దకు వెళ్లి సిఎం సమస్యలు తెలుసుకు న్నారు. విపత్తును దీటుగా ఎదుర్కొనే విషయంలో ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని చంద్రబాబు కోరారు. ఇబ్బందులుంటే ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీనెంబర్‌కు 112,107లకు కాల్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. ఎవ్వరు అధైర్యపడవద్దని, అండగా ఉంటానని బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిర్విరామ పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు ఉదయం 4గంటల సమయంలో విజయవాడ కలెక్టర్ వద్ద ఏర్పాటు చేసిన బస్సులో విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లారు. కొద్దిసేపటికే నిద్రలేచి అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం మళ్లీ బాధితులను పరామర్శించేందుకు ఆయనసిద్ధమయ్యారు. ఆ తరువాత సింగ్‌నగర్‌కు బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు, కృష్ణలంక, జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సిఎం చంద్రబాబు పర్యటించారు. బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరపున చేపట్టి పునరావాస కార్యక్రమాలు, ఆహర పంపిణీపై ఆరా తీసారు.

యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర్‌నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్ళగలిగినంత దూరం అందులో ప్రయా ణించి. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు. బురద నీటిలోను కాలినడకనే తనపర్యటన కొనసాగిం చారు, మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ఆదుకుంటుం దని, ,ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు.

## వ్యవ'సాయం' పథకాలు

>> రైతులను చదువరులను చేయాలని నిర్ణయించారు. ఇక ఉద్యానవన శాఖపరంగా కూడా సుస్థిర అభివృద్ధిదిశగా రూపుమార్చేందుకు వీలుగా 1129.30 కోట్లతో కొత్తపథకం తీసుకువచ్చారు. వాతావరణపరిస్థితులను తట్టుకునే వీలైన పంట లను అభివృద్ధిచేయడం, కూరగాయలు, పూల సాగు, పుట్టగొడుగుల పెంపకం వంటి పంటలను కూడా ప్రోత్సహించేందుకు ఈపథకం ముఖ్యో ద్దేశ్యం. కృషి విజ్ఞాన కేంద్రాలను 1202 కోట్లతో అభివృద్ధిచేసేందుకు ఆమోదం తెలిపారు. అలాగే సహజవనరుల పర్యవేక్షణ, అభివృద్ధికి 1115 కోట్లతో మరో కొత్తపథకానికి కూడా కేంద్ర కేబినెట్‌ఆమోదం తెలిపింది. అదేవిధంగా భారత్ సెమికండక్టర్ మిషన్‌లోభాగంగా కేబినెట్ గుజరాత్‌లోని సనంద్‌లో 3300 కోట్లతో కొత్తసెమికండక్టర్ యూనిట్‌ను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది. పారిశ్రామిక, ఆటోమోటివ్, విద్యుత్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలి కామ్, మొబైల్‌ఫోన్లకు ఎంతో ఉపకరించే సెమి కండక్టర్ చిప్‌లకొరత తీరినట్లవుతుంది.

# జలవిషాదం

>> చాయి. బుడమేరు ప్రభావిత ప్రాంతాలు, కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. శివారు ప్రాంతాలవారు పడవల్లో ప్రయాణిస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో దాదాపు 5-7 అడుగుల మేర వరదనీరు చేరగా, ప్రధాన, అంతర్గత రహదారులపై 4 అడుగుల ఎత్తున వరద నీరు ప్రవహిస్తోంది. ప్రజలు బయటకు వచ్చేందుకు అవకాశం లేక, నిత్యావసర వస్తువులు తెచ్చుకునేందుకు వీలులేక బిక్కుబిక్కుమని ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి వరద నీరు పెరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చేరడంతో విద్యుత్ సరఫరా ఆపేశారు. దీంతో అనేక ప్రాంతాలు చీకట్లో మగ్గుతున్నాయి. ఎత్తయిన భవనాల్లో చిక్కుకుపోయినవారు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రులు అధికారులు ఆదివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నా, సహాయక చర్యలు ఆశాజనకంగా లేక ఆందోళన చెందుతున్నారు. ముంపు ప్రాంతాల్లో కొన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించగా చాలామంది ఇళ్లలోనే ఉండిపోయి అవస్థలు పడుతున్నారు. నూజివీడు వైపు వెళ్తున్న ఓ కుటుంబం వరదనీటిలో చిక్కుకుపోగా వాహనం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. వారు తప్పించుకుని సింగ్‌నగర్‌లో ఎత్తయిన ఓ ఇంటిలో తలదాచుకోగా చుట్టూనీరు చేరడంతో వారికి ఆహారం, తాగునీరు అందలేదు. విజయవాడ శివారు వాంబేకాలనీలోకి నాలుగు అడుగుల మేర నీరు చేరింది. బుడమేరు ఉధృతి పెరిగి కట్ట పై నుంచి పొంగి ఏలూరు కాలవలోకి పొర్లడంతో విజయదుర్గనగర్ బుడమేరు మధ్యకట్ట అంచున ఉన్న 600 నివాసాలు మునిగాయి. కండ్రికలోని ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆన్‌లైన్ పరీక్షలు రాసేందుకు 50 మంది విద్యార్థులు వచ్చారు. ఇంతలో బుడమేరు పొంగడంతో వరదనీటిలో చిక్కుకున్నారు. వీరిని కొందరు ట్రాక్టర్ ద్వారా సీమపంలోని ఓ హోటల్‌కు తీసుకొచ్చి అక్కడ ఉంచారు. ఇప్పటివరకు సురక్షిత ప్రాంతానికి తరలించలేదు. జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ పూర్తిగా మునిగిపోయింది. 20వేల మంది బిక్కు బిక్కు మంటూ ఉంటున్నారు. పోలవరం కుడి కాలువతో పాటు బుడమేరకు కొంపల్లి , వెలగలేరు మధ్య చాలా ప్రాంతాల్లో గండ్లు పడ్డాయి. దీనివల్ల వరద మరింతగా ముంచెత్తే ప్రమాదం ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇబ్రహీం పట్నం మండలం ఈలప్రోలు వద్ద బుడమేరకు గండి పడింది. వెలగలేరు వద్ద 11 షట్టర్లను 11 అడుగులు ఎత్తి దిగువకు నీరు వదలడంతో ఆ ప్రభావం విజయవాడ నగరంపై పడింది. వెలగ లేరు వద్ద షట్టర్లను ఎత్తకపోతే ఎగువ ప్రాంతాలకు తీవ్ర నష్టంవాటిల్లుతుందని, కృష్ణా వరద వెనక్కు తన్ని ఎన్‌టీటీపీఎస్ ప్లాంట్‌లోకి నీరు చేరే ప్రమాదం ఉందని ఒత్తిళ్ల రావడంతో వెలగలేరు షట్టర్లను శనివారం రాత్రికి ఎత్తిడంతో విజయవాడను వరద అతలాకుతలం చేసినట్లు తెలుస్తోంది.

**ఎదలంకలో కొట్టుకు పోయిన 300 పాడిగేదెలు**

కృష్ణానది సమీపంలో లంక గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. రాయపూడి పెద లంకలో సుమారు 300 పాడిగేదెల వరద నీటిలో కొట్టుకుపోయాయు. సుమారు 300 మంద్రి గ్రామ స్థులను సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం పునరావాస కేంద్రానికి తరలిం చారు. ఇంకా సుమారు 70 మంది బాధితులు పెదలంక లోనే ఉన్నారు. వారంతా ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం అభ్యర్థిస్తున్నారు. హెలికాప్టర్లద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గ్రామంలో 170 కుటుంబాలు ఉండగా..సుమారు 400 మంది జనాభా నివసిస్తున్నారు. కృష్ణానదిలో వరద ఉధృతి కారణంగా మంతెన సత్యనారాయణ ఆశ్రమం సమీపంలో కరకట్టకు ఉన్న గేటు వద్ద వరద నీరులీక్ అవుతోంది.

**పునరావాస శిబిరానికి వస్తున్న బోటు గల్లంతు**

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలంలో పునరా వాస శిబిరానికి తీసుకొస్తున్న బోటు గల్లంతైంది. అన్నవరపులంక నుంచి బాధితులను తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బోటులో 8మంది ఉన్నారు. వీరిలో ఆరుగురిని స్థానికులు కాపాడారు మరో ఇద్దరి ఆచూకీ కోసం సహాయం బృందాలు గాలిస్తున్నాయి.

# కొట్టుకుపోయిన ఏడు వంతెనలు

## 5 వందల మందికిపైగా సిబ్బందిచే పునరుద్ధరణ పనులు

## నాలుగు వందలకుపైగా రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగాపడింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో అనేకచోట్ల రైల్వే ట్రాక్ దెబ్బ తినింది. విజయవాడ-ఖాజీపేట రైల్వే సెక్షన్‌లో రెండు వేర్వేరు చోట్ల మొత్తం ఏడు వంతెనలు కొట్టుకుపోయినట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. మహబూబ్‌బాద్ జిల్లా కేసముద్రం సమీపంలో ఇంటికన్నె వద్ద రైలు మార్గం పూర్తిగా దెబ్బతిన్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మహబూబాబాద్ సమీపంలో అయోధ్య చెరువుకట్ట పరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోవ డంతో రైలు ట్రాక్‌పై భారీ వరదనీరు ప్రవాహానికి కంకర పూర్తిగా కొట్టుకుపోయిందని సంబంధిత ఉన్నతాధికారులు చెప్పారు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం సోమవారం ఎక్కడి రైలు సర్వీసులను అక్కడే నిలిపివేసి ప్రయాణికుల భద్రతా, రక్షణ చర్యలలో భాగంగా అల్పాహారం, భోజనం, ఆర్టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా సమీప స్టేషన్‌లకు తరలించారు. యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గాల పునరుద్ధరణ చర్య లను చేపట్టామని మంగళవారం నాటికి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు దాదాపు 15 మందికిపైగా అధికారులు, 500 మందికిపైగా కార్మికులు రైలు మార్గాల పునరుద్ధరణ పనులను చేస్తున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

ఇదిలా ఉండగా, కడపటి వార్తలు అందే సరికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 438 రైళ్లు రద్దు చేయగా, పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18, కాగా దారిమళ్లించిన రైళ్లు మరో 137 వెరసి మొత్తం 593 రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# అడ్డంకులు లేవు

>>వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ బాబు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ బాధితులకు సహాయం అందించే చర్యలు సరైన విధంగా జరిగేలా చూస్తున్నారు. డివిజన్ల స్థాయిలో వార్డు సచివాలయ స్థాయిలో మంత్రులకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి వివిధ అధికారులను క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. గత ప్రభుత్వంకాలువలు డ్రైన్లను సరైన మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలేయడంతో వరద ప్రవాహం సరిగా లేకపో వడం వల్ల ఈ దుస్థితి ఎదురయింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్డీఆర్ ఎఫ్ బృందాలను బోట్లను రంగంలోకి దిగేలా చేశారు. ముందుగా ప్రజలకు అత్యవసరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అహర్నిశలు కృషి చేస్తున్నాయి. స్థానికంగా ఆహార ప్యాకెట్లను సిద్ధం చేయడంతో పాటు పక్క జిల్లాల నుంచి కూడా ఆహారం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

## వరద ప్రభావం

**రద్దు అయిన మొత్తం రైళ్లు 471**

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18**

**దారి మళ్లించిన రైళ్లు 160**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగా పడింది. సోమవారం సాయంత్రం వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రద్దు చేసిన మొత్తం రైళ్లు 471 కాగా, పాక్షికంగారద్దు చేసిన రైళ్లు 18, దారి మళ్లించిన రైళ్లు మరో 160 వెరసి మొత్తం 649 రైళ్ల నిర్వహణకు, అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న రైలు మార్గాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పరిశీలించి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. తన కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారు లతో కలిసి ఆయన సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిం చారు. విజయవాడ-ఖాజీపేట్ సెక్షన్‌లో ఇంటికన్నె-కేసముద్రం రైలు మార్గాల పునరుద్ధ రణ పనులను పరిశీలించారు. ట్రాక్ పునరుద్ధ రణ పనులపురోగతిని సమీక్షించారు. ఇంటికన్నె-కేసముద్రం సెక్షన్‌లోని కిలోమీటర్ నెంబర్ 418, 432 సమీపంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రైలు పట్టాలపై పొంగి ప్రవహిస్తుండటంతో రైల్వేట్రాక్ దెబ్బతినడమైంది. ఈ సందర్భంగా పునరుద్ధరణ పనుల పురోగతిని పరిశీలించి, సమీక్షించారు. ఇంటికన్నె-కే సముద్రం స్టేషన్‌ల మధ్య వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్ధరణ ప్రణాళిక లపై వివరణాత్మక చర్చలు జరిపారు. పునరుద్ధ రణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు, వీలైనంత త్వరగా రైలు మార్గాలను పునరుద్ధరించి, రైలు సర్వీసులను వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ రేయింబవళ్లు చిత్తశుద్ధితో పునరుద్ధరణ పనులు తెస్తున్నట్లు తెలిపారు.

కిలోమీటర్ నెంబర్ 418 కి.మీ వద్ద సెక్షన్‌లోని ఐదు ప్రాంతాలలో రైలుమార్గం తీవ్రంగా దెబ్బ తినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతిన్న రైలు మార్గాలను పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు. అలాగే 432 కిలోమీటర్ వద్ద 4 ప్రాంతాల వద్ద వంతెనలు దెబ్బతిన్నాయని, వాటిలో మూడింటిని పునరుద్ధ రించగా, మిగిలిన ప్రాంతంలో పనులు పురో గతిలో ఉన్నాయన్నారు.

# వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ తాజా వరద ప్రభావితంశాలను సోమ వారం రాత్రి వెల్లండించింది., రాష్ట్రంలో ఇంత వరకు 19మంది మృతిచెందగా ఇద్దరు గల్లంతు అయ్యారు. 136 పశువులు, 59,700 కోళ్లు మర ణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధిక వర్షాల కారణంగా 808 కిలో మీటర్లు పొడవున ఆర్‌అండ్‌బి రోడ్లు దెబ్బతి న్నవి, 1,72,542 హెకార్లులో వరి పంట, 14,959 హెకార్డుల్లో హెకార్టుల్లో ఉద్యాన వన పంటలు నీట మునిగాయి, ఈ నష్టంపై కచ్చిత మైన అంచనా రావాల్సి ఉంది. ప్రకాశం బ్యారేజీ వద్ద 11,25చచ876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల, 41927 మందికి పునరావాస కేంద్రాలుద్వారా ఆశ్రయం కల్పించాం. 41927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా ఆశ్రయం ఇచ్చారు. 171 వైద్యశిబిరాలును ఏర్పాటు చేసామన్నారు. సహాయక చర్యల్లో 36 ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు నిరం తర సేవలు అందిస్తున్నాయి, బాధితులకు ఈ రోజు3లక్షలఆహర ప్యాకెట్లు, మంచినీరు, ఎప్పటి కప్పుడు అందించేందుకు 5హెలికాపర్టులును వినియోగిస్తున్నారు. 188 బోట్లురె, 238 బంది గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచారు. టోల్‌ఫ్రీ నెంబరు 112, 1070, 18004250101 అందుబాటులో ఉన్నాయి.

# ఇంత అలసత్వమా?

>> కుండా చూడాలన్నారు. ఆహారంతో పాటు పండ్ల పంపిణీ కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమస్యను రెండుమూడు రోజుల పాటు ఎదుర్కొ నేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాల న్నారు. యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర్ నగర్. జక్కంపూడి. భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో ప్రయాణించి, మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు. బురదనీటిలోను కాలినడకనే తన పర్యటన కొనసాగించారు, మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటుద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకు న్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 676865
2nd Prize Rs.7000/- 35372
3rd Prize Rs.3500/-
01423 10356 24145 54208 60014
61271 62818 64021 73117 74203
4th Prize Rs.200/-
1125 1649 3298 5298 7358
8032 8199 8573 9112 9838
5th Prize Rs.100/-
0837 1105 1318 1751 2097
3599 4697 6533 7703 9488
6th Prize Rs.50/-
0123 1513 3226 4985 7007 8527
0206 1873 3291 5111 7066 8549
0249 1946 3409 5189 7152 8574
0293 1967 3449 5261 7350 8833
0301 1995 3534 5386 7354 8869
0306 2103 3540 5422 7419 8916
0620 2155 3817 5476 7487 8950
0633 2159 3849 5768 7502 8961
0693 2183 3884 5838 7772 9012
0732 2325 4020 5985 7831 9095
0762 2375 4328 6014 7855 9354
0832 2410 4362 6152 7870 9368
1007 2425 4433 6264 8136 9540
1124 2463 4677 6284 8206 9607
1297 2558 4870 6700 8356 9805
1384 2847 4900 6755 8362
1421 2979 4984 6808 8400

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 997346
2nd Prize Rs.7000/- 71836
3rd Prize Rs.3500/-
06752 09534 16547 47673 55780
59997 68695 72501 76453 89530
4th Prize Rs.200/-
1109 1326 2041 3421 3474
3560 7012 8258 8860 9784
5th Prize Rs.100/-
0070 0481 2394 3862 4562
5853 6225 7712 9029 9956
6th Prize Rs.50/-
0004 1871 3697 5289 7379 8828
0014 1937 3706 5318 7406 8898
0198 2059 3823 5362 7487 8920
0547 2257 3965 5826 7489 9077
0679 2375 4017 5839 7661 9094
0712 2393 4085 5843 7723 9097
0780 2532 4210 5893 7804 9167
0839 2727 4256 5906 7869 9242
0840 2743 4298 6395 8158 9304
0912 2854 4330 6436 8207 9457
1162 3040 4342 6536 8229 9554
1272 3107 4414 6681 8302 9623
1347 3136 4611 6720 8679 9639
1375 3275 4799 6727 8727 9685
1412 3372 5051 6827 8768 9827
1802 3576 5207 7069 8817
1838 3679 5286 7233 8822

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 648124
2nd Prize Rs.7000/- 12121
3rd Prize Rs.3500/-
07787 10156 12391 21244 31466
51506 55587 57503 59195 77066
4th Prize Rs.200/-
0623 1039 1148 1288 2268
3241 3401 3835 4388 8102
5th Prize Rs.100/-
0120 0476 0605 0777 1638
2209 2471 6443 8842 9889
6th Prize Rs.50/-
0301 1922 3855 5311 7145 9082
0406 2048 3955 5345 7456 9164
0728 2064 3969 5384 7481 9224
0763 2318 4303 5579 7710 9228
0824 2469 4344 5629 7713 9262
0943 2588 4415 5663 7801 9482
1044 2666 4441 5763 7827 9488
1058 2857 4539 5797 7861 9520
1071 2943 4735 5951 8070 9573
1134 3010 4766 6069 8112 9599
1168 3096 4826 6106 8222 9703
1181 3234 4828 6145 8403 9706
1206 3328 4873 6211 8584 9794
1287 3506 4878 6262 8675 9924
1483 3721 4912 6545 8686 9949
1490 3801 5179 6849 8863
1800 3820 5231 6903 8996

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 629529
2nd Prize Rs.7000/- 29160
3rd Prize Rs.3500/-
11015 13466 38566 50624 52081
58633 75033 88526 92941 93744
4th Prize Rs.200/-
0107 1705 4068 4430 4708
6907 7279 7678 8244 9356
5th Prize Rs.100/-
2148 2973 3312 3455 5449
5971 6038 6483 6728 9929
6th Prize Rs.50/-
0021 2069 3274 4741 6335 8094
0202 2083 3301 4851 6360 8129
0231 2297 3401 5052 6442 8172
0337 2392 3411 5225 6460 8328
0408 2452 3485 5287 6503 8576
0448 2473 3550 5455 6567 8796
0547 2515 3791 5531 6626 8898
0758 2775 3898 5656 6636 9067
0784 2788 4028 5875 6814 9088
0800 2794 4063 5938 6826 9105
0847 2979 4115 6008 6946 9245
0989 3032 4185 6051 7306 9267
1159 3059 4346 6073 7664 9374
1586 3091 4407 6106 7669 9539
1638 3109 4519 6128 7735 9729
1707 3142 4524 6229 7809
2044 3204 4714 6257 8024

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 771822
2nd Prize Rs.7000/- 80796
3rd Prize Rs.3500/-
01229 04636 34591 49706 50659
57497 59414 68108 80761 93341
4th Prize Rs.200/-
0110 0680 0960 1316 3581
5078 5201 8469 9441 9841
5th Prize Rs.100/-
2033 2588 3410 4115 4203
5789 5923 5965 8289 8846
6th Prize Rs.50/-
0115 1523 3618 5523 7678 8812
0139 1576 3699 5677 7702 8875
0232 1588 3798 5775 7722 8927
0253 1591 3831 5805 7800 9005
0285 1696 3909 5810 7943 9036
0385 1821 4028 6124 7945 9105
0449 1970 4039 6465 8160 9222
0562 2050 4225 6589 8329 9313
0712 2140 4834 6744 8372 9379
0823 2333 4957 6765 8420 9432
0882 2350 4963 6984 8483 9446
1064 2575 5203 7054 8501 9688
1076 3202 5255 7058 8506 9697
1304 3210 5257 7078 8581 9762
1311 3244 5318 7353 8703 9837
1475 3390 5392 7587 8739
1517 3506 5441 7617 8756

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 813700
2nd Prize Rs.7000/- 94866
3rd Prize Rs.3500/-
00617 17297 20956 45763 48350
63632 75021 92744 93172 97664
4th Prize Rs.200/-
0988 1200 2053 2091 3236
3509 7053 8179 9260 9715
5th Prize Rs.100/-
0672 1410 3924 5137 5246
7485 8296 8671 9550 9710
6th Prize Rs.50/-
0002 1225 3282 4752 6488 8489
0010 1285 3635 4925 6612 8518
0075 1290 3716 4928 6647 8603
0078 1308 3723 5182 6914 8763
0108 1332 3777 5388 6987 8989
0302 1486 3849 5449 7264 9284
0349 1810 4003 5461 7294 9322
0351 1835 4016 5615 7413 9394
0432 2005 4059 5626 7539 9395
0548 2041 4093 5645 7777 9404
0625 2150 4095 5796 7785 9534
0679 2231 4134 5866 7902 9761
0742 2361 4205 5945 8016 9810
0776 2500 4221 6231 8107 9891
0860 2597 4491 6240 8210 9992
0894 2853 4671 6404 8405
1215 2900 4701 6422 8449

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 661618
2nd Prize Rs.7000/- 21405
3rd Prize Rs.3500/-
10954 16280 18269 20147 35985
62461 84828 88020 91428 96783
4th Prize Rs.200/-
0471 3562 3767 4313 5927
6193 8217 8362 9732 9833
5th Prize Rs.100/-
0141 0498 3404 3668 4049
4393 5352 6722 7002 8553
6th Prize Rs.50/-
0022 1939 3652 5407 6758 8744
0063 2049 3666 5625 6794 8766
0130 2177 3689 5699 6808 8847
0182 2260 3730 5700 6897 8873
0438 2302 3738 5769 7127 8903
0720 2338 3965 5829 7277 8995
0789 2360 4292 6030 7421 9012
0847 2474 4332 6196 7494 9147
1063 2550 4421 6296 7518 9198
1285 2587 4547 6320 7520 9345
1301 2668 4555 6337 7536 9353
1394 2686 4589 6362 7562 9409
1526 2775 4748 6390 7788 9641
1729 2779 5004 6531 8018 9829
1764 2943 5134 6552 8610 9866
1915 3105 5251 6553 8664
1935 3534 5294 6687 8739

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 178334
2nd Prize Rs.7000/- 51276
3rd Prize Rs.3500/-
10502 28505 31042 43933 49949
60123 61310 61997 68862 79353
4th Prize Rs.200/-
2481 2753 2874 3100 3351
5179 6095 6587 6984 7398
5th Prize Rs.100/-
0897 3233 3292 5740 6314
6777 7509 7627 7687 8630
6th Prize Rs.50/-
0183 1414 2926 4450 6408 8208
0334 1423 2988 4669 6463 8243
0430 1436 3002 4780 6808 8295
0495 1647 3011 5148 6880 8328
0543 1673 3021 5174 6971 8680
0623 1767 3268 5178 7037 8743
0888 1945 3469 5193 7212 8819
0952 2041 3575 5525 7224 9004
0967 2097 3654 5827 7229 9015
1007 2134 3681 5962 7301 9084
1017 2189 3858 6090 7510 9092
1059 2241 3877 6152 7644 9522
1083 2248 3921 6189 7709 9587
1120 2384 3922 6199 7765 9588
1180 2502 4049 6232 7817 9902
1185 2653 4265 6238 7846
1284 2839 4418 6299 7977

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 859511
2nd Prize Rs.7000/- 94591
3rd Prize Rs.3500/-
15349 15587 26306 26764 37574
48171 61559 72556 83282 94388
4th Prize Rs.200/-
1300 1449 2061 2882 4458
4701 4762 5138 6822 9492
5th Prize Rs.100/-
0331 1152 1842 2156 2702
4797 6505 6965 8147 9735
6th Prize Rs.50/-
0002 1447 3095 4346 5878 8386
0048 1753 3260 4432 5974 8535
0078 1811 3390 4536 6594 8798
0162 1833 3513 4552 6797 8811
0341 1835 3547 4641 6913 8915
0365 1906 3610 4830 6973 8987
0729 1986 3693 4862 7046 9185
0953 2058 3711 4979 7088 9318
1031 2435 3743 5057 7246 9510
1036 2555 3774 5111 7395 9552
1084 2576 3895 5366 7556 9569
1093 2711 3901 5386 7705 9607
1112 2818 3942 5410 7759 9623
1260 2849 4045 5579 7767 9711
1292 2870 4130 5594 8200 9835
1344 3017 4212 5630 8263
1353 3037 4234 5652 8360

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 267965
2nd Prize Rs.7000/- 20822
3rd Prize Rs.3500/-
05477 14582 15730 19015 19675
45867 54269 64337 72395 86598
4th Prize Rs.200/-
1430 1945 2617 3227 4865
5085 5551 5778 6815 9676
5th Prize Rs.100/-
1639 2122 2803 3705 4640
4742 7344 7939 8356 9537
6th Prize Rs.50/-
0011 2014 3372 4898 6336 8370
0056 2048 3635 4996 6356 8443
0339 2181 3700 5207 6424 8444
0455 2265 3789 5260 6490 8597
0470 2330 3829 5432 6641 8799
0532 2331 4088 5710 6945 9026
0662 2335 4201 5742 6966 9046
0849 2676 4245 5810 7198 9324
0990 2821 4250 5832 7246 9400
1007 2963 4324 5903 7533 9425
1071 3089 4382 5940 7646 9464
1381 3122 4414 5967 7670 9623
1387 3226 4476 6000 7726 9699
1447 3237 4511 6034 7917 9881
1546 3267 4562 6162 8009 9907
1673 3340 4579 6287 8149
1907 3342 4749 6331 8168

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 573559
2nd Prize Rs.7000/- 10999
3rd Prize Rs.3500/-
07317 10484 24461 50313 50689
69262 76152 77209 84831 98156
4th Prize Rs.200/-
0610 1406 4071 5102 6646
7768 7793 8643 8655 9292
5th Prize Rs.100/-
0330 0817 1955 2460 4452
4756 5414 6204 6340 6353
6th Prize Rs.50/-
0061 2284 4422 5430 7123 8943
0282 2306 4584 5539 7339 8977
0343 2448 4609 5649 7416 8986
0401 2645 4628 5773 7488 9011
0468 2647 4675 5923 7720 9029
0693 3074 4824 6029 7728 9113
1009 3239 4841 6164 7876 9203
1219 3313 4907 6256 7924 9225
1237 3445 4928 6257 8063 9240
1254 3485 5099 6404 8106 9255
1318 3633 5126 6410 8178 9495
1373 3756 5190 6492 8195 9534
1483 3834 5240 6504 8374 9640
1666 3922 5253 6617 8577 9705
1969 4127 5283 6716 8692 9801
1993 4231 5302 6737 8819
2015 4269 5391 6911 8860

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558625
2nd Prize Rs.7000/- 82933
3rd Prize Rs.3500/-
14302 14792 25291 36146 36419
47320 47824 58198 69720 71767
4th Prize Rs.200/-
0244 1345 3620 3632 3729
4375 5691 6688 8112 8259
5th Prize Rs.100/-
0838 1034 2247 2305 6065
7149 7705 7917 8344 9909
6th Prize Rs.50/-
0194 1594 3098 4939 6266 8641
0237 1823 3153 4978 6488 8727
0256 1941 3393 5001 6505 8862
0633 2146 3405 5044 6600 8929
0786 2263 3514 5211 6653 8966
0926 2362 3521 5229 6944 8990
0999 2543 3685 5348 7123 9083
1038 2605 3709 5416 7146 9144
1124 2606 3794 5502 7187 9185
1263 2616 3801 5590 7332 9419
1271 2630 3852 5789 7578 9637
1317 2721 4049 5803 7651 9718
1415 2826 4162 5818 7828 9777
1497 2921 4287 5865 7855 9864
1509 3003 4312 5930 7958 9920
1517 3006 4381 5953 8218
1567 3053 4891 5973 8365


## వారం - వర్జ్యం

తేది : 03-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.7.25
పుబ్బ రా.3.09
వర్జ్యం ఉ.9.16-11.03
దు.ఉ.8.31-9.21
2) రా.11.28-12.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మిథునం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి. కోర్టుకేసులనుండి బయటపడతారు.

**సింహం :** పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** పనులు శ్రమానంతరం పూర్తికాగలవు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ధన లాభం.

**వృశ్చికం:** ఉన్నత హెూదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారంవల్ల కొంత ఊరటచెందుతారు.

**మకరం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారు అరుదైన సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** అకారణంగా వివాదాలు ఏర్పడతాయి. జాగ్రత్త అవసరం. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పెట్టుబడు లకు తగిన లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కరకట్టను కాపాడి, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం



## మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు2 ,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా కరకట్ట బలహీనంగా ఉన్న చోట్ల మరమ్మత్తులు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా పరిధిలో కరకట్టను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు బలహీనంగా ఉన్నచోట్ల మరమ్మతులు చేస్తున్నామన్నారు. కృష్ణానది వరద దృష్ట్యా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మొత్తం 12 చోట్ల కరకట్ట బలహీనంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. దాన్ని కాపాడటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా చూస్తామని చెప్పారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు స్వీయ పర్యవేక్షణలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు.వరద బాధిత శిభిరాలకు అవసరమైన ఆహారం,పాలు, నీళ్ళు,వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం చేపట్టే సహాయక చర్యలతో పాటు నాయకులు,శ్రేణులు కూడ సహాయం చేయడం అవసరమన్నారు. ఆహారం,రక్షిత నీరు అందించాలని, అదే విధంగా పిల్లలకు పాలు,బ్రెడ్, బిస్కెట్లు వంటివి అందుబాటులో ఉంచాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అవరసమన్నారు. అందరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి, తమ పార్టీనేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు పేరిట వేడుకలు చేయ వద్దన్నారు. వాటికి బదులుగా ఆపదలో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలన్నారు.ప్రతి ఒక్క రికి అండగా నిలవాలన్నారు.క్షేత్రస్థాయికి వెళ్ళి సేవలు అందించాలన్నారు. విధానం అమలు చేసామన్నారు,



## సిఎం చంద్రబాబుకు విరాళమందిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలతో,వరదలతో ఇబ్బంది పడుతున్న బాధితుల సహాయక చర్యలు కోసం విజయ లక్ష్మి, నిర్మలాదేవి, రాణి అనే ముగ్గురు అక్క చెల్లెళ్ళు ఒక్కొక్కరు రూ.50వేల విరాళాన్ని సీ ఎం చంద్రబాబుకు నేరుగా అందించారు. ముఖ్యమంత్రి విజయవాడలో వరద సహాయక చర్యల్లో ఉండగా ఆయనను కలుసుకుని మొత్తాన్ని ఇచ్చారు. చంద్రబాబు వారిని అభినందించారు.

## వరదలకు పంట నష్టం బాగానే జరిగింది, అధికారిక లెక్కలు రావాలి : వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదలకు ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారమని వ్యవసాయశాఖా మంత్రి కె,అచ్చెన్నాయుడు తెలిపారు. వరదల్లో ముగ్గురు గల్లంతయ్యారని తెలిపారు.20 జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగిందని అంచనా వేస్తున్నామన్నారు.ఇంకా అధికారిక లెక్కలు రావాల్సి ఉందన్నారు.1067,57 మీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు.సుమారు 4లక్షల ఎకరాల మాగాణి,ఉద్యాన పంటలపై వరద ప్రభావం ఉందన్నారు.రైతులందరికి అండగా ఉంటామన్నారు.విజయవాడ అజిత్ సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు.వరద నీటిలోకి దిగి సహాయక చర్యలను నేరుగా మంత్రి పర్యవేక్షిస్తున్నారు.వారికి అవసరమైన సహాయక చర్యలను స్వయంగా అందించే దిశలో ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహారం పదార్థాలు అందించే విధంగా చర్యలు చేపట్టారు.వరద నీరు ఇంకా ఉన్న ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.అందరికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు.వరదలు తగ్గుముఖం పట్టేవరకు వారిని పునరావాస శిభిరాల్లో ఉంచుతామన్నారు.

# 'లడ్డూ'పై ఆంక్షల దుమారం!



**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు....అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులు తీసుకెళ్ళే విషయంపై టిటిడి అధికారుల ఏకపక్ష నిర్ణయం పెద్ద దుమారంరేపుతోంది. అటు భక్తులనుండేగాక ఇటు ప్రజాసంఘాలు, రాజకీయనేతల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోజువారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులు పలు రకాలుగా ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించు కుంటున్నారు. అన్ని రకాల దర్శనాల భక్తులకు ఒక ఉచిత లడ్డూను టిటిడి అందిస్తున్న విషయం విదితమే. అదనంగా లడ్డూప్రసాదాలు కావాలంటే 50 రూపాయలు ఒక్కోలడ్డూ కొనుగోలుచేస్తున్నారు. ఈ లడ్డూలు కొనుగోలుకు కూడా తాజాగా టిటిడి అధికారులు ఆంక్షలు అమలుచేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రోక్తం లడ్డూ ధర 50 రూపాయలు విక్రయిస్తున్నారు. కల్యాణోత్సవం లడ్డూ(పెద్దలడ్డూ) 200 రూపాయలుగా నిర్ణయించి భక్తులకు అమ్ముతున్నారు. ఇక వడ ప్రసాదం 100 రూపాయలు ధర పెంచినా అరుదుగా మారినా సామాన్య భక్తులకు వడలు దొరకడం గగనమే. ఈ నేపథ్యంలో రోజువారీగా తిరుమలకు లక్షమందికి పైగా భక్తులు వస్తున్నారు. రోజుకు సరాసరి 70వేలమంది నుండి 80వేలమంది వరకు భక్తులు స్వామివారిని దర్శనం చేసు కుంటున్నారు. తిరుమలలో ప్రస్తుతం టిటిడి పోటులో 4నుండి 4.20లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. 70వేలలడ్డూలు ఉచితంగా అందిస్తే మిగిలిన 3.50లక్షల లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరాంధ్రకు చెందిన భక్తులేగాక తెలుగురాష్ట్రాల నుండి వస్తున్న శ్రీవారి భక్తులు

> - భక్తుల విషయంలో టిటిడి వైఖరిపై భిన్నాభిప్రాయాలు
> - దర్శనం భక్తులకు తగినన్ని ఇస్తామంటున్న టిటిడి

కూడా ఒక్కో కుటుంబం కనీసం 10లడ్డూల నుండి 20లడ్డూల వరకు తమవెంట తీసుకెళుతున్నారు. తిరుమల దర్శనం అంటేనే స్వామివారి లడ్డూప్రసాదం ప్రియంగా స్వీకరిస్తున్నారు. అంతేగాక ఇష్టదైవమ్ దర్శనం చేసుకువచ్చామని చెబితే లడ్డూతీసుకురాలేదా అని అడిగే స్నేహితులు, కుటుంబసభ్యులు, బంధువులు లేకపోలేదు. ఈ నేపథ్యంలో కనీసం ప్రతి భక్త బృందం ఒక్కొక్కరు 10లడ్డూలు వెంట తీసుకెళ్ళినా 4లక్షల వరకు లడ్డూలు తిరుమలలో అవసరం అవుతాయి. లడ్డూల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించాల్సిన టిటిడి అధికారులు ఉన్న విధానం లోపభూయిష్టమని, దళారులు లడ్డూలను అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలతో భక్తులపై ఆంక్షలు అమలు చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత,భక్తివిశ్వాసం ప్రపంచంలో మరే దేవుని లడ్డూకు లేదంటే అతిశయోక్తిలేదు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి లడ్డూలకు ప్రత్యేకత సంతరించుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ముడిసరుకుల ధరలను బట్టి ఒక్కో లడ్డూతయారీకి 38రూపాయల వరకు వ్యయం చేస్తున్నారు. ఇంకా 12రూపాయలు టిటిడికి లాభం చేకూరుతుందని ప్రజాసంఘాలు, టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పుడు లడ్డూప్రసాదాలు దళారులు కొనుగోలుచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని టిటిడిఅధికారుల వాదనపై రాజకీయనేతలు, ప్రజాసంఘాలు భిన్నాభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టిటిడి యాజమాన్యం ఇప్పుడు లడ్డూప్రసాదాలపై విదించిన ఆంక్షలను ఎత్తివేయాలని, అకారణంగా లడ్డూల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 1.30లక్షలమంది భక్తులు వస్తుంటే లడ్డూప్రసాదాలకు డిమాండ్ లేకపోతుందా?!అదనపు లడ్డూలు ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాల్సింది పోయి భక్తుల లడ్డూలపై ఆంక్షలు ఎంతవరకు సమంజసమనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలపై ఆంక్షలను ఎత్తివేయాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి, సిపిఎం నేత కందారపు మురళి టిటిడికి విజ్ఞప్తి చేశారు.

టిటిడి అధికారులు మాత్రం దర్శనం చేసుకున్న భక్తులకు తగినన్ని లడ్డూలు ఇస్తామంటున్న విషయంలో తేడా ఉందని చెబుతున్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న దర్శనంతో సంతోషం - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మనసు ఆనందంగా ఉంటుందని, ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఎంపి నాగరాజు, ఎన్ఎస్‌జి డిజి శ్రీనివాసన్, మహిళ కమిషన్ చైర్‌పర్సన్ జివి లక్ష్మి వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## అక్టోబర్ 7నుండి 9వరకు కొండకు ద్విచక్రవాహనాలు నిషేధం

**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి అక్టోబర్ 4నుండి జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు ముందురోజు నుండి 48గంటలు పాటు ద్విచక్రవాహనాలు నిషేధం అమలుచేస్తున్నారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు అత్యంత విశిష్టమైన గరుడసేవకు భక్తులు దేశంనలుమూలల నుండి విచ్చేస్తారు. దీన్ని దృష్టిలో వుంచుకుని భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా అక్టోబర్ 7వతేదీ సాయంత్రం నుండి 9వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు టిటిడి పూర్తిగా నిషేధించింది. తిరుమల, తిరుపతి స్థానికులు ,భక్తులు సహకరించాలని కోరారు.

# కుప్పం రెస్కో మాజీ చైర్మన్ సెంథిల్‌కుమార్ అరెస్ట్

**- 23.85లక్షలు డీజిల్ బిల్లుల పేరిట దుర్వినియోగం .. 13వతేది వరకు రిమాండ్!**



మాజీ రెస్కోచైర్మన్ సెంథిల్‌కుమార్‌ను పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకెళ్తున్న దృశ్యం

**కుప్పం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) మాజీ చైర్మన్ సెంథిల్‌కుమార్‌ను కుప్పం అర్బన్ సిఐ జిటి నాయుడు అరెస్ట్ చేశారు. కుప్పం రెస్కో పరిధిలో సంస్థ నిధులను దుర్వినియోగం చేశారనే ఫిర్యాదు మేరకు రెస్కోచైర్మన్ సెంథిల్‌కుమార్, మాజీ ఎండి సుబ్రమణ్యం, జెఎఇ కృష్ణమూర్తిలపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. అనంతరం పోలీసులు సెందిల్‌కుమార్‌ను మదనపల్లి సబ్‌జైలుకు తరలించారు. ఈసంఘటనకు సంబంధించి రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ ఆగస్టు 23వతేది కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజు అర్బన్ సిఐ జిటి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గతంలో రెస్కో చైర్మన్‌గా పనిచేసిన సెందిల్‌కుమార్ రెస్కో మేనేజింగ్ డైరెక్టర్‌కు కేటాయించిన స్కార్పియో వాహనం (ఎపి03సిటి4242)ను జెఎఓ కృష్ణమూర్తి సహకారంతో దుర్వినియోగపరచినట్లు రెస్కో ఎంపి సోమశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెస్కో పరిధిలో ఉండే ఈ వాహనానికి డీజిల్ బిల్లుల పేరిట 23.85లక్షల నిధులు పక్కదారి పట్టించి సంస్థకు ఆర్థికంగా నష్టపరచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్బన్ సిఐ జిటి నాయుడు బృందం సెందిల్‌కుమార్ ఆచూకీ కోసం గాలించగా తమిళనాడులో సోమవారం ఉదయం సెందిల్‌కుమార్ పట్టుబడడంతో సాయంత్రం కుప్పం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో సెందిల్‌కుమార్‌ను పోలీసులు మదనపల్లి సబ్‌జైలుకు గట్టి బందోబస్తు మధ్య తరలించారు. మరో పక్క కుప్పం రెస్కోలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తులు సైతం కొనసాగుతున్నాయి. ఓ పక్క సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి ఇదివరకే రెండుసార్లు విచారణ చేపట్టారు. అలాగే ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారుల బృందం కూడా రెండు దఫాలుగా రెస్కో కార్యాలయంలో విచారణ చేపట్టి పలు ఫైళ్లను తీసుకెళ్లారు. త్వరలోనే ఈ విచారణ నివేదికలు సైతం

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో అపశ్రుతి

## విద్యుత్ షాక్‌తోయువకుడు మృతి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలలో సోమవారం అపశృతి చోటుచేసుకున్నది. విద్యుత్ షాక్‌తో యువకుడు బత్తల గోపి (38) మృతి చెందాడు. స్థానిక వివరాల మేరకు.. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన కొంత మంది యువకులు అనుప్పల్లి కూడలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండగా పైన వున్న 11 కెవి విద్యుత్ తీగలు ఫ్లెక్సీల ఫ్రేమ్‌లకు తగలడంతో బత్తల గోపి మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మధుకు తీవ్రగాయా లయ్యాయి. మధును హుటాహుటిన తిరుపతి రుయాకు తరలించి, వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రామా జంనేయులు సంఘటనా స్థలికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి, కేసు విచారణ చేపట్టారు.

# వాడ వాడల్లో సంబరాలు: సామాజిక కార్యక్రమాలు

## పుణ్యక్షేత్రంలో డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ సంబరాలు మిన్ను ముట్టాయి.కార్యకర్తల్లో నూతనోత్సాహం చోటు చేసుకుంది. ఆయన జన్మదిన సందర్భంగా అన్నదానాలు, రక్తదానాలు,కేక్ కటింగ్‌లు నిర్వహించారు. జనసేన,బిజెపి,తెలుగుదేశం నాయకులు హాజరై సంబరాలను జరుపుకున్నారు.నియోజకవర్గం ఇన్‌చార్జి వినూత కోట ఉదయం నుంచి నియోజకవర్గంలో సుమారు 24 కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అదే పార్టీకి చెందిన ఉమ్మడి జిల్లా కార్యదర్శి చక్రధర్ సారథ్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్‌లు హాజరయ్యారు.పలు చోట్ల 'క్లీన్ అండ్ గ్రీన్'కార్యక్రమాల్లో భాగంగా వీధులను పరిశుభ్రం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు.

**జనసైనికుల్లో నూతనోత్సహం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని తేరువీధి,కృష్ణారెడ్డి మండపం వద్ద నియోజకవర్గం వినూత కోట సారథ్యంలో జనసేన జెండా ఆవిష్కరణ జరిపారు.రామసేతు వంతెన వద్ద జెండాను ఎగురవేసి కేక్ కటింగ్ జరిపారు. పేదలకు అన్నదానం జరిపారు. తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలో జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ జరిపారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎగువ వీధిలో జెండాఆవిష్కరణ



శ్రీకాళహస్తిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు, వారికి ధృవ పత్రాలు అందిస్తున్న ఇన్‌చార్జి వినూత

గావించారు. అక్కడ అభిమానుల మధ్య కేక్ కటింగ్ జరిపి సంబరాలు నిర్వహించారు. రాచగున్నేరి పంచాయతీలోని కోళ్ళ పారం లోనూ, గ్రామంలో సామాజిక కార్యక్ర మాలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఏర్పేడు మండలంలోని ఏర్పేడు పంచాయతీ, పాపానాయుడుపేటలో నిర్వహించిన కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

**రక్తదానాలు:చెట్లు నాటే కార్యక్రమాలు:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు ప్రకృతికి ఉపయోగపడే కార్యక్రమాలను జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ,రోటరీ క్లబ్ నందు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో వందలాది మంది జనసైనికులు రక్తదానం జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోట చంద్రబాబు,జనసైనికలు, వీర మహిళలు రక్తదానం జరిపారు. కాగా శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి,తొట్టంబేడు మండలంలోని గురుకుల పాళెం,శ్రీకాళహస్తి మండలంలోని మిట్ట వీధి,ఏర్పేడు మండలంలోని మండల అభివృద్ధి కార్యక్రమాలు,రేణిగుంట మండలం విప్పమాను కండ్రిగ గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లను నాటారు. కాగా రేణిగుంటలోని అభయక్షేత్రం దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసారు.వారికి అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమాల్లో జనసైనికులతో పాటు వీర మహిళలు పాల్గొన్నారు.

# 1000 కేజీల కేకుతో జనసేనాని పవన్ జన్మదిన వేడుకలు




**నెల్లూరు,సెప్టెంబరు2 ప్రభాతవార్త -విద్య** నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అద్యక్షులు గుడి హరిరెడ్డి, పెనుమల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా గంగపట్నం గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 1000కేజీల(టన్ను) భారీ బరువున్న కేకున్‌కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 500మందికి పైగా అభిమానులు స్వచందంగా పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. రానున్న రోజుల్లో పవన్ అబిమానులు మిరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రూప్‌కుమార్‌యాదవ్, సన్నా రవీంద్రా రెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలు బంద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ఉధృతి నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపేశారు. మరోవైపు బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడ్డాయి. ప్రజలు , వాహనాలతో అక్కడరదద్దీ వాతావరణం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజి వద్ద 24.4 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది.

# వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ముంపుకు గురైన విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటించారు.మోకాటి లోతు నీటిలో ఆయన కృష్ణలంక,ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాల్లోను,కరకట్ట ప్రాంతాల్లోను పర్యటించారు.అక్కడి వరద బాధిత ప్రజలను ఆయన పరామర్శించారు.వారికి సహాయక చర్యలు అందుతున్నది లేని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.జగన్ ప్రభుత్వం కట్టిన రివాల్వింగ్ వాల్ వలన మంచి జరిగిందని ,వరద పోటు తమ ప్రాంతాలపై రాకుండా అడ్డుకుందని ఆయనకు పలువురు వివరించారు.వారికి సహాయక చర్యలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని మాజీ సీఎం జగన్ తెలిపారు. తమ పార్టీ పరంగా ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు.అందరికి మంచి జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వస్తామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు కడప వెళ్ళి తిరిగి వస్తూ మాజీ సీఎం జగన్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు

# విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**- లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**

**- బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ - రవాణా,యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త:** విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించారని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినుల పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి వర్యులు ప్రభుత్వం తరుపున తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ తృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తరిగి పేనారావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు.లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్తను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారని కఠినమైన చర్యలు పోలీసులు తీసుకుంటారని అన్నారు.ఆస్పత్రి సూపరింటెంట్ ,డాక్టర్ సులోచన,పద్మావతి, మదనమోహన్, ఆరిఫుల్ల, షఫీ నాయక్, అమీర్, మల్లికార్జున, నసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న భారతావని

## బిజెపినేత సాయి లోకేష్‌కుమార్

**చౌడేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లోనూ పోటీ పడుతోందని రాజంపేట పార్లమెంటరీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కుమార్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఐక్యరాజ్య సమితిలో భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ పరంగా శాశ్వత సభ్యత్వానికి పోటీ పడుతోందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి చేయూత నివ్వాలని కోరారు. బిజెపిని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి పాటు పడాలన్నారు. సభ్యత్వ నమోదులో ముందుండాలని పిలుపునిచ్చారు.

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-జేన్ పోర్టర్

# ఆదుకోవాల్సిన తరుణమిది

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను చిగురుటాకులా వణికించాయి. ముఖ్యంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ఆగకుండా ఏకధాటిగా కురిసిన వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందకుండా ఈ వర్షాలు ఒక్కసారిగా జనజీవనంపై విరుచుకుపడ్డాయని చెప్పొచ్చు. తెలంగాణలో ఇరవైనాలుగు గంటల వ్యవధిలో ఎనిమిది ప్రాంతాల్లో ఏకంగా దాదాపు యాభై సెంటీమీటర్ల వరకు వర్షం కురిసి సరికొత్త రికార్డును సృష్టించింది. సాధారణంగా ఒక్కరోజులో ఇరవై సెంటీమీటర్లకుపైగా వానలు కురిస్తే కుంభవృష్టిగా పరిగణిస్తారు. కానీ ఎన్నో జిల్లాల్లోఅంతకుమించి కురిసిన వర్షాలతో వరదలు పోటెత్తి జనం విలవిల్లాడారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పరిస్థితి క్లిష్టంగా మారింది. ఖమ్మం జిల్లాలో కాకరవాయిలో యాభైరెండు సెంటీమీటర్లకుపైగా అలాగే మహబూబాబాద్‌జిల్లా ఇనుగుర్తిలో నలభైఐదున్నర సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని బుడమేరు విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. ఒకపక్క కుంభవృష్టి, మరొక పక్క బుడమేరు పొంగి విరుచుకుపడడంతో విజయవాడ వాసులు విలవిల్లాడారు. దాదాపు మూడు లక్షల మందికిపైగా ముంపునకు గురై ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వేలాది ఇళ్లు నీటమునగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో పది మంది వరకు గల్లంతయినట్లు చెప్తున్నారు. భారీ వరదల కారణంగా భవిష్యత్ ఉన్న ఒక యువ సైంటిస్టుఅసువులు బాసింది. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించిన ఆ యువతి వ్యవసాయ విద్యలో పిహెచ్‌డి సాధించింది. ఆమె తండ్రితోపాటు ప్రయాణిస్తున్న కారు ఆకేరువాగులో కొట్టుకుపోయింది. ఎట్టకేలకు ఆమె మృతదేహం దొరికినా తండ్రి శవం కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలో తొమ్మిది గంటలపాటు సహాయం కోసం ఎదురుచూసిన ఒక కుటుంబం చివరకు వరద ఉధృతితో భార్యాభర్తలిద్దరూ కొట్టుకుపోగా వారి కుమారుడినిమాత్రం అధికార యంత్రాంగం రక్షించగలిగింది. రహదారులపై నీరు పొంగిపొర్లి ప్రవహించడంతో ట్రాఫిక్ అనేక ప్రాంతాల్లో స్తంభించిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు తదితర జాతీయ రహదారుల్లోవందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. మంగళవారం, బుధవారం వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హెచ్చరికలు వెలువడడంతో ఇప్పటికే వరదలకు గురైన ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. జలదిగ్బంధంలో చిక్కుకుపోయి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నవారు ఎందరోఉన్నారు. వర్షాల దెబ్బకు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఎనభై రైళ్లుపూర్తిగా మరికొన్ని పాక్షికంగా రద్దయ్యాయి. గుక్కెడు మంచినీటి కోసంకూడా అలమటించాల్సిన దుర్భర పరిస్థితుల్లో వరద బాధితులు నరకం అనుభవిస్తున్నారు. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లుఅంచనాలు వెలువడుతున్నాయి. వాయు గుండాలు, తుఫాన్లు, పెనుతుఫాన్ల వల్ల సాధారణంగా కోస్తా ప్రాంతాల్లో అపారనష్టం జరుగుతుందనే అంచనాలు ఉండేవి. కానీ ఇప్పుడు వచ్చింది తుఫాన్ కాదు. క్లౌడ్‌బస్టర్ కాదు. వాయుగుండంతో కలిసి రుతుపవనాలు చేసిన బీభత్సమేనంటున్నారు. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రాష్ట్రప్రభుత్వాలు శక్తి మేరకు కృషి చేశాయనే చెప్పొచ్చు. ఆ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలతో ఆస్తినష్టాన్ని నివారించలేకపోయినా ప్రాణనష్టాన్ని నియంత్రించగలిగారు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు ఎవరు అధికారంలోఉన్నా, బాధితులందరిని అన్నిరకాలుగా ఆదుకోవడం మానవ మాత్రులకు సాధ్యమయ్యేపనికాదు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమైపోయాయి. ప్రతిపక్షంలో ఉన్నాంకాబట్టి విమర్శించడమే కర్తవ్యంగా భావించి ఆరోపణలు గుప్పించడం అనవాయితీగా మారిపోయింది. అలాగే అధికారంలో ఉన్నాం గనుక ప్రభుత్వం చేసే అన్నిపనులను అధికార పార్టీ సమర్థించుకోవడం పరిపాటిగా మారిపోయింది. నిజనిజాలు ఏమిటో ప్రజలకు తెలియకుండాపోవు. అన్ని సక్రమంగా సకాలంలో బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పడంలేదు. కానీ ఎంతవరకు ప్రభుత్వమే చేయగలుగుతుందే ఆలోచించాలి. గతంలో తోటి ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకునేందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, మరెన్నో ప్రజా సంఘాలు తమకు తాముగా ముందుకు వచ్చి చేతనైనంత సహాయం అందించేవారు. మేమున్నాం, అధైర్యపడకండి అంటూ బాసటగా నిలిచేవారు. రానురానుతగ్గిపోతున్నారు. రికార్డుల్లో మాత్రం స్వచ్ఛంద సేవాసంస్థలు అంతకంతకు పెరుగుతున్నా ఆచరణకు వచ్చేసరికి ఇలాంటి ఉపద్రవాల్లో బాధితులకు చేయూతను అందించడంలో వారిపాత్ర తగ్గుతుందేమోననిపిస్తున్నది. ఇలాంటి ఉపద్రవాలు ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు శక్తిమేరకు కృషి చేస్తున్నాయి. తాత్కాలిక సహాయం అందిస్తున్నాయి. కానీ కేంద్ర పాలకులు మాత్రం అవసరమైన రీతిలో ప్రజలకు చేయూతనివ్వడంలేదనే విమర్శ ఏనాటినుంచో ఉంది. ఈసారి ప్రధానమంత్రి తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సహాయ, సహకారాలు ఏమేరకు కేంద్రం అందిస్తోందో వేచి చూడాలి. అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వాల్సిన తరుణమిది.

# కోర్టు తీర్పులపై వ్యాఖ్యలు అవాంఛనీయం

***నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్‌లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహావారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.***



డాక్టర్ నీలం సంపత్

అవినీతి విశ్వవ్యాప్తమైంది. అయితే అన్నిరకాల అవినీతులకు మూలం రాజకీయ అవినీతేననే నానుడి లోకవిదితమే. ఈ నేపథ్యంలో నేడు దేశంలో రాజకీయాలన్నీ ధనమే కేంద్ర బిందువుగా కొనసాగుతుండడం, అవి నూటికి నూరుపాళ్ల ఫక్తు వ్యాపార సంస్కృతిని సంతరించుకోవడం, అందులో భాగంగా లాభాల కోసం రాజకీయ క్రీడ కొనసాగుతుండడం సర్వసాధారణంగా మారుతోంది. ఆధునిక సామ్రాజ్యంలో కోట్ల రూపాయల సంపద కలిగిన కోటీశ్వరులే ఎన్నికల్లో గెలిచి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం ఓ ఒరవడిగా మారుతోంది. దీనికి తాజా ఉదాహరణ మనదేశ పెద్దనిమిదవ లోక్‌సభకు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా గెలిచిన మొత్తం పార్లమెంటు సభ్యుల్లో 93శాతం మంది కోటీశ్వరులే కావడం. ఈనేపథ్యంలో ఎన్నికల్లో గెలిచిన ప్రతి రాజకీయ నాయకుడూ తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో గెలవాలంటే ప్రస్తుతం గెలవడానికి ఖర్చు చేసిన డబ్బులకు వందరెట్లు డబ్బులను పోగు చేసుకోవాల్సిందే. ఈ రాజకీయ అవినీతి విషవలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రమాద వశాత్తు పడిపోవడం లేదు. అన్నీ తెలిసి ఉద్దేశపూర్వకంగానే రాజకీయాల్లో చేరుతున్న నేతలు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం అవసరమయ్యే కోట్ల రూపాయల సంపదను పోగుచేసుకోవడానికి అనేక అడ్డదారులను తొక్కుతూ ఆర్థిక అవినీతికి పాల్పడక తప్పదనేది రాజకీయ విశ్లేషకుల నిశ్చితాభిప్రాయం. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఎనిమిది సంవత్సరాల కాలంలో ఎప్పుడో ఒకప్పుడు దాదాపు అన్ని రాజకీయ పార్టీల నేతలు వివిధ రకాలైన ఆర్థిక నేరాల్లో, రకరకాల కుంభకోణాల్లో చిక్కుకున్న వారేననే కఠోర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ స్కామ్‌ల పరంపరలో దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రులతోపాటు అనేక మంది కేంద్ర మంత్రుల, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల, రాష్ట్రమంత్రుల పేర్లు సైతం చోటు చేసుకున్న వైనం బహిరంగ రహస్యమే. మెజార్టీ సందర్భాల్లో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల నేతలే కుంభకోణాలకు తెరతీస్తున్నారనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. అయితే అన్ని రకాలైన ఆర్థిక నేరాలకు మూలకారణం ప్రభుత్వ పాలనకు, ప్రభుత్వ విధానాల అమలుకు వెన్నెముకగా కొనసాగే అత్యున్నత స్థాయి కార్యనిర్వాహక వ్యవస్థ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగిపోతూ పాలక పక్షపార్టీల నేతలను ఆర్థిక నేరస్తులుగా మారి దేశ ప్రజల సంపదను దోచుకోవడానికి సహకరిస్తుందేమోననే భావన కలుగుతుంది. ఆది నుండి ఏ రాజకీయ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో కొలువుతీరినా ఆప్రభుత్వం పంజరంలో చిలకలా మారుతుందనే అప్రతిష్టను కొనసాగిస్తున్న సిబిఐతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లు ప్రభుత్వ ప్రోద్బలంతో గంపగుత్తగా ప్రతిపక్ష నేతలపైనే గురిపెడుతూ వారిపై ఆర్థిక నేరారోపణలతో అక్రమ కేసులు పెడుతూ వారిని జైళ్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం గమనార్హం. రాజ్యాంగసంస్థలుగా వ్యవహరిస్తూ స్వతంత్ర ప్రతిపత్తితో నేర పరిశోధన చేయాల్సిన అత్యున్నతస్థాయి విచారణ సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతుల్లో కీలుబొమ్మగా మారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలతో పుంఖానుపుంఖాలుగా కేసులు పెడుతున్న వైనాన్ని గణాంకాలే స్పష్టం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీటికి కొనసాగింపుగా మీడియాలో పతాక శీర్షికలతో, ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్లలో బ్రేకింగ్ న్యూస్‌తో ఊదరగొడుతూ సోషల్ మీడియా సైన్యంతో, వాట్సాప్ యూనివర్సిటీల తోడ్పాటుతో గోబెల్స్ ప్రచారానికి ఒడిగడుతూ ప్రజల దృష్టిని మరలించడం ద్వారా ఎన్నికల సమరంలో తాత్కాలిక రాజకీయ లబ్ధిని పొందగలుగుతుండడం గమనార్హం. నిజానికి కాల గమనంలో సదరు విచారణ సంస్థలు ప్రతిపక్ష పార్టీల నేతలపై పెట్టినకేసుల్లో తొంభై శాతం కేసులు న్యాయస్థానాలలో ఎలాంటి ఆధారాలు లేని కేసులుగా వీగిపోతున్న నేపథ్యంలో అధికార పార్టీలు విపక్షాలపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులనే సత్యం న్యాయస్థానాల తీర్పులద్వారా రుజువవుతోంది.




సమీప గతంలోకి తొంగి చూసినప్పుడు 2003లో వెలుగులోకివచ్చిన మాయావతి తాజ్ కారిడార్ కుంభకోణం, 2007లో మూలాయం సింగ్ యాదవ్ డి.ఏ కుంభకోణం, 2010లోఅశోక్ చౌహాన్ ఆదర్శ హౌసింగ్‌కుంభకోణం, 2011లో కనిమొళిపై మోపబడిన 2జి స్పెక్ట్రమ్ స్కామ్, 2013లో సోనియాగాంధీ, ఇతరులపై మోపబడిన అగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్‌ల కుంభకోణం, 2014లో సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్‌వాద్రాపై మోపబడిన భూకుంభకోణం, 2015లో సోనియా, రాహుల్ తదితరులపై మోపబడిన నేషనల్ హెరాల్డ్ స్కామ్‌లన్నీ ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకుండా సదరు రాజకీయ నేతలపై దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నేరపరిశోధనా సంస్థలుగా పేరు గాంచిన సిబిఐ,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తదితరరాజ్యాంగ సంస్థలచే కేసులునమోదు చేయబడి సుదీర్ఘ న్యాయ విచారణ తర్వాత నిరాధార ఆరోపణలతో నమోదు చేయబడిన కేసులేనని కొట్టి వేయబడడం గమనార్హం. ఈ క్రమంలో ఇ.డి కేసుల నమోదు ఒరవడిని పరిశీలించినప్పుడు 2005 నుండి 2014వరకు మధ్య పదేళ్లకాలంలో ఆనాటి యూపిఏ ప్రభుత్వంలో ఇ.డి కేవలం 112 మందిపై అభియోగాలు మోపినప్పటికీ న్యాయవిచారణలో ఒక్కరిని కూడా దోషులుగా రుజువు చేయలేకపోవడం గమనార్హం. తదనంతరం 2014నుండి 2022వరకు తొమ్మిదేళ్ల కాలంలో యన్.డి.ఏ ప్రభుత్వంలో ఇ.డి 3010మందిపై నేర అభియోగాలు మోపగా అందులో కేవలం 23మందికి శిక్ష పడటం జరిగింది. గంపగుత్తగా గత పదిసంవత్సరాల కాలంలో ఇ.డి 5000ల మందిపై ఆర్థికనేరాల అభియోగాలు మోపగా అందులో 40 మందికి మాత్రమే శిక్షలు విధించబడిన వైనాన్ని పరిశీలించినప్పుడు సదరు దర్యాప్తుసంస్థ స్వతంత్ర ప్రతిపత్తితోనే విచారణ కొనసాగిస్తుందా? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే విచారణ జరుపుతుందా? అనే అనుమానాలు తలెత్తక తప్పడంలేదు. నిన్నటికి నిన్న భారత సర్వోన్నత న్యాయస్థానంలో ఇ.డి నమోదు చేసిన ఓ కేసువిచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల త్రిసభ్య ధర్మాసనం నిందితులపై ఇ.డి చేస్తున్న నేరారోపణలను, అభియోగాలను, ప్రామాణిక సాక్ష్యాలతో రుజువుచేయడంలో వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో సదరు కుంభకోణాలన్నీ నిజంగానే జరిగినవా?లేదా కుట్రపూరితంగా, కృత్రిమంగా సృష్టించబడుతున్నవా? అనే సందేహాలు తలెత్తకమానవు. దేశరాజధాని ఢిల్లీలో పాలనలో కొనసాగుతూ బిజెపికి రాజకీయ ప్రత్యర్థిగా మారిప్రాంతీయ పార్టీ ఆఫ్‌సౌత్ గ్రూప్ సహకారంతో లిక్కర్ కుంభకోణానికి తెరదీసిందని ఇ.డి ఆరోపించింది. అందులో అత్యంతకీలకమైన వ్యక్తిగా ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ఈ లిక్కర్ కుంభ కోణంలో మరో ప్రాంతీయపార్టీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తోపాటు భా.రా.స ఎమ్మెల్సీని కూడా అరెస్ట్‌చేయడం గమనార్హం. సదరు కుంభకోణంలోఆరోపణలను ఎదుర్కొంటున్న ముద్దాయిలు అప్రూవర్‌లుగా మారుతూ ఇస్తున్న సాక్ష్యాల ఆధారంగా సాక్షాత్తూ ఆప్ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఇతర మంత్రులను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన తర్వాత ఇ.డి తన దర్యాప్తును పూర్తి చేసి అభియోగపత్రాన్ని దాఖలు చేసిన తర్వాత కూడా సాక్ష్యాలను తారుమారు చేస్తారనేనెపంతో ముద్దాయిలకు కనీసం బెయిల్ రాకుండా అడ్డుపడిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ఇడివాదనలను తోసి రాజంటూ సుదీర్ఘ కాలం పాటు నేరారోపణ మోపబడిన వ్యక్తులను జ్యుడిషల్ కస్టడీ రూపంలో జైలులో ఉంచడం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా అభియోగాలు రుజువు కాకుండానే శిక్షించడంగా భావించాల్సిన వస్తుంది. నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్‌లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహా వారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. •



తక్కువ తెలుసుకోవడం ఎక్కువ అర్థం చేసుకోవడం మనకు చాలా అవసరం.

మహాత్మాగాంధీ



నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

రామకృష్ణ పరమహంస

# మరింత దూరమవుతున్న విదేశీ విద్య

ఐ.ప్రసాదరావు

సహజంగా మనదేశంలో చాలా మందికి విదేశాల్లో చదవాలని, అక్కడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని, స్థిరపడిపోవాలని ఆకాంక్ష గత దశాబ్దాల కాలంగా కొనసాగుతున్నది. గతంలో ధనికులు భూస్వాములు సమాజంలో అగ్రభాగాన ఉన్నవారు మాత్రమే విదేశాలకు వెళ్లి చదివేవారు. అయితే 1990 దశకం నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడం, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు కాలక్రమేణా దేశంలో అన్ని ప్రాంతాల్లో విస్తరించి ప్రజలకు అందుబాటులోకి రావడంతో సమాజంలో ముఖ్యంగా సామాన్య కుటుంబ సభ్యులు అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ విదేశాలకు వెళ్లి చదవడానికి క్యూ కడుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వాలు, బ్యాంకులు ఆర్థిక సహకారం అందించడం, మధ్యతరగతి ప్రజలు వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉపాధి సాధించి తమ పిల్లల భవిష్యత్తుకోసం ముఖ్యంగా విద్యకోసం శ్రమిస్తూ ఇతర దేశాలకు పంపడానికి ముందుకు రావడంతో ముఖ్యంగా గత 2023లో సుమారు 13లక్షల మంది, ఈ 2024లో 13.25 లక్షల మంది విద్యార్థులు విదేశీ చదువుల కోసం వెళ్లడం జరిగింది. ఈవిదేశీ చదువులకు ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలకు అత్యధికంగా వెళ్లుట జరుగుతుంది. దీంతో ఇటీవల కాలంలో ఆయా దేశాల్లో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా దేశాలు ఇతర దేశాల నుంచి తమ తమ దేశాలకు వస్తున్న విద్యార్థుల రాకను కట్టడి చేయడానికి నూతన కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. దీంతో భారతీయ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా అమెరికావంటి దేశాలు వీసా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. మినిమం బ్యాంకు బ్యాలెన్సు 16లక్షల రూపాయలపైబడి ఉండాలని నిర్దేశిస్తున్నాయి. ఇక బ్రిటన్ వంటి దేశాల్లో ఇండ్లకొరత వెంటాడుతున్నది. పి.జి కోర్సులు ప్రవేశానికి మెకాళ్ల అడ్డుపెడుతున్నాయి. ఇంటర్న్‌షిప్, ఖాళీ సమయాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుండటంతో చాలా ఇక్కట్లుపడుతున్నారు. చాలా శ్రమించి, బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని విదేశీ చదువుకు వెళ్లిన విద్యార్థులు తమ లోన్‌తిరిగి కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అక్కడ ఉండలేక, ఇక్కడికి రాలేక త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం ప్రభుత్వాలు కూడా ఆయా దేశాల ప్రభుత్వాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలి. అదే సందర్భంలో మన దేశంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యారంగంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. రిసెర్చ్‌అండ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పరిశ్రమలు ఏర్పాటుచేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా విదేశీమోజు తగ్గించుకోవాలి. ప్రాంతీయ అసమానతల కారణంగానే ఇటీవల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన విషయం మరువరాదు. ఇదేపరిస్థితి దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ప్రాంతీయ అసమానతలు, వివక్షతలు ఏర్పడి వివిధ సమస్యలకు కారణం అవుతుందని ఇకనైనా గ్రహించాలి. అందుచేతనే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రభుత్వాలు అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం సమానంగా అందించాలి. సేవా, ఫార్మా, మౌలిక సదుపాయాలు మరింతవిస్తరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయాప్రాంతాల ప్రజల అవసరతలకు అనుగుణంగా విద్య, వైద్యం ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే ఇటు కుటుంబీకులు, అటు దేశంసుస్థిర అభివృద్ధి సాధిస్తుందని గ్రహించాలి. కేవలం ఉచిత పథకాలు, రాయితీలు, సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు ఏమాత్రం శాశ్వత భద్రత చేకూర్చలేవు అని ఇకనైనా గ్రహించాలి. •



# ప్రజావాక్కు

## లడ్డూల కోతలా?

తిరుపతి అంటే లడ్డూ ప్రసాదం. లడ్డూ అంటే తిరుపతి. అనంతగా భక్తులకు ప్రియమైనది తిరుపతి లడ్డు. స్వామి వారి ప్రసాదాన్ని, బంధుమిత్రులకు పంచడం ఆనవాయితీ. అటువంటి తరుణంలో భక్తులకు కేటాయించిన లడ్లకు కోతలు పెట్టడం సరైన పద్ధతి కాదు. లడ్డూ బ్లాక్ మార్కెటర్ను నివారించే ప్రయత్నంలో భాగంగా భక్తులకు లడ్డులను తగ్గించడం భావ్యంకాదు. ఇది ముమ్మాటికీ భక్తుల సెంటిమెంట్స్‌నీ భక్తులను నిరాశపరచడమే. కావున ఇకనైనాటిటిడిఅధికారులు లడ్డూలపైఆకాంక్షల్ని తొలగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పెన్షన్ల మొత్తాన్ని 'నేటి అధికారపక్షం పెంచి ఇస్తూండటం సంతోషకరం. ఇది ఎంతో మంది వృద్ధులకు చాలా ఉపయుక్తంగా ఉంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి, పేదవర్గాల ప్రజల్లో మందులు, ఇతర అవసరాలకు పిల్లలపై ఆధారపడి ఉండే ఇబ్బంది తగ్గింది. అలాగే పిల్లలు కూడా తమ తల్లి లేక తండ్రుల విషయంలో పడే ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన కొంతవరకూ తగ్గించాయి. ఈ పెంచిన పెన్షన్లు అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకోవాలి. లేదంటే తరువాత ఇవ్వరు. అనే నిబంధనతో ఇబ్బందులు కలుగుతున్నాయి. రెండో తారీఖు కల్లా పెన్షన్ తీసుకోలేకపోతే పెన్షన్లు నిలిపి వేస్తారనే ప్రచారం భయపెడుతోంది.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## కడుపు తరుక్కుపోతుంది

విద్యాసంస్థల్లో జరుగుతున్న పలు సంఘటనలతో కడుపు తరుక్కుపోతుంది. నూజివీడు ట్రిపుల్ ఐటి కళాశాలలో అపరిశుభ్రత, నాసిరకం ఆహారం కారణంగా వందలాది విద్యార్థులు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి జ్వరంతో ఆస్పత్రుల బాటపట్టడం, ఇటువంటి కారణాలతోనే ఏలేశ్వరం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను కూడా వైద్యశాలలో చేర్పించాల్సి రావడంకలిచివేస్తుంది. ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. విధి లేని పరిస్థితుల్లో బడిలో భోజనం చేస్తున్నారు. అన్నివిద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత.

-చల్లా ఉమాదేవి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మట్టి గణపతులను పూజించాలి

గణేష్ ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రజలందరు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పూజించాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేయాలి. పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థల వారు అక్కడక్కడ మట్టి గణపతులను పంచుతున్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకుని ప్రజలందరు మట్టి విగ్రహాలను పూజించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## వర్షాలతో అతలాకుతలమవుతున్న నగరాలు

అత్యధికంగా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు వల్ల రెండు తెలుగురాష్ట్రాలు అతలాకుతలం అయిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరం అధిక వానల వల్ల పల్లపు ప్రాంతాల్లో నివాసాలు ఉన్నవారి ఇండ్లలోకి వరదనీరే కాక నీటిలో కొట్టుకు వచ్చేపాములు ఇతర విషపురుగులు ప్రవేశించి ఎక్కడో మూలకు చేరి కనబడకుండా భయాన్ని కలుగచేస్తున్నాయి. ప్రభుత్వం హైడ్రా మీద పెడుతున్న అమిత శ్రద్ధ డ్రైనేజీ మీదకు కూడా మళ్లిస్తె బాగుంటుంది. వర్షం కురిసిన తరువాత క్షణాలలో డ్రైనేజీ పైపుల ద్వారా నీరు సురక్షిత ప్రాంతాలకుతరలించే విధంగా ఏర్పాటుచేయాలి. మరొక ముఖ్య విషయమేమిటంటే ట్రాఫిక్ సమస్య. పది కిలోమీటర్ల దూరానికి కారులో గంటన్నర టైమ్ పడుతోంది. ఈ రెండు ప్రధాన సమస్యల మీద స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

-ఎస్.రామలక్ష్మి, సికింద్రాబాదు

## నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి

నిజానికి తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థంఅవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి మెదక్ రంగారెడ్డి జిల్లాల్లో ఒక శాతం మాత్రమే ఉంది.

-భారత అవినాష్, జనగామ

# ప్రపంచాన్ని మార్చేది డిజిటల్ సాంకేతికతే!

డి.జె మోహన రావు

డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మారుస్తోంది. స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. వీటి సాధన కోసం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి డిజిటల్ ఆవిష్కరణలో యువకుల పాత్ర చాలా అవసరం. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. యువత కొత్త సాంకేతికతలను స్వీకరించడంలో, ఆవిష్కరింపచేయడంలో ముందంజలో ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ట్రెండ్‌లను రూపొందించే వినియోగదారులు, డెవలపర్‌లగా అతిపెద్ద జనాభాను ఏర్పరుస్తారు. మొబైల్ పరికరాలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి సాంకేతికతలు, కృత్రిమేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. 2030గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతిక పరివర్తన శక్తినిపెంచడంలో యువత ముఖ్యమైన జనాభా సమూహం. ప్రపంచవ్యాప్తంగా 2022లో 15 నుండి 24 యేళ్ల మధ్య వయస్సున్న వారిలో 75శాతం మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తరాల అంతరం తగ్గుతుందనే పాయింట్లుగా ఉంది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఈ వయస్సు ఉన్న వ్యక్తులు పెద్దవారు లేదా అంతకంటే తక్కువ వయస్సుగల వ్యక్తుల కంటే ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. సాపేక్షపరంగా అతిపెద్ద అంతరం తక్కువ ఆదాయం ఆర్థిక వ్యవస్థలలో గమనించబడింది. ఇక్కడ 39 శాతం మంది యువకులు ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారు. మిగిలిన జనాభాలో 23శాతం మాత్రమే ఉన్నారు. ఇతర వయోవర్గాల కంటే ఎక్కువ రేటుతో, డిజిటల్ స్వీకరణ ఆవిష్కరణలో యువత అగ్రగామిగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ డేటా ప్రకారం భూమిపై 808 కోట్ల మంది నివసిస్తున్నారు. గత సంవత్సరం నుండి ప్రపంచ జనాభా 7.4 కోట్లు పెరిగింది.



ఇది సంవత్సరానికి 0.9 శాతం వృద్ధికి సమానం. 2024 ప్రారంభంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 561 కోట్లకు చేరుకుంది. జిఎస్‌ఎమ్‌ఎ ఇంటెలిజెన్స్ నుండి వచ్చిన తాజా డేటా ఇప్పుడు ప్రపంచ మొత్తం జనాభాలో 69.4 శాతం మంది మొబైల్ పరికరాన్ని ఉపయోగిస్తున్నారని వెల్లడిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13.8కోట్లు గతయేడాది కంటే పెరిగారు. ఇప్పుడు భూమిపై ఉన్న మొత్తం వ్యక్తులలో 66శాతం కంటే ఎక్కువమంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తాజా డేటాతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం వినియోగదారుల సంఖ్య 535కోట్లగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారులు గత 12నెలల్లో 1.8శాతం పెరిగారు. 2023 ప్రారంభం నుండి 9.7కోట్ల కొత్త వినియోగదారులు చేరారు. కెపియోస్ విశ్లేషణ ప్రకారం క్రియాశీల సోషల్ మీడియా వినియోగదారు గుర్తింపులు 500 కోట్ల మార్కును అధిగమించాయి. తాజా వినియోగదారుల సంఖ్య ప్రపంచ జనాభాలో62.3 శాతానికి సమానం. అయినప్పటికీ అసమానతలు కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి తక్కువ ఆదాయ దేశాలలో యువతుల మధ్య మగవారితో పోలిస్తే తరచుగా ఇంటర్నెట్, డిజిటల్ నైపుణ్యాలకు తక్కువ అందుబాటులో ఉంది. రాజకీయ సంక్షోభం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న అసమానతలు, అధ్వాన్నంగా పర్యావరణ సంక్షోభం ఎందుర్కొంటున్న ప్రపంచంలో 2030నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం ప్రపంచవ్యాప్తంగా ప్రమాదంలోఉంది. పెరుగుతున్న సంఘర్షణలతో కూడిన వాతావరణ మార్పుల పెరుగుతున్న ప్రభావాలు, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో పురోగతిని తిప్పికొట్టగల భయంకరమైన పోకడలకు దోహదం చేస్తున్నాయి. ఆశ్చర్యకరంగా 72 దేశాలలో 30.9కోట్ల మంది ప్రజలు దీర్ఘకాలిక ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే 220 కోట్ల మందికి సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. మే 2024లో బలవంతపు స్థానభ్రంశం 120 మిలియన్లకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. పేదరికాన్ని నిర్మూలించడానికి, ఆకలిని అంతం చేయడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, శాంతియుత, సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడానికి ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇప్పుడు చర్య తీసుకోవాలి. సంఘర్షణలు, వాతావరణ మార్పుల నుండి పేదరికం, ఆకలికి అత్యంత తీవ్రమైన అంతరాయాలను నివారించడానికి గతంలో కంటే ఇప్పుడు వేగవంతమైన చర్య అవసరం. పరస్పర సంఘీభావం అంతర్జాతీయ సహకారానికి మన నిబద్ధతను పునరుద్ధరించు కోవాలి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను కొనుగొనడానికి ప్రభుత్వాలు ,ప్రైవేట్ రంగం, పౌర సమాజం కలిసి పనిచేయాలి. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా, లేదా?



## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం సూటిప్రశ్న

**ఢాకా, సెప్టెంబరు 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయమై నిర్ణయం తీసుకోవాల్సి న బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. 'మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన ప్రక్రియలు ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసింది.

భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బిఎన్‌పి (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బిఎన్‌పి కోరుకుంటోందనా ఆయన తెలిపారు.

హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాన షేక్ హసీనాపై కేసులు నమోదువుతూనే ఉన్నాయి. ఆమెతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులో నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతోపాటు బిఎన్‌పి పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణల్లో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.



# ఒక్కడే 41 మంది పోలీసులను గాయపర్చాడా?

## బెంగాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నాయకుడి బెయిల్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అత్యున్నత న్యాయస్థానం పదవి విరిచింది. ఆందోళనలకు సంబంధించి కేవలం ఒకే వ్యక్తిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఛాత్రసమాజ్ ఆగస్టు 27న చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. 'నబన్నా అభియాన్' పేరుతో ర్యాలీ చేపట్టిన ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో నిరసనకారులు, పలువురు పోలీసులు గాయపడ్డారు. ఈ క్రమంలోనే ఛాత్ర సమాజ్ నిర్వాహకుల్లో ఒకరైన సయన్ లాహిరిని అదేరోజు రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆయన తల్లి కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా.. గత వారం ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీనిపై బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. 'ఎంతో మంది ఆందోళనలు చేస్తే.. కేవలం ఈ వ్యక్తినే ఎందుకు అరెస్టు చేశారు?' అని ప్రశ్నించింది. దీనికి ప్రభుత్వం బదులిస్తూ.. ర్యాలీకి పిలుపునిచ్చిన వారిలో లాహిరి ఒకరని, నాడు జరిగిన ఘర్షణల కారణంగా 41 మంది పోలీసులు గాయపడ్డారని తెలిపింది. దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. 'అంటే ఈ ఒక్క వ్యక్తే 41మందిని గాయపర్చారని మీరు చెబుతున్నారా?' అని ఆగ్రహించింది.

ఈ పిటిషన్‌ను విచారణ అర్హతలేదంటూ కొట్టివేసింది. కోల్‌కత్తా లో ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న ఈ హత్యాచార ఘటనపై బెంగాల్‌లో గత కొన్ని రోజులుగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడంపై ఇటీవల సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిపై అధికారం ప్రదర్శించాలనుకోవద్దని మమతా బెనర్జీ సర్కారును హెచ్చరించింది.

# మాజీ కార్పొరేటర్ హత్యలో బావలు, సోదరీమణులదే పాత్ర

## పుణే అండేకర్ హత్య కేసును తేల్చిన పోలీసులు



**పుణే, సెప్టెంబరు 2:** పుణె మాజీ కార్పొరేటర్ వన్‌రాజ్ అండేకర్ హత్య కేసులో ఆతని సోదరీ మణులు, వారి భర్తలతో ఉన్న వివాదమే కారణమని పోలీసులు నిగ్గుతేల్చారు. అండేకర్ సోదరీ మణులు సంజీవని, కళ్యాణిలు వారి బావలు జయంత్, గణేష్‌లను అరెస్టుచేసిన పోలీసులు విచారణచేసారు. అండేకర్ తండ్రి బండు అండేకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా ఉన్న కాలంలో వారి సొంతషాపుపైనే ఆనరకమణల నిరోధక చర్యలకు ఆదేశించారు. దీనితో వారి కుటుంబసభ్యులమధ్యనే వివాదం నడిచింది. అంతకు కొన్ని గంటల తర్వాతే బైక్‌లపై వచ్చిన మనుషులు కత్తులు కొడవళ్లు, ఇతర మారణాయుధాలతోఅ ండేకర్‌పై దాడిచేసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు ఆధారాలు తేల్చారు. నలుగురు నిందితులను అరెస్టు చేసామని, వీరంతాకూడా బాధితుడి సోదరీ మణులు, బావలేనని ఎఫ్‌ఐఆర్‌లో మొత్తం పది మంది నిందితులున్నారని పోలీసులు తెలిపారు. మరో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులని కూడా తేల్చారు. మిగిలినవారిని పట్టుకునేందుకు తమ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఈ సంఘటన కేవలం స్తిరాస్థి వివాదానికి సంబంధించినదని గుర్తించినట్లు పోలీస్ జాయింట్ కమిషనర్ రంజన్ కుమార్‌శర్మ తెలిపారు. రెండువైపులా తీవ్ర స్థాయిలో వాగ్వాదాలు నడిచాయని ఇది కుటుంబసంబంధమైన అంశం కావడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పం పించినట్లు తెలిపారు. ఈ సంఘటన రాత్రిపూట జరిగిందని, ఆస్థితగాదాయేనని తేలితే అందుకు సంబంధించిన చర్యలు కూడా ఉంటాయన్నారు. ఎఫ్‌ఐఆర్‌లో కుటుంబసభ్యులు వారి సోదరీ మణులు వాణ్ణి చంపేయండి అని గట్టిగా అరుస్తు న్నట్లు కూడా ఫిరానయదులున్నాయని ఆ సంఘటనపైనా దర్యాప్తు చేస్తామన్నారు. పుణెలోని నానాపేట్ ప్రాంతంలో గతరాత్రి జరిగింది. ఈసంఘటన మొత్తం సిసిటివి కేమేరాలో బంధించారు. కనీసం 12మంది ఆరు టూవీ లర్లపై అక్కడకు వచ్చి మారణాయుధాలతో ఉన్నారని, అండేకర్ ఆసమయంలో ఒక్కరే ఉన్నారన్నారు. అండేకర్‌పై ఐదురౌండ్లు కాల్పు లుజరిపారని, పదునైన పొడవాటి కత్తులతో దాడిచేసారని కెఇఎం ఆసుపత్రికి వచ్చేసరికే ఆతడు చనిపోయినట్లు నిర్ధారించారని జాయింట్ కమిషనర్ చెప్పారు. ఈ హత్యకేసును పుణె క్రైమ్‌బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. ఎన్సీపీలో అజిత్‌పవార్ వర్గంలో కొనసాగుతున్నట్లు తేలింది.

# జెజెపి మాజీ మంత్రి సహా ముగ్గురు ఎమ్మెల్యేలు బిజెపిలో చేరిక

**చండీగఢ్, సెప్టెంబరు 2:** జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీతోసహా ముగ్గురు హర్యానా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీల్లో నాయకుల చేరికలు, నిష్క్రమణలు పెరిగిపోతున్నాయి. ఈసారి ఎన్నికల్లో కూడా అధికారంలోని బిజెపి మరోసారి తన పట్టును నిరూపించుకోవాలనిచూస్తోంది. ఇపుడు కొత్తగాచేరిన ముగ్గురు నాయకులు కూడా జాట్‌కులస్తులు కావడం గమనార్హం. దుష్యంత్ చౌతాలా జెజెపితో బ్రేకప్ అయిన తర్వాత బిజెపి సింగిల్‌గానే ఈ సామాజికవర్గ ఓటర్లను కూడా చేర్చుకునేందుకు సిద్ధం అవుతోంది. అందుకోసమే ఇపుడు జాట్‌లకు పట్టున్న ప్రాంతాల్లోనే తన సత్తాను నిరూపించుకోవాలనిచూస్తోంది. తోహానా నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న దేవేందర్‌సింగ్ బబ్లీ మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేసారు.



ఖట్టర్ ప్రభుత్వంలో జెజెపి నుంచి రెండో మంత్రిగా కొనసాగారు. మరొకరు జెజెపి చీఫ్ దుష్యంత్ సింగ్ చౌతాలా ఇద్దరే ఉన్నారు. అయితే బబ్లీకి టికెట్ ఇచ్చి ఆ సామాజికవర్గం ఓట్లను మరింతగా రాబట్టేందుకు యోచిస్తోంది. అందుకోసమే మరిన్ని ఫిరాయింపులను కూడా బబ్లీద్వారానే ప్రోత్సహిస్తోంది. అయితే ముందు బబ్లీ కాంగ్రెస్‌లో చేరాలని భావించారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆయనకు తోహానా టికెట్‌పై ధీమా ఇవ్వలేకపోయింది. అనేక మంది నాయకులు కూడా ఈ సీటుపై కన్నేయడంతో బబ్లీ తన ప్రతిపాదనను మానుకున్నారు. మరో ఇద్దరు నాయకులు సునీల్ సాంగ్వాన్ హర్యానా మాజీ మంత్రి సత్పాల్ సాంగ్వాన్ కుమారుడే. మరొక నాయకుడు సంజయ్ కబ్లానాకూడా బిజెపిలో చేరారు. బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ సమక్షంలోనే వీరు ముగ్గురూ బిజెపి తీర్థం తీసుకున్నారు. త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్‌దేబ్, హర్యానా బిజెపి అధ్యక్షుడు మనోహర్‌లాల్ బడోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధికోసమే తాను బిజెపిలో చేరుతున్నాన,ఇ మూడోపర్యాయం కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని హర్యానాలో బిజెపికి ఆదరణ పెరిగిందని ఆయన అన్నారు. ఈ ఫిరాయింపుతో ఇపుడు జెజెపిలో కేవలం ముగ్గురే ముగ్గురు మిగిలారు. ఒకరు దుష్యంత్ కాగా ఆయన తల్లి నైనా చౌతాలా. మూడో వ్యక్తి అమర్‌జీత్‌సింగ్ ధండా మాత్రమే మిగిలారు.



# మమతా సర్కార్ అత్యాచార వ్యతిరేక బిల్లు పేరు 'అపరాజిత'

## నేడు అసెంబ్లీ ముందుకు

**కోల్‌కతా, సెప్టెంబరు 2:** అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణదండన విధించేందుకు ఉద్దేశించిన బిల్లును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆమోదించనుంది. ఇందుకోసం సోమవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రతిపాదిత బిల్లుకు 'అపరాజిత ఉమన్ అండ్ చైల్డ్ బిల్లు 2024గా' పేరు పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 9న కోల్‌కతాలోని అర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ట్రెయినీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు తీవ్ర సంచలనమైన నేపథ్యంలో కఠినమైన అత్యాచార వ్యతిరేక బిల్లును పదిరోజుల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించనున్నట్లు మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాగా, అత్యాచారం, హత్యకేసుల్లో దోషులకు మరణశిక్ష పడేలా ఈ బిల్లు ప్రతిపాదించనుంది. బిల్లుపై ఎన్ని గంటలసేపు చర్చ జరపాలనే దానిపై బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సోమవారం సమావేశమై ఒక నిర్ణయం తీసుకోనుంది. ఈ బిల్లుకు బిజెపి మద్దతు తెలిపే అవకాశాలున్నట్లు తెలిసింది. ఈ నెల 3వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ తెలిపారు. కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసుపై సిబిఐ రెండు సమాంతర దర్యాప్తులు జరుపుతోంది. మొదటిది అత్యాచారం, హత్యకేసుకు సంబంధించినది కాగా, రెండవది అర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆర్థిక అవకతవకలకు సంబంధించినది. ఈ నేరానికి సంబంధించి కోల్‌కతా పోలీస్ సివిక్ వాలంటీర్‌ను అరెస్టు చేశారు.

**బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం: మూడు టివి ఛానెళ్లపై దీదీ ప్రభుత్వం నిషేధం!:** కోల్‌కతాలోని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఆర్‌జికార్ మెడికల్ వైద్య కళాశాలలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు టివి ఛానెళ్లపై బహిష్కరణ వేటు వేసింది. వైద్య విద్యార్థిని హత్యాచారంపై తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సహా బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈమేరకు ఎబిపి ఆనంద, రిపబ్లిక్, టివి9మూడు ఛానెళ్లను బహిష్కరించింది. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా ఆయా టివి ఛానెళ్లు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వ్యాఖ్యానించింది. టివి ప్రమోటర్లు ఇడి, సిబిఐ కేసుల నుంచి బయటపడేందుకు ఢిల్లీలోని జమీందారులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వారి ఒత్తిడిని మేము అర్థం చేసుకున్నామంటూ ఎద్దేవా చేసింది.

# '10 వేలు చెల్లిస్తే రక్షిస్తాం..'

## ఈ లోగా కొట్టుకుపోయిన ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్



**లక్నో, సెప్టెంబర్ 2 :** నదిలో కొట్టుకుపోతున్న ఓ వ్యక్తిని కాపాడాలంటే డబ్బులు చెల్లించాల్సిందే అని డ్రైవర్లు మొండికేసిన ఘటన యూపీలో చోటు చేసుకొంది. వారికి సొమ్ములు ఇచ్చేసరికి బాధితుడు గంగానదిలో గల్లంతయ్యాడు. కాపాడగలిగి కూడా ఓ వ్యక్తి ప్రాణాలను ప్రమాదంలో పడేసిన ఘటన యూపీలో చోటు చేసుకుంది. అది కూడా ఓ ఉన్నతాధికారికి ఈ పరిస్థితి రావడం గమనార్హం. యూపీలోని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న ఆదిత్యవర్ధన్ సింగ్ బిల్‌హౌర్లోని నానమౌ వద్ద గంగానది ఘాట్‌లో సూర్యుడిని ఆరాధిస్తూ పుణ్యస్నానానికి దిగాడు. తన స్నేహితులు ఫొటోలు తీస్తుండంతో కొంత దూరం నదిలోకి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన వార్నింగ్ మార్క్‌ను కూడా దాటేశాడు. అతడికి ఈత బాగానే వచ్చినా ప్రవాహం తీవ్రంగా ఉండటంతో తట్టుకోలేక నదిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూస్తున్న ఆదిత్య మిత్రులు అక్కడే ఉన్న ప్రవేటు గజ ఈతగాళ్ల వద్దకు వెళ్లి.. ఆదిత్యను రక్షించాలని కోరారు. వారు రూ.10,000 చెల్లిస్తేగానీ నదిలోకి దిగమని మొండికేశారు. తమ వద్ద అంత మొత్తం నగదు రూపంలోలేదని చెప్పినా వినలేదు. యూపీఐలో చెల్లించాలన్నారు. దీంతో అతడి మిత్రులు చెల్లింపులు చేసేసరికి.. ఆదిత్య ప్రవాహంలో గల్లంతైపోయాడు. గాలింపు కొనసాగించినా కానీ ఇప్పటి వరకు ఆచూకీ లభంచలేదని బిల్‌హర్ ఏసీపీ అజయ్ కుమార్ వెల్లడించారు. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, ఫ్లడ్ యూనిట్, పోలీసులు, ప్రవేటు డైవర్స్ కూడా రంగంలోకి దిగారు. మరోవైపు డ్రైవర్లు డబ్బు డిమాండ్ ఆరోపణలపై డీసీపీ సింగ్ స్పందిస్తూ.. ఈ విషయంలో ఈతగాళ్ల వాదన భిన్నంగా వుందని పేర్కొన్నారు. తాము కేవలం స్టీమర్ ఇంధనం కోసం డబ్బులు అడిగామని చెబుతున్నట్లు తెలిపారు. దీనిపై విచారణ జరిపి చట్టపరమైనచర్యలు తీసుకొంటామని చెప్పారు.



# గవర్నర్ పదవిని రద్దు చేయాలి: అభిషేక్ సింఘ్వి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గవర్నర్ పదవిని రద్దు చేయాలని లేదా చిల్లర రాజకీయాలకు పాల్పడని వ్యక్తిని ఏకాభిప్రాయంతో నియమించాలని కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి అన్నారు. గవర్నర్‌లు, ప్రతిపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి సవాల్‌గా లేదా బెదిరింపుగా మారితే గవర్నర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఎన్నికలు జరిగేది సిఎంను ఎన్నుకునేందుకు కానీ, గవర్నర్‌ను ఎన్నుకునేందుకు కాదని అన్నారు. కాగా, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచడంపై అభిషేక్ సింఘ్వి మండిపడ్డారు. గవర్నర్లు బిల్లులను ఆమోదించకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వాలు కోర్టులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీని వల్ల పరిపాలన బాధాకరంగా మారుతోందని, ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయని తెలిపారు. మరోవైపు గవర్నర్ మరో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లా, ఒకే ఒరలో రెండో కత్తిలా వ్యవహరిస్తున్నారని అభిషేక్ సింఘ్వి విమర్శించారు. గవర్నర్‌లు, సిఎం కోసం అంబేద్కర్ రూపొందించిన సూత్రాన్ని కేంద్రప్రభుత్వం సిగ్గులేకుండా ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక వంటి విపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్‌ల మధ్య పదేపదే ప్రతిష్టంభనలు నెలకొంటున్న నేపథ్యంలో సింఘ్వి ఈకీలక వ్యాఖ్యలు చేశారు.



## వైష్ణోదేవి ఆలయమార్గంలో విరిగిపడ్డ కొండచరియలు..

# ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 2:** జమ్మూకశ్మీర్‌లో విషాదం చోటు చేసుకుంది. శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ సమీపంలోని పంచి హెలిప్యాడ్ రోడ్డు మార్గంలో ఈ రోజు కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులు మరణించారు. మరికొంత మంది భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న వెంటనే మాతా వైష్ణోదేవి మందిరం బోర్డు రెస్క్యూ సిబ్బంది రిలీఫ్ పనులను ప్రారంభించింది. గత రెండు రోజులుగా వైష్ణోదేవి ఆలయ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కొండచరియలు విరిగిపడ్డాయి. వాతావరణం అనుకూలించకపోవడం వల్లే కొండచరియలు విరిగిపడగా, సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వైష్ణోదేవి హిమకోటి పర్వతంపై నుంచి హెలిప్యాడ్ సమీపంలో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. హెలికాప్టర్ ల్యాండ్ అయిన కొద్ది సెకన్లకే కొండచరియలు విరిగిపడటంతో హెలికాప్టర్ సేవలు నిలిచిపోయాయి. కొండచరియలు విరిగిపడటంతో ఫుట్‌పాత్‌పై నిర్మించిర టిన్‌షెడ్ విరిగిపోయింది. హిమకోటి రహదారిపై పెద్ద ఎత్తున శిథిలాలు వచ్చి పడ్డాయి. అధికారులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రతికూల వాతావరణం కారణంగా రెస్క్యూ పనిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైష్ణోదేవి బోర్డు వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటివరకు రెండు మృతదేహాలను తొలగించారు. అంబులెన్స్ ఘటనాస్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని సమాచారం. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హిమకోటి పర్వతంలో క్షతగాత్రులను కనుగొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిలో ఓ బాలిక కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురి నుంచి నలుగురు గాయపడ్డారు. హిమకోటి మార్గంలో ప్రయాణాన్ని ప్రస్తుతానికి నిలిపివేశారు. బ్యాటరీ కార్ సర్వీస్ కూడా నిలిపివేయబడింది. పాత సంప్రదాయ మార్గంలోనే యాత్రను ప్రారంభించారు.

# ఆప్ నేత అమానుతుల్లా ఖాన్‌ను అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** వక్ఫ్ ఆస్తుల లీజు కేసులో ఆప్ నేత అమానుతుల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఈడీ తీరును ఆప్ నేత సంజయ్ సింగ్ తీవ్రంగా తప్పు పట్టారు. ఆప్‌నేత, ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్ మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. నేటి ఉదయం నుంచి ఆయన ఇంట్లో సోదాలు చేపట్టింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డ్‌లో నియామకాలు, ఆ సంస్థకు చెందిన రూ.100 కోట్లు విలువ చేసే ఆస్తుల లీజుకు సంబంధించిన అవకతవకల్లో అమానుతుల్లా హస్తం ఉనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన ఇంట్లో తనిఖీలు ప్రారంభమైన సమయంలో అమానుతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తకిఖీలు ప్రారంభమైన సమయంలో అమానుతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తనిఖీల



పేరిట వచ్చి తనను అరెస్టు చేయడానికి ఈడీ ప్లాన్ చేస్తోందని దీనిలో ఆరోపించారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన అత్తగారు ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఈడీకి వెల్లడించినట్లు తెలిపారు. దాదాపు రెండేళ్లుగా తప్పుడు కేసుకు బనాయించి ఆ దర్యాప్తు సంస్థ తనను వేధిస్తున్నట్లు చెప్పారు. కేవలం తానే కాదని, తన పార్టీ మొత్తాన్ని ఈడీ వెంటాడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమాతుల్లా పోస్టు చేసిన వీడియోలో ఈడీ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యాలు ఉన్నాయి. అమానుతుల్లా ఖాన్ ఇంట్లో తనిఖీలపై ఆప్ కీలక నేత సంజయ్ సింగ్ స్పందించారు. దురుద్దేశాలతోనే ఈడీ ఆయనపై దర్యాప్తు చేపట్టిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు పలుమార్లు మందలించినా ఈడీ ఈ చర్యలను ఆపడంలేదని పేర్కొన్నారు. కేవలం ప్రతిపక్షాలను జైల్లో పెట్టడమే వారి లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఈ కుంభకోణంలో దాదాపు ఆరేళ్లుగా దర్యాప్తు చేసినా.. ఈడీ, సీబీఐలు ఏమీ తేల్చలేక పోయాయని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. అసలు ఇప్పటికే అమానుతుల్లా న్యాయవాది ఈడీకి లేఖ రాసి సమయం కోరినా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో కోర్టు ఎదుట తమకు న్యాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కులగణన సున్నితమైన అంశం: ఆరెస్సెస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశంలోని కులగణనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు తెలిపింది. అదే సమయంలో దీనిని ఎన్నికల అంశంగా వాడకూడదని హితవు పలికింది. ఆ సంస్థ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కాడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలు సోమవారం ముగిశాయి. సంస్థ జాతీయ స్థాయి ప్రతినిధి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు డేటా అవసరాల కోసం దీనిని చేపట్టవచ్చు. మన సమాజంలో కులాల ప్రతిస్పందనలు చాలా సున్నితమైన అంశాలు, జాతీయ సమసగ్రతకు అవి చాలా ముఖ్యం. ఇటీవల కాలంలో కులగణన అంశం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దీనిని పూర్తిగా సమాజహితానికే వాడతారని భావిస్తున్నాం. వీటిని నిర్వహించే క్రమంలో అన్ని పక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. ఇటీవల ఆరెస్సెస్ నేత శ్రీధర్ గడ్గే మాట్లాడుతూ కులగణన పనికిరాని కసరత్తు అని.. ఇది కేవలం సమాజహితానికి ఏ మాత్రం పనికిరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ వివరణ రావడం గమనార్హం. గతేడాది డిసెంబర్‌లో కూడా కులగణనపై సంస్థ తన వైఖరి వెల్లడించింది. ఇక కోల్‌కతాలోని ఆర్జికర్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం ఘటనపై కూడా ఆరెస్సెస్ స్పందించింది. అది పూర్తిగా దురదృష్టకర ఘటన. ఈ పరిణామాలను చూస్తే చట్టాలను పునఃసమీక్షించి వాటిల్లో మార్పులు చేసి దర్యాప్తు, విచారణ వేగవంతం చేయాలి. అప్పుడే బాధితురాలికి న్యాయం జరుగుతుంది అని వ్యాఖ్యానించారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రభుత్వాలు, చట్టాలు, ప్యానల్ యాక్షన్‌పై చర్చించినట్లు పేర్కొన్నారు.



# కేంద్ర మంత్రి కారుకు చలానా!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 :** కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయింది. అతివేగమే అందుకు కారణంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి, లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయ్యింది. అతివేగం కారణంగా అపరాధం విధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చిరాగ్ పాసవాన్ ప్రయాణిస్తున్న వాహనం బీహార్‌లోని హాజీపూర్ నుంచి చంపారన్ వెళుతుండగా ఈ చలానీ జారీఅయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. జాతీయ రహదారిపై పరిమితికి మించిన వేగం వెళుతుండగా.. దాన్ని గుర్తించిన ఈ డిటెక్షన్ సిస్టమ్ అయన వాహనానికి ఆటోమేటిక్ చలానాను జారీచేసినట్లు తెలుస్తోంది. అతివేగమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఆయన వాహానానికి రెండువేల రూపాయల వరకు చలానా విధించారు. ఈ చలానాతో కేంద్ర మంత్రికి సంబంధం లేదంటూ చిరాగ్ సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళ్లడం, డాక్యుమెంట్ లోపాలను సులువుగా ఈ డిటెక్షన్ గుర్తిస్తుంది. ఈ సిస్టమ్ బీహార్ ప్రభుత్వం రాష్ట్ర



వ్యాప్తంగా అమలు చేస్తోంది. ఆటోమేటిక్ చలానాల జారీ కోసం అన్ని టోల్ ప్లాజా వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమంచిన వారికి జరిమానాలు విధించేందుకు ఈ సిస్టమ్‌ను ఆగస్టు నుంచి అమలు చేస్తోంది. వాహనాల ఫిట్‌నెస్, కాలుష్య, డాక్యుమెంట్ లోపాలు, అతి వేగంగా వెళ్లినప్పుడు చలానా జారీ అవుతుంది.

# ప్రజాస్వామ్య శక్తి జనసేన ని పవన్ ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త.... నరసాపురం :జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనశ్రేణులు, వీర మహిళలు, చిరు పవన్ యూత్, ఎన్డీయే కూటమి సభ్యులు ఘనంగా నిర్వహించారు. నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ బర్త్ డే కేకును ఎమ్మెల్యే నాయకర్ కట్ చేసి పట్టణంలో జనశ్రేణులు ఏర్పాటు చేసిన ద్విచక్ర ర్యాలీని ప్రారంభించారు. బుల్లెట్ నడుపుతూ ప్రజలకు అభివాదం చేస్తూ నాయకర్ ప్రదర్శన చేశారు. పంజా సెంటర్, పాత బజార్, గాంధీ సెంటర్, కోటిపల్లి వారి వీధి, పూల సెంటర్, అంబేద్కర్ సెంటర్, శ్రీహరిపేట, లాకుపేట, జక్కం వారి వీధి, రాయపేట, రుస్తుంబాద, సీతారామపురం, వైయస్ పాలెం, రామన్నపాలెం, పసలదీవి, తూర్పుతాళ్లు, కేపీ పాలెం, పేరుపాలెం, మోడీ, మొగల్తూరు, ముత్యాలపల్లి, వారతిప్ప, కొత్తోట, కళీపట్నం, జగన్నాథపురం, పాతపాడు, కొత్తపాలెం, శేరేపాలెం, కొప్పర్రు, లిఖితపూడి, మల్లవరం, సరిపల్లి, ఎల్బీ చర్ల, చామకూరి పాలెం ప్రాంతాల్లో జనసేన శ్రేణులు, అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేశారు. పలు ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా క్లీన్ ఆంధ్రా, గ్రీన్ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించి వీధులను శుభ్రం చేశారు. నరసాపురం చిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు చేసి వీర మహిళల ఆధ్వర్యంలో పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్లో మెగా అభిమానులు ఏర్పాటు చేసిన 53 కేజీల పవన్ బర్త్ డే కేకు ను నాయకర్ కట్ చేసి అందరికీ పంచారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మన ప్రాంతంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పవన్ అభిమానులు, జన శ్రేణులు, ఎన్డీయే కూటమి సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. దుబాయ్, సింగపూర్ లో జరిగిన పవన్ బర్త్ డే వేడుకలకు తనతో పాటు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ లతో పాటు ఎంతో మంది నాయకులు హాజరయ్యారని అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో రక్తదానం, పేదలకు చేయూతను అందించే సేవాకార్యక్రమాలు చేశారని, వారందరికీ తాను అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మండల - పట్టణ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, జనసేన శ్రేణులు, జనసైనికులు, వీర మహిళలు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అన్నం పెట్టిన అన్నపూర్ణ

- ఉమ్మడి పశ్చిమ జిల్లా నుండి రెండు లక్షల ఆహార పొట్లాలు
- పశ్చిమ నుండి 80,000
- ఏలూరు జిల్లా నుండి లక్షాపాతికి వేలు
- కష్టాల్లోనూ పక్క జిల్లాకు ఆపన్న హస్తం
- రేయింపవళ్ళు కష్టపడ్డ జిల్లా అధికారులు







ప్రభాత వార్త..... ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా: ఏలూరు పశ్చిమ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురిసాయి. కానీ పక్క జిల్లా విజయవాడ మాత్రం సంద్రమైపోయింది. నగరవాసులు అల్లాడిపోయారు. మేఘాలన్ని ముట్టడి చేయడంతో పీక లోతు మునిగిపోయారు. ఆస్తులను అయిన వాళ్ళను పోగొట్టుకున్నారు. కట్టు బట్టలతో కన్నీటి చారికలతో కాళ్లందని నీళ్లలో దేవుడిపై భారం వేసి ముందుకు సాగారు. పునరావాస కేంద్రాలకు చేరాక నిర్దయగా ఆకలి మామూలుగానే దాడి చేస్తుంది. అందుకే పక్క జిల్లాలకు చేయి చాచింది. తల్లి బిడ్డకు పట్టెడు అన్నం పెట్టడానికి ఉమ్మడి పశ్చిమ జిల్లాలోని అధికారులు నడుంబిగించారు. రాత్రికి రాత్రి కంటిమీద కునుకు లేకుండా కష్టపడ్డారు. అన్నపూర్ణ పేరుగా పడిన జిల్లా నుండి పట్టెడన్నం పెట్టడానికి ముందుకు వచ్చారు. వేల కొద్ది పొట్లాలను యుద్ధ ప్రాతిపదికన కట్టించారు. విజయవాడకు తరలించారు. పశ్చిమ కలెక్టర్ ఎస్పీ ఏలూరు కలెక్టర్ ఎస్పీలు కలిసి అధికారులతో సమన్వయమై ఆకలితో ఏడ్చే బిడ్డను అక్కున చేర్చుకుని అన్నం పెట్టే అమ్మ లాగే మారిపోయారు. వారి కృషి ఫలించింది.





**ఏలూరు జిల్లా నుండి**

ఏలూరు జిల్లా నుండి విజయవాడకు ఒక లక్ష 25 వేల ఆహార ప్యాకెట్లు మరియు 50 వేల రొట్టెల ప్యాకెట్ లను జిల్లా యంత్రాంగం సోమవారం పంపించింది. ఏలూరులోని గోకుల్ కళ్యాణ మండపం లో సోమవారం ఉదయం 50 వేల ఆహార ప్యాకెట్లు సిద్ధం చేయగా, పత్తేబాద ఉండవల్లి అపార్ట్మెంట్ వద్ద మరో 75 వేల ఆహార ప్యాకెట్లను సిద్ధం చేసి విజయవాడకు ప్రత్యేక వాహనంలో తరలించారు. ఆహార ప్యాకెట్లు తయారీని జిల్లా అధికారులు స్వీయ పర్యవేక్షణలో సిద్ధం చేయడం గమనార్హం. విజయవాడకు తరలించే ఆహారాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్, ఏలూరు ఆర్డీవో ఖాజావలి, డిఆర్డిఏ పిడి విజయరాజు, సివిల్ సప్లై డిఎం మంజు భార్గవి తదితరులు దగ్గరుండి పర్యవేక్షించారు. సోమవారం ఉదయమే ఒక లక్షా 20 వేల పాల ప్యాకెట్లను, లక్ష బిస్కట్ ప్యాకెట్లు, 50 వేల కొవ్వొత్తులు, 50 వేల అగ్గిపెట్టెలను పంపారు.




**భీమవరం జిల్లా నుండి**

విజయవాడలో నెలకొన్న వరదల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలు అందగానే పశ్చిమగోదావరి జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుండి యుద్ధ ప్రాతిపదికన ఆహారాన్ని తయారు చేయించి రాష్ట్రంలోనే అత్యధికంగా 50 వేల ఆహార పొట్లాలను సోమవారం మధ్యాహ్నంకు, రాత్రికి మరో 30 వేల ఆహార పొట్లాలు విజయవాడకు చేరేలా పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టి ప్రత్యేక వాహనాల ద్వారా పంపడం జరిగింది. భారతీయ విద్యా భవన్ గోదావరి విద్య వికాస్ చైతన్య సొసైటీ, నరసాపురం స్వర్ణాంధ్ర కాలేజ్, తాడేపల్లిగూడెం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉద్యానవన యూనివర్సిటీ, నిట్ యూనివర్సిటీ, వాసవి ఇంజనీరింగ్ కాలేజ్, శశి ఇంజనీరింగ్ కాలేజ్, భీమవరం విష్ణు కాలేజిల సహాయ సహకారాలతో ఆహార పదార్థాలను తయారు చేసి అందివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

జిల్లా యంత్రాంగం నిరంతర పర్యవేక్షణతో విజయవాడకు సకాలంలో ఆహార పొట్లాలను అందించడం సాధ్యపడింది. సోమవారం మధ్యాహ్నం విజయవాడకు 50 వేల ఆహార పొట్లాలను పంపగా, రాత్రికి మరో 30 వేల ఆహార పొట్లాలను విజయవాడకు పంపడంతో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ముందుంది.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన చైర్మన్ వెంకటరమణ



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పురపాలక సంఘం పరిధిలో గల వరద ముంపునకు గురి అయిన 2,3 మరియు 4వ వార్డుల యందు పర్యటించి సదరు ప్రాంతము నందు ఉన్న నీటిని వెంటనే మోర్టర్లు ఏర్పాటు చేసి డి- వాటరింగ్ చేయవలసినదిగా మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లిచింగ్ మరియు ఆయిల్ బాల్స్ వేయవలసినదిగా అధికారులను అదేశించిన గౌరవ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు గారు చైర్ పర్సన్ నరసాపురం పురపాలక సంఘం సదరు పర్యటన నందు గౌరవ 4వ వార్డు మెంబరు బొంతు రాజశేఖర్, 4వ వార్డు మెంబ మల్లాడి శేషవేణి వారు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. రమేష్ బాబు , అసిస్టెంట్ ఇంజనీర్ వై సునీల్ కుమార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## చిన్న వెంకన్న సన్నిధి నుంచి విజయవాడ వరద బాధితులకు ఆహార పొట్లల పంపిణి

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మంత్రివర్యులు ఆనం రాంనారాయణరెడ్డి కమిషనర్ ఎస్.సత్యనారాయణ వారి ఆదేశాల మేరకు విజయవాడ కలెక్టరేట్ నకు 10,000 పులిహోర ప్యాకెట్లు ను 10,000 వాటర్ ప్యాకెట్లు ను శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం , ద్వారకా తిరుమల నుండి ముంపు బాధితుల సహాయార్థం పంపటం జరిగింది.గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అదేశాలు మేరకు 5000 పులిహోర ప్యాకెట్లు 5000 వాటర్ ప్యాకెట్లు ముంపు బాధితుల సహాయార్థం విజయవాడ పంపటం జరిగింది. పులిహోర మంచినీటి ప్యాకెట్లు విరాలము నకు అయిన ఖర్చు రూ 3,00,000 రూపాయలు దేవస్థానం యవన్మంది సిబ్బంది నెల జీతము నందు ఒక రోజు జీతము విరాళమ్ము గా ప్రకటించియున్నారు.అని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి త్రినాధ రావు తెలియజేశారు.



స్థానిక స్టీమర్ రోడ్ లో మదర్ తెరిసా విగ్రహం వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు విచ్చేసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు అనంతరం మదర్ తెరిసా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దివి సత్యన్ మంత్రివర్యులు సుబ్బా రాయుడు ని ఘనంగా సన్మానించారు. నరసాపురం నియోజకవర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఈ కార్యక్రమం నిర్వహించారు బమ్మిడి అప్పారావు పప్పుల నరేష్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రభాతవార్త నరసాపురం

# ముంపు ప్రాంతాల్లో అవగాహనతో ముందడుగు







ఏలూరు, సెప్టెంబర్, 2 ప్రభాతవార్త : మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమన్వయంతో తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలతో జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా నివారించగలిగాం.

వర్షాలు ప్రారంభమై, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి భారీ వర్షాల కారణంగా నష్టం వాటిల్లకుండా తీసుకోవలసిన చర్యలపై ముందుగానే దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి కొలుసు పార్థసారథి తో, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి లతో జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు టెలిఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఎట్టిపరిస్థితులలోనూ ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాలికను ముందుగానే సిద్ధం చేసుకుని అమలు చేయాలన్న ముఖ్యమంత్రి సూచనలతో మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు నియోజకవర్గంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా ప్రజలను పునరావాస కేంద్రాలకు దగ్గరుండి తరలించారు. అదే విధంగా జిల్లాలోని ఎమ్మెల్యే లు వారి పరిధిలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లాలోని భారీ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ వరద నీటితో పొంగుతున్న కాజ్ వే ల వద్ద ఎటువంయి ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బందితో రక్షణ చర్యలు తీసుకుని నిరంతరం పర్యవేక్షించారు. నూజివీడు నియోజకవర్గంలోని పెద్ద చెరువుకు గండి పడడంతో నూజివీడు పట్టణం, నూజివీడు, అగిరిపల్లి మండలాల్లోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. మంత్రి పార్థసారథి జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందు జాగ్రత్త చర్యగా సిద్ధం చేయడంతో, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా



ముంపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి వీలు కలిగింది. చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తే ఎంతటి వైపరీత్యాలనైనా ధీటుగా ఎదుర్కోగలమని మంత్రి పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విల నేతృత్వంలో జిల్లా అధికారులు నిరూపించారు.

## కొల్లేరు ముంపు గ్రామాలను పర్యటించిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ



కైకలూరు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొల్లేరు గ్రామాలు ముంపుకు గురికావడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ సోమవారం మండవల్లి మండలం మనుగులూరు గ్రామంలోని పెద్దఎడ్లగాడి వంతెన వద్ద ఎగువ నుండి వస్తున్న నీటి ఉధృతిని పరిశీలించారు.అనంతరం పెనుమాకలంక గ్రామానికి వెళ్లే రహదారి ముంపుకు గురై రాకపోకలు స్తంభించడంతో మండవల్లి తాసిల్దార్ కు ఫోన్ చేసి గ్రామస్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా బోట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ ఆదేశించారు.నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎగువ ప్రాంతం నుంచి కొల్లేరుకు భారీ వరద నీరు వస్తున్న తరుణంలో లంక గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని జయమంగళ సూచించారు. అదేవిధంగా కైకలూరు మండలం సర్కారు కాలువ వద్ద నిర్మించిన పెద్దింట్లమ్మ వారధి వద్ద సరస్సుల్లో మట్టి దిబ్బలను తొలగించకుండా కాంట్రాక్టు దారుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దిగువకు వెళ్లే ప్రవాహానికి అడ్డుపడుతుందని, తక్షణమే అధికారులు స్పందించి ఈ మట్టి దిబ్బలను తొలగించాలని జయ మంగళ కోరారు. ఈ సమస్యలను రాష్ట్రప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్సీ తెలియజేశారు.

## పవన్ పుట్టినరోజు వేడుక దివ్యంగురాలికి ట్రై సైకిల్



భీమవరం సెప్టెంబర్ 2 ప్రభతవార్త :జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు భీమవరం పట్టణం మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గా చేతుల మీదుగా కేక్ కట్ చేసి అనంతరం జనసేన నాయకులు భీ మాల శ్రీరామ మూర్తి సౌజన్యంతో 27 వార్డు కొక్కిరి నాగమణి అనే దివ్యాంగు రాలికి ఎమ్మెల్యే గారీ చేతుల మీదుగా ట్రై సైకిల్ అందజేసారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వర రావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ మాజీ అధ్యక్షులు యిర్రింకి సూర్యారావు, జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, మెగా ఫాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము, యాసా అనిల్, కొప్పినీడి బాబి, యడ్లపల్లి రాంబాబు, కొప్పర్తి కోటి విజ్జురొతి రాఘవులు, పోకల కిషోర్, రాట్నాల శ్రీనివాసరావు, పిల్లా నారాయణమూర్తి, పితాని కృష్ణ మాదాసుబాబి, మాదాసు సాయి, కూనపరెడ్డిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే

నిడమర్రు ప్రభాతవార్త : గణపవరం మండలం( నిడమర్రు ) చిలకంపాడు గ్రామములో సమాజ శ్రేయస్సు కోసం పని చేసే పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని అని కోరుకుంటున్న:ఉంగుటూరుఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సమాజ శ్రేయస్సు కోసం పని చేసేపవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నట్లుగా ఉంగుటూరుఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. సోమవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని గణపవరం మండలం చిలకంపాడు గ్రామంలో మట్టి వినాయక ప్రతిమలను స్వామి విగ్రహాలని ఉంగుటూరుఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసిఎమ్మెల్యే ధర్మరాజు కేక్ కట్ చేసి, గ్రీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు.అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారంపవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వివిధ గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినవారందరికి అభినందనలు తెలియ జేశారు. ఈ రోజు ప్రతి గ్రామంలో పుట్టినరోజు వేడుకలు జనసైనికులతో చేసుకోవటం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన, టీడీపీ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షుల, కూటమి నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమిషనర్ అంజయ్య -పుట్టపర్తి నుండి వచ్చారు బాధ్యతల స్వీకరణ



ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం పురపాలక సంఘం కమిషనర్ గా . అంజయ్య ని నియమిస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మునిసిపల్ పరిపాలన విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పుట్టపర్తి పురపాలక సంఘం నుండి నరసాపురం పురపాలక సంఘం బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.మునిసిపల్ కమిషనర్ ఎం . అంజయ్య కి మునిసిపల్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నరసాపురం పుర ప్రజలకు పురపాలక సంఘం మంచి సేవలు అందించాలని,త్వరలో పురపాలక సంఘం అన్ని విభాగాలతో విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీ.ఇ రమేష్ ,మేనేజర్ నిర్మల కుమారి,సి.1 జీ. అరుణ కుమారి , ఆర్ఓ,రామారావు ఆర్.ఐ నానాజీ, మరియు మునిసిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డా. వైఎస్ఆర్ వర్ధంతి



పెనుమంట్ర, సెప్టెంబర్-02, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్రలో డా. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సోమవారం వైకాపా నేత తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ వైయస్సార్ పరిపాలన ఒక స్వర్ణ యుగం అని కొనియాడారు. ఆయన వల్లే ఆరోగ్య శ్రీ, 108 లాంటి గొప్ప పథకాలు అమలయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచ్ భూపతి రాజు శ్రీనివాస రాజు, ఎంపీటీసీ గండి రాము, మండల యువజన అధ్యక్షులు కొప్పూరు మోహన్ రెడ్డి, తమనంపూడి శ్రీనివాసరెడ్డి, సత్తి చిరంజీవి రెడ్డి, తమనంపూడి సాయి నారాయణ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మరుపురాని మనిషి మహానేత రాజశేఖర్ రెడ్డి

ఉండి. సెప్టెంబర్2. ప్రభాతవార్త. : రాజకీయ దురంధరుడు మరుపురాని మనిషి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పలువురు వక్తలు పేలుపునిచ్చారు మహానేత రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతిని మండల పరిధిలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండె ఎప్పుడ స్థిరస్థాయిగా నిలిచి ఉంటారని కొనియాడారు మరుపురాని మహా నేత అని గుర్తు చేశారు. ఆయన లేని లోటు తీర్చలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పెనుమంట్ర సెప్టెంబరు-02, ప్రభాతవార్త మండలంలోని మార్టేరులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ నేతలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శానవనభర్యలు వీతాశ సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మార్టేరు జనసేన పార్టీ నాయకులు అడబాల శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో 500 మట్టి గణేష్ విగ్రహ ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. మార్టేరు గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన నెల్లి వెంకటేశ్వరరావు కుటుంబానికి అడబాల శ్రీనివాస్ రూ. 25.00 - వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెనుమంట్ర మండల ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ మండల సంయుక్త కార్యదర్శి వినుకొండ తేజస్ రామానాయుడు, భావన చందు నాగేశ్వరరావు నెలమూరు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నాగరాజు అప్పల నరసింహరాజు, నాగ శ్రీను జన సైనికులు మార్టేరు, నెగ్గిపూడి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కులం పేరుతో దూషించిన వారిపై కేసు.

అత్తిలి - సెప్టెంబర్ 2( ప్రభాత వార్త ) :అత్తిలి మండలం కేవస్ గట్టుకు చెందిన యర్ర నాగమణి ఆమె భర్త స్వామి ని కులం పేరుతో దూషించారని ఆరోపణపై అదే గ్రామానికి చెందిన ఉడతల జయరాజు , శాంత రాజు ,సత్యనారాయణ , సుబ్బలక్ష్మి ల పై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ పి .ప్రేమరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జయరాజు నాగమణి కి చెందిన ఖాళీ స్థలం లో గడ్డి వామిని లారీ తో తొక్కిస్తుండగా నాగమణి ప్రశ్నించింది. దానికి వారు కులం పేరుతో దూషించటం తో పాటు అక్కడికి వచ్చిన భర్త స్వామి ని కూడా కులంపేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మిగిలిన ముగ్గురు కూడా దూషించారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయబడినది.

టు, తేదీ: 23-08-2024

ముఖ్యగ్రహీత చిరునామా: మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రొప్రైటర్లు ... (rest of the notice in very small print)

స్థిరాస్తి వివరములు

తేదీ: 02-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ప్రతిహృదయం స్పందించాలి వరద సహాయక చర్యల్లో పాల్గొవాలి :జె.సి. రాహుల్ కుమార్రెడ్డి

భీమవరం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు వరద సహాయ చర్యల్లో పాలు పంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.విజయవాడలో ఏర్పడిన అకాల వరదల కారణంగా అల్లాడుతున్న బాధితులను ఆదుకునేందుకు సాయంగా భీమవరం గోదావరి విద్యా వికాస్ చైతన్య సొసైటీ వారు భారతి విద్యా భవన్ ఆవరణలో మరియు తాడేపల్లిగూడెం ప్రైవేట్ హోటళ్ళ లో తయారు చేస్తున్న ఆహార పదార్థాలను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా పరిశీలించి, విధి నిర్వహణలో ఉన్న అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు వరద బాధితులు కొరకు ఖర్చంగా వాహనాల్లో విజయవాడకు సమయంలో అందేలా తరలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తాడేపల్లిగూడెం తాహసిల్దార్, ఎం.అనిల్ కుమార్, డి.ఆర్ రవిశంకర్, మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్ కృష్ణారావు, భారతి విద్యా భవన్ స్కూల్ ఏవో



యు.ఆర్.కె రాజు, విద్యా కళ్యాణి, ఏవీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ వైయస్సార్.... జోహార్

### భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

నరసాపురం ప్రభాతవార్త : వైసిపి కార్యాలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి దేశానికి ఆయన అందించిన సేవలను వక్తలు గుర్తు చేశారు. రాజశేఖర్ రెడ్డి కి జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ రాష్ట్ర చీఫ్ విప్ ముదునూరి





ప్రసాదరాజు నేతృత్వంలో నాయకులు కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు. పిడి రాజు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణ కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు పరిశీలన



పోడూరు, సెప్టెంబర్-02, ప్రభాతవార్త: పోడూరు మండలం పి పోలవరం గ్రామంలో ఈ-పంట నమోదును తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులందరూ తమ పంటలను ఈ-పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. రైతులకు పంటసాయం, పంట నష్ట పరిహారం, పంటల బీమా ,అందాలంటే ఈ-పంట తప్పనిసరి అన్నారు. అంతేకాకుండా అర్హులైన రైతులను వ్యవసాయ సిబ్బంది నిష్పక్షపాతంగా గుర్తించాలి అన్నారు.



మూడోసారి ఎమ్మెల్యే కావడానికి మీరు చంద్రబాబు అందించిన చేయూతతో రాష్ట్ర క్యాబినెట్ మంత్రి పదవి రావడానికి ఎన్నికల్లో మీరు చూపిన పూర్వాపరవన వ్యతిరేక ఓటు పోకూడదని మీరు చేసిన కృషి నిజాయితీగల రాజకీయాలను తెరపైకి తెచ్చి పెంచి తెర వేల్పులాగే రాష్ట్ర రాజకీయాల్లో మీరైన ముద్ర వేసి అమరావతిని పోలవరాన్ని రాష్ట్రంలో ప్రతి పంచాయితీని ముఖ్యమంత్రి చంద్రబాబు మీరు అందించిన అవిరళ కృషి కారణం. హ్యాపీ బర్త్ డే సార్. అంటూ నిమ్మల రామానాయుడు పవన్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. పాలకొల్లు నరసాపురం ప్రభాత వార్త

## ఉత్సాహంగా పవన్ జన్మదినమ్



ప్రభాతవార్త నరసాపురం రూరల్ :నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు, చాగంటి చిన్నా సమక్షంలో కేకు కట్ చేసి, నిరు పేదలకు నిత్యవసర వస్తువులు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నరసాపురం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు పవన్ అభిమానులు సరిపల్లి గ్రామంలో మొక్కలు నాటారు.

మొగల్తూరు మండలం కె.పి. పాలెం గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, టీడీపీ, బిజెపి పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు, దా . ఇలపకుర్తి ప్రకాష్ సమక్షంలో కేకు కట్ చేసి అభిమానుల సమక్షంలో పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనంగా నిర్వహించారు.

## మెట్ల కోనేరు మెట్లను శుభ్రపరుస్తున్న వేద విద్యార్థులు.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 2 ప్రభాత వార్త : స్థానిక వరాహ పుష్కరిణి మెట్ల కోనేరు లో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీటితో నిండింది. మెట్ల మీద పేరు పెట్టి మెట్ల పేరిన ఉండి శుభ్రపరచి దిగటానికి ఇబ్బందిగా ఉండటంపై స్పందించిన వేద పాఠశాల కార్యదర్శి సూరి శర్మ తన విద్యార్థులతో మెట్లను శుభ్రపరచటం జరిగింది. వేద విద్యార్థులు మెట్లను శుభ్రపరచడం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ వారు స్పందించి మెట్లను పరిశుభ్రంగా ఉంచేట్లు శుభ్రం చేయించాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## మంగళవారం సాయంత్రం మంచినీళ్లు రావు

ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం పురపాలక సంఘము ప్రధాన రక్షిత మంచినీటి సరఫరా కేంద్రంలో హాయర్ ట్రాన్స్‌ఫార్మర్ ఎలెక్ట్రికల్ క్లీనింగ్ కారణంగా రేపు అనగా ది.03-09-2024 న తేదీ మంగళవారం సాయంత్రం పట్టణంలో మంచినీటి సరఫరా చేయబడదని ఆటంకం కలుగుతుంది. కావున రేపు సాయంత్రం మంచి నీరు సరఫరా జరగదు తిరిగి మరల ఎల్లుండి ఉదయం అనగా బుధవారం ఉదయం నుంచి యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుంది . కావున పుర ప్రజలు రేపు ఉదయం వచ్చు మంచినీరుని జాగ్రత్తగా వాడుకొని పురపాలక సంఘ అధికారులకు సహకరించగా లని కమిషనర్ ప్రకటన విడుదలచేశారు.

## ఎమ్మెల్యే ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు .

అత్తిలి - సెప్టెంబర్ 2( ప్రభాత వార్త ):ఎమ్మార్పీఎస్ అత్తిలి మండల నూతన కమిటీ సభ్యులు తణుకు ఎంఎల్‌ఏ ఆరిమిల్లి రాధాకృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే అసంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అంశం గురించి చర్చించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అబ్బదాసరి లాజర్ , మండల శాఖ అధ్యక్షుడు గెద్దం కిరణ్ కుమార్ ,ఉపాధ్యక్షుడు మేళ్ళపి సత్యనారాయణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లేటి విసయ్ ,ప్రధాన కార్యదర్శి నెకూరి రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి తానేటి మోహన్, కార్యదర్శి కోడెల్లి సత్యనారాయణ ,సంయుక్త కార్యదర్శి నెకూరి సురేష్ కుమార్ , కోశాధికారి గెద్దం రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కేవస్ గట్టు లో వనమహోత్సవం.



అత్తిలి సెప్టెంబర్ 2( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కే సముద్రపు గట్టు గ్రామంలో కూటమి ప్రభుత్వ నిర్ణయించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సచివాలయం వద్ద పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద కూటమి నాయకులు మొక్కలు నాటారు. . ఉ పముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రధాన కూడలి వద్ద కేక్ కటింగ్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. . ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టాల పార్థసారి,నెండ్ర సత్యనారాయణ ,శీలబోయిన ప్రసాద్, రాజ కుమార్, కదలి శ్రీను, ఉడతల నరేష్ , రాయుడు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇరగవరం మండలం లో పవన్ జన్మ దిన వేడుకలు.



అత్తిలి - సెప్టెంబర్ 2 ( ప్రభాత వార్త ):తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరగవరం మండలం 3 ఐపిచ్రపర్రు గ్రామంలో కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇరగవరం మండలం అన్నీ విప్పర్రు గ్రామంలో వనమహోత్సవం లో పాల్గొని మొక్కలు నా టా రు. అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇరగవరం మండలం కాకిలేరు గ్రామంలో బ్రెడ్ బ్యాంక్ కార్యక్రమం లో పాల్గొన్నారు. కాకిలేరు లో రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ అందజేశారు. ఇరగవరం మండలం కొత్తపాడు, ఇరగవరం గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు.కత్తపాడు లో జనసేన జెండాను ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆవిష్కరించారు. కొత్తపాడు లో వనమహోత్సవం క్రింద మొక్కలు నాటారు. ఇరగవరం లో మృతి చెందిన జనసైనికుడు కుటుంబానికి ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆర్థిక సహాయం అందచేశారు. అర్ధవరం పాలెంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు అర్ధవరం పాలెం గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగాఘన నివాళులు.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆగిరిపల్లి లో ఆయన చిత్రపటానికి ఎంపీటీసీ సాదం గోపీచాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిమట శ్రీనివాసరావులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో కన్వీనర్ వాకా సత్యశ్వరరావు నాయకులు నక్కపబోయిన శ్రీమన్నారాయణ షేక్ సుభాని షేక్ మౌలాలి, నెర్సు రాజేష్, బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేతకి 20 కేజీల కేక్

నిడమర్రుప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజుకి సందర్భంగా సెంటర్ అంజనేయస్వామి గుడి వద్ద 20 కేజీల కేకును ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు జనసేన కార్యకర్తలు%ఈ% రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులుపవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో మహిళలు,జనసేన, టీడీపీ శ్రేణులతో కలిసి ఉంగుటూరు ఎంఎల్యే పత్సమట్ల ధర్మరాజు కేక్ కటింగ్ చేయటం జరిగింది. ఎమ్మెల్యే జనసేన నాయకులకు కార్యకర్తలకు మహిళలకు కేక్ తినిపించారు అభిమానులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజులు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన అధ్యక్షుడు అన్నాజీ చిన్ని



చెలం శెట్టి రమేష్ మైలవరపు సురేంద్ర చెలం శెట్టి సూరిబాబు నీటి సంఘం అధ్యక్షులు పోలిశెట్టి ప్రసాద్ పిట్టా వెంకన్న బాలం పెద్దకాపు మీసాల హరి తెలుగుదేశం నాయకులు అంబర్ భాస్కరరావు తెలుగుదేశం కార్యకర్తలు జనసేన కార్యకర్తలు మహిళలు ఉన్నారు

## అప్పన్నపేటలో దుస్తుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

నిడమర్రుప్రభాతవార్త 3: గణపవరం మండలం అప్పన్నపేటలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గణపవరం మండలం అప్పన్నపేట గ్రామంలో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉంగుటూరు ఎంఎల్యే పత్సమట్ల ధర్మరాజు జనసేన పార్టీ అధినేత %ఈ% రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం గణపవరం మండలం అప్పన్న పేట గ్రామంలో వృద్ధులకి దుస్తులను ఉంగుటూరు ఎంఎల్యే పత్సమట్ల ధర్మరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్యే ధర్మరాజు స్థానిక జనసేన, టీడీపీ నాయకులు, జనసైనికులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఎంఎల్యే మాట్లాడుతూ 10 ఏళ్ల పాటు ఎన్నో కష్టాలు, మాటలు పడి, ఎన్నో ఓటములు చూసి ప్రజాసేవనంలో గొప్ప విజయం సాధించిన పవన్ కళ్యాణ్ ని యువత అంతా



ఆదర్శంగా తీసుకొని అన్ని ఆటుపోట్లను ధైర్యంగా ప్రజల కోసం పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట, పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం, ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం, దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# చిన్నంపేట శివాపురం రహదారి బంద్

చాట్రాయి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామం నుండి శివాపురం వెళ్లే రోడ్డుకు గండి పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్రంలోని బేతుపల్లి చెరువు అలుగు నుండి వరద ఉధృతంగా రాటంతో కాజ్ వే కు చిన్నంపేట గ్రామం వైపు గండి పడింది. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో పాటు సుమారు 10 గ్రామాల ప్రజలకు ఇబ్బంది ఏర్పడింది. గండి పడిన ప్రదేశాన్ని తహసిల్దార్ డి.ప్రశాంతి సోమవారం పరిశీలించారు. గండి పడిన విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందజేసినట్లు తక్షణమే చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

**గండి షరా మామూలే**

చిన్నంపేట గాజువాక గండి పడటం షరా మామూలుగానే మారింది. భారీ వర్షాలకు వరద ఉద్ధృతంగా తమ్మిలేరుకు రావడం కాజు వేయకు ఇరువైపులా ఉన్న అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడం ప్రతి ఏడాది జరిగే విషయమే.గండిపడకుండా శాశ్వత పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందని తాత్కాలిక మర్మతుల వల్ల వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు మొరపెట్టుకున్నప్పటికీ తాత్కాలిక మరుమకులతోనే సరిపెట్టడం షరా మామూలుగా మారింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కూడా గండి పడుతున్నప్పటికీ అధికారులు కానీ పాలకులు కానీ ఏనాడు దీనిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవని పలువురు విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు అంచనాలు తయారు చేసామని త్వరలోనే అప్రోచ్ రోడ్డు పటిష్టంగా నిర్మించేందుకు నిధులు మంజూరు అవుతాయని నాయకులు చెప్పుకుంటూకాలయాపన చేస్తున్నారు. ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి మంత్రిగా ఉన్నందున దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పలు గ్రామాల



ప్రజలు కోరుతున్నారు. ఇప్పటివరకు ఎన్నిసార్లు తాత్కాలిక మరమ్మతులు చేశారో మంత్రి సారథి విచారణ జరిపించాలని దీనివల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం కలిగిందో పరిశీలించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నీట మునిగిన పంటలను పరిశీలించిన అధికారులు.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త. : అల్ప పీడనం వలన గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటమునీగిన ఉద్యాన, వరి పొలాలను వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు అధికారి జ్యోతి ప్రియాంక పరిశీలించారు. మండలంలోని కనసనపల్లి ఈదర కొత్త ఈదర తదితర గ్రామాల్లో గవర్నమెంట్ సందర్శించి కూరగాయ మామిడి ఆయిల్ ఫామ్ వరి మినుము పంటలను పరిశీలించారు. ఉద్యాన అధికారి మాట్లాడుతూ నీట మునిగిన పొలాలు దెబ్బ తినే అవకాశం ఉన్నందున రైతులందరూ పొలాల్లో నీరు ఎక్కువగా ఉంటే బయటికి తీసివేయాలని తెలియజేశారు అనంతరం బ్రౌస్టర్ దోషిగా కూరగాయ పంటలకు 19 19 19 లేదా 13 0 45 పోషకాలను ఒక లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున పిసికారి చేయాలని చిన్న వయసు మామిడి పోస్టర్ డోసుగా ప్రతి ఒక్కరు 500 గ్రాముల యూరియా 400 గ్రాముల ఫాటోస్ లను నీరు మొత్తం బయటికి వెళ్లిన తర్వాత వేసుకోవాలన్నారు. వరి పదాలు సంబంధించి ట్రైన్లు ఎప్పుడైనా ఓడిపోయున్న నీరు లేక బయటకు వెళ్ళుటకు ఏమైనా ఆటంకంలో ఉన్నట్లయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందిని వినియోగించుకుని నీటిని బయటకు పంపే ఏర్పాటు చేసుకోవాల్సిందిగా రైతులు తెలియజేస్తున్నారు. జాగ్రత్తలు తీసుకొని పంటలను రక్షించుకోవాల్సిందిగా వారు కోరారు

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

జీలుగుమిల్లి, సెప్టెంబర్-02, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలను పంచారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పళ్ళు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేసిన అన్ని సీట్లలో ఘనవిజయం సాధించారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పరిపాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గం తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోలవరం నియోజకవర్గ వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అన్నదానం,



రక్తదానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోల మధు, టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయికృష్ణ. మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, పద్దం వెంకటకృష్ణ, వీరబత్తుల ధనుంజయరావు, నాయకులు కేంద్రంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు



టి. నర్సాపురం, సెప్టెంబర్-02, ప్రభాతవార్త: టి.నర్సాపురం లోని శివాలయం కళ్యాణమండలంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు హరిబాబు మరియు జనసేన మండల అధ్యక్షులు అడప నాగరాజు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ కార్యాలయం టీ నర్సాపురంలో ప్రారంభించిన ఎమ్మెల్యే గండిగూడెం గ్రామం నుంచి జనసేన పార్టీలోకి సుమారు 20 మంది గ్రామ పెద్ద కొరివి శేషారావు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి ఈ కార్యక్రమం అనంతరం శివాలయం కళ్యాణమండపం వద్ద కూటమి ప్రభుత్వ ప్రణాళిక ప్రజలకు తెలియజేయడంజరిగింది. అలాగే పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రచయిత జర్నలిస్ట్ మరీదుశ్రీ రచించిన సీఎంశ్రీ పవన్ కళ్యాణ్ మీద ఎమ్మెల్యేశ్రీ చిర్రీ బాలరాజు మీద రాసినపాటను ఎమ్మెల్యే బాలరాజు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు . ఈ శిబిరంలో వందల మంది పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడారు.ప్రజలకు రానున్న రోజుల్లో ప్రతి ఒక్క సమస్యను తీర్చే విధంగా కృషి చేస్తానని రోడ్ల సమస్యలు పరిష్కరిస్తామని మూడు పార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు ప్రజల సమస్యలు సత్వర పరిశీలిస్తామన్నారు.లవరం నియోజకవర్గం పరిధిలో కృషి చేస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు . ఈ కార్యక్రమంలో మూడు పార్టీలకు చెందిన కరాటం సాయి, గద్దలమడుగు రవికుమార్, నాయుడు రామకృష్ణ గౌడ్, జయవరపు శ్రీరామ్మూర్తి, అడప నాగరాజు , చాట్రాది యుగంధర్ హరిబాబు ,చింతలపూడి నవీన్ ,పాలేటి సత్యనారాయణ. జట్ల సత్యనారాయణ, పెద్దిన సత్యనారాయణ, కొల్లి రమేష్ వందలాది మంది పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ ఎదుగుదల భేష్!

## అటవీశాఖ సిబ్బందిని అభినందించిన డి ఎఫ్ వో

జీలుగుమిల్లి, సెప్టెంబరు-02, ప్రభాతవార్త: మండలంలోని కామయ్యపాలెంలో పది హెక్టార్లలో పెంచుతున్న మారుజాతి అటవీ ప్లాంటేషన్ ను జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్ర ధామ సోమవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని మారుజాతి ప్లాంటేషన్లను వేయనున్నట్లు తెలిపారు. ప్లాంటేషన్ లో మారుజాతి వృక్షాలు పెరిగిన తీరు చూసి సంతృప్తి చెంది, స్థానిక అటవీ శాఖ సిబ్బందిని దామా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్-



డిఎఫ్ వో వెంకటసుబ్బయ్య, రేంజ్ అధికారి ఎస్ కే వల్లి, ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి దినేష్, బి ఎస్ పండు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల నుండి పంటను రక్షించుకోండి

## - వ్యవసాయ శాఖ ఏడి విద్యాసాగర్

చాట్రాయి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరి పొలాల్లో నీరు నిల్వ ఉంటే తొలగించాలని తద్వారా పంటను రక్షించుకోవాలని నూజివీడు వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు విద్యాసాగర్ చెప్పారు. సోమవారం చాట్రాయి మండలంలో ముంపు బారిన పడిన వరి పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ తో కలిసి ఆయన పరిశీలించారు. మండలంలో 1100 ఎకరాల వరి సాగు ఉందని కొన్ని గ్రామాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల ఓరి మడులలో నీరు అధికంగా నిల్వ ఉందని రైతులు వెంటనే తొలగించాలని ఆయన కోరారు. మండలంలో పత్తి 220 ఎకరాలు, మినుము 50 ఎకరాలువాగులో ఉందని ఆయన వివరించారు. వరి దుబ్బు చేసే సమయం కావడంవల్ల రైతులు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అధిక వర్షాల వల్ల పంట నష్టపోకుండా రైతులు ఒకసారి కార్బన్డిజం మరియు బాంకో జబ్బు ఒక లీటర్ నీటికి మూడు గ్రాములు కలిపి పిచికారి చేయాలని దీనివల్ల తెగుళ్లు అరికట్టవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు ప్రకృతి వ్యవసాయ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 2 ప్రభాత వార్త. : విజయవాడలో గత మూడు రోజులుగా వర్షానికి వరదరావడంతో వరదలో చిక్కుకున్న బాధితులకు ఆగిరిపల్లి తాసిల్దార్ పీవన్నీ ప్రసాద్ స్వయంగా దగ్గర ఉండి పదివేల ఆహార పొట్లాలను తయారు చేయించి విజయవాడ పంపడం జరిగింది. వెజిటబుల్ బిర్యాని టమాటా బాత్ మంచినీటి ప్యాకెట్లు పంపడం జరిగింది. మండలంలో పరిస్థితి ప్రశాంతంగానే ఉందని రహదారులు కొన్ని ప్రాంతాల్లో దెబ్బతిన్నాయిఅని తాసిల్దార్ తెలిపారు. ఉదయం నుంచి రెవిన్యూ సిబ్బంది ఏపిఎం బో లకాని రామకృష్ణ, డ్వాక్రా మహిళలు ప్యాకెట్లు తయారీలో సహకరించడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ ఎమ్మెల్యే కు వినతి.



అత్తిలి – సెప్టెంబర్ 2( ప్రభాత వార్త ): సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు కి గణపవరం మండల సిపిఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందచేశారు. పిప్పర వచ్చిన శాసనసభ్యుడు కు సమస్య తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.నాగేశ్వరరావు , వి. ఏడుకొండలు, జి. నాగేశ్వరావు, ఎన్. రాంబాబు యమ్. స్వామి పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కు ఘనా నివాళులు


పోడూరు, సెప్టెంబర్-02, ప్రభాతవార్త: మండలంలోని తూర్పుపాలెం మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ వైయస్ఆర్ 15వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వర్ధంతిలో వైకాపా నాయకులు మాట్లాడుతూ మహా నేత లేకపోవడం రాష్ట్రానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. అయన ఆశయాలే సాధనే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో జగనన్న నాయకత్వం లో వైసీపీ అధికారం లోకి రావడానికి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నా టిడిపికి చమరగీతం పాడటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుంకర సీతారామ్, పోతుమూడి రామచంద్రరావు, ఆచంట వేమవరం సర్పంచ్ చంటి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఆచంట సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల సత్య నారాయణ, పిల్లి రుద్ర ప్రసాద్ పెచ్చెట్టి సత్య నారాయణ, గుడాల చిరంజీవి,యల్లమెల్లి రాజేష్, మన్నె సుబ్బారావు, దేవరపు సూర్య నారాయణ, బొంతు శ్రీను, బొరుసు రాంబాబు, కుక్కల కిరణ్ కుమార్, సదమళ్ళ తాతబ్బాయ్ తదితరులు పాల్గున్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కాళ్ల సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రమైన కాళ్లలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళ్ళ మండల జనసేన పార్టీ, హెూప్ చారిటబుల్ ట్రస్ట్, ఆనందా బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్త దాన శిభిరంలో అభిమానులు, జనసైనికులు పాల్గొని రక్త దానం చేశారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర లో భాగంగా మొక్కలు నాటటం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాళ్ళ మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు , టీడీపీ మండల అధ్యక్షులు గుండబత్తుల నాగేశ్వర రావు , కాళ్ళ మండల కాపు సంగం అధ్యక్షులు పుప్పాల బుజ్జి , ఎంపీటీసీ పన్నాసి సూర్యకుమారి , ఉప సర్పంచ్ పన్నాసి అబ్బులు , జనసేన మండల యుత్ అధ్యక్షులు మేక కాళీ చరణ్ , గడి రాము, ఓగిరాల రాజేష్, జనసేన నాయకులు జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు...అన్నదానం



భీమవరం సెప్టెంబర్ 2 ప్రభతవార్త :జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటో కాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు బాబి ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలుగా నిర్వహిస్తున్న మల్లినీడి బాబిని అభినందించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో 1000 మందికి పైగా పేదలు పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యిర్రింకి సూర్యారావు, కోళ్ల నాగేశ్వరరావు, వేగేశ్న కనకరాజుసూరి , భీమాల శ్రీరామమూర్తి , ఉండపల్లి రమేష్ నాయుడు, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు,చల్లా రాము, కొప్పినీడి బాబీ , మాదాసు బాబి, సాయి,రాట్నాల శ్రీనివాస్, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తిలి లో పవన్ జన్మదిన వేడుకలు.

అత్తిలి – సెప్టెంబర్ 2( ప్రభాత వార్త ):అత్తిలి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాక్రిష్ణ కేక్ కట్ చేశారు. .అనంతరం వృద్ధులకు, పేద వారికి దుప్పట్లు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ శ్రీమతి కాట్నం విశాలి,జనసేన నాయకులు అనుకుల రమేష్,జిల్లా కార్యదర్శి అన్నెం విశ్వప్రభు,జనసైనికులు బడేటి త్రినాథ్,గుడపాటి రాకేష్,బండారు బాబీ,బాదరాల శ్రీధర్, పైభోయిన శివ,గుండుమోగుల శ్రీరామ్, వీర మహిళ కాకర్ల మధురవాణి ,టీడీపీ యువత అధ్యక్షులు పోలిశెట్టి చందు,బీజేపీ నాయకులు త్రిమూర్తులు..బీజేపీ..టీడీపీ నాయకులు. కూటమి శ్రేణులు




అభిమానులు పాల్గొన్నారు.తిరుపతిపురం లో కూడా పవన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ నా ల ఆదినారాయణ , పూతినీడి శ్రీనివాస్ , కొరిప ల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పరిస్థితి బాధాకరం

భీమవరం సెప్టెంబర్ 2 ప్రభతవార్త :భీమవరం నియోజకవర్గంలో గత రెండు రోజుల నుంచి వర్షాల కారణంగా దెబ్బ తిన్న వరి పొలాలను కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు కార్యదర్శి మల్లుల శ్రీధర్, నడింపల్లి శ్రీనివాసరాజు, విజ్జురోతు రాఘవులు, బోడపాటి బాబూరావు, కోళ్ల నాగబాబు, కొప్పినీడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, చిన్నిమిల్లి రవికుమార్, కోళ్ల ఫణి, జగపతి, బొలిశెట్టి చిన్న, కోళ్ల సీతారాం, మైపూరి సతీష్, మొదలగు వారు రైతులు పాల్గొన్నారు.



# పచ్చదనంతోనే మనిషి మనుగడుకు ప్రగతికి శ్రీరామరక్ష.

## జనసేన సీనియర్ నాయకులు మణికంఠ పిలుపు.



ఉండి. సెప్టెంబర్2. ప్రభాతవార్త.:పచ్చదనంతోనే మనిషి మనుగడకు ప్రగతికి శ్రీరామరక్ష అని జనసేన పార్టీ సీనియర్ నాయకులు జర్నలిస్ట్ శేషాపు మణికంఠ అన్నారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు స్థానిక పిఎసి సభ్యులు కనకరాజు సూరి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు ఆదేశాల మేరకు మణికంఠ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమానికి జనసేన నాయకులు సోమవారం శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం పంచాయతీ కార్యాలయం ఆవరణలో డిటి స్వామి నాయుడు మండల అభివృద్ధి అధికారి ఎస్ రవీంద్ర పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని పురస్కరించుకుని మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పచ్చదనం ప్రగతికి మెట్లని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయన్నారు. మనిషి మనుగడకు ప్రగతికి మొక్కలే శ్రీరామరక్ష అని గుర్తు చేశారు. చెట్లు నరికి వేయటం అడవులు తరిగి పోవడం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లు వినాశనం మానవ వినాశనానికి దారితీస్తుందని విమర్శించారు. కాలాలు గతి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండాలంటే ప్రతి మనిషి తన బాధ్యతగా ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం పలుచోట్ల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని అన్నదానం వస్త్రదానం రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహెూన్నత వ్యక్తిత్వం గల నాయకుడు పవన్ కళ్యాణ్

## - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు సెప్టెంబర్ 2( ప్రభాత వార్త ):రాజకీయాలకు, సినిమాలకు అతీతంగా ఒక మహెూన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. సోమవారం పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొని అభిమానులతో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ రాజకీయ రంగ ప్రవేశానికి ముందే తనకు మంచి స్నేహితుడని ఆయన్ని దగ్గరగా చూసిన వ్యక్తిగా అతని మనస్తత్వం తెలిసిన వాడినని, ఆయన సమాజానికి పేద ప్రజల ముఖ్యంగా యువత, మహిళల అభ్యున్నతి కాంక్షించే వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని అభిమానులను ఉత్తేజపరిచారు. అంతేకాక నియోజవర్గ స్థాయిలో మొక్కల పంపిణీ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ అన్న సమారాధన వంటి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం 20 ఏళ్ల క్రితం పవన్ కళ్యాణ్ తో కలిసి తీయించుకున్న ఫోటోగ్రాఫర్ ను అభిమన్యులకు విడుదల చేసి ఆశ్చర్యపరిచారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

## - కూటమినేతలతో వేడుకలు

చాట్రాయి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జనసేనరాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రమైన చాట్రాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు తుమ్మల జగన్, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి, మండలతెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టు లక్ష్మణరావు, భారతీయ జనతా పార్టీ బీసీ సెల్ నాయకుడు ఆదిమూలం నాగమోహన శర్మ తదితరులు పాల్గొన్నారు. చాట్రాయి సెంటర్లో బాణాసంచా కాల్చి పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్వసక్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించారని అందువల్లే నేడు కూటమి ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా ఉన్నారని చెప్పారు. తుమ్మల జగన్ మాట్లాడుతూ పేదలకు సహాయం అందించాలని లక్ష్యంతో పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారని ఆయన బాటలోనే ఆయన అభిమానులు కార్యకర్తలు



మెలగాలని ఆయన కోరారు. సాటి వ్యక్తికి సాయం చేయడంలోనే సంతృప్తి ఉందని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంపసాటి చెన్నారావు, గోగుల శ్రీమన్నారాయణ, జనసేన నాయకులు సవరం రామారావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్లు, కాలవ గట్ల పటిష్టతపై నిరంతర పర్యవేక్షణ చేయాలి



భీమవరం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : జూలైలో కురిసిన అధిక వర్షాలు వరదలు కారణంగా ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా పొంచి ఉన్న ముప్పును సంవర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ నందమూరి ఆక్విడెక్ట్ , ఎర్రకాలువ, యనమదుర్రు డ్రైన్, భీమవరం పట్టణంలోని బైపాస్ వద్ద యనమదుర్రు డ్రైన్, మెంటే వారి తోట ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరద నీటిపై ఇరిగేషన్ అధికారులతోసమీక్షించారు. ప్రస్తుతానికి వరద నీటిమట్టం తగ్గుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు గట్ల పటిష్టతపై తప్పకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరింత అప్రమత్తత అవసరమని ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో గోదావరి వెస్ట్రన్ డివిజన్ నిడదవోలు ఈఈ ఎం. దక్షిణామూర్తి, ఇరిగేషన్ డిఈలు సత్యదేవ్, ఏ.రవీంద్రబాబు, ఏఈ వెంకటేశ్వరరావు, జేఈలు కిరణ్, పెద్దిరెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ డి.ఈ త్రినాధరావు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# అమ్మాయి తలలో పేలా?



చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా..** ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

**పేలు లేకుండా...** తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

**నిగనిగలాడేలా:** కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచరల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి. □

# పిల్లలకు బోర్డ్‌గేమ్‌లో పౌరాణిక కథలు!



**రామాయణ, మహాభారతాలు పౌరాణిక గాథలే కావచ్చు. కానీ, వాటినుంచి నేర్చుకోవాల్సిన జీవన నైపుణ్యాలు ఎన్నో ఉన్నాయి. అందుకే, వాటిని పసిప్రాయంలోనే పిల్లలకు పరిచయం చేయాలనుకున్నారు పిల్లల వైద్య నిపుణురాలు, చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్.. డాక్టర్ అమూల్య మైసూరు. కానీ, కథలుగా చెబుతామంటే ఈ కాలం పిల్లల వినరు కదా! అందుకే వాటిని బోర్డ్‌గేమ్‌ల రూపంలో తీసుకొచ్చారీమె. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. దాంతో పిల్లలకు అనేక విషయాలు నేర్చుకునే వీలుండేది. కానీ, ఇప్పటి పిల్లలకు ఆ అవకాశం తక్కువ. దీంతో డిజిటల్ స్క్రీన్లకు అలవాటు పడిపోయి అనేక జీవన నైపుణ్యాలు నేర్చుకోవడంలో వెనకబడుతుతన్నారు. అందుకే మన సంప్రదాయం, సంస్కృతుల్లోని విలువలను ఆటల ద్వారా వారికి నేర్పించాలనుకున్నా. నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే. ఇంట్లో వాళ్లంతా వైద్యులే కావడంతో నేనూ వైద్యవృత్తినే ఎంచుకున్నా. 15 ఏళ్లుగా చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నా. మాంటిస్సోరి టీచర్ శిక్షణ కూడా పొందా. నా భర్త ఇంజినీర్. మాకు ఇద్దరు పిల్లలు. కొవిడ్ సమయంలో, ఆ తరవాత కూడా పిల్లలు బాగా మొబైళ్లకు అలవాటు పడ్డారు. దాన్ని తగ్గించేందుకు ఏదైనా చేయాలనుకున్నా. అప్పుడు వచ్చిన ఆలోచనే' అవిన్యా గేమ్స్. అందులో భాగంగా ఏడాదిక్రితం 'రైడ్ విత్ రామా' పేరుతో బోర్డుగేమ్‌ని తీసుకొచ్చి. ఈ ఆట స్నేక్ అండ్ ల్యాడర్‌లానే ఉంటుంది. వాల్మీకి రామాయణం ఆధారంగా.. రాముడు గురువు దగ్గర ఉన్నప్పటి నుంచీ లంక నుంచి సీతను తిరిగి తెచ్చుకునే వరకూ జరిగిన ప్రధాన ఘట్టాలన్నీ ఇలస్ట్రేషన్ రూపంలో పొందుపరిచా. పాచిక వేశాక, అక్కడ ఉన్న సంఘటనను బట్టి ముందుకు వెళ్లాలా? వెనక్కు రావాలా? అనే సూచనలు ఉంటాయి. ఆ కథను తెలిపే కార్డ్‌లూ ఉంటాయి. దాన్నిబట్టి మనం ఏం నేర్చుకోవచ్చో కూడా వాటిలో రాసి ఉంటుంది.

**అవార్డులు వచ్చాయి....** ఇటీవలే 'ప్లే విత్ కృష్ణ' బోర్డు గేమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చా. ఇదో సాహస క్రీడ. కన్నయ్య బాల్యంలో చేసిన సాహసాలకు సంబంధించిన బొమ్మలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. ఈ బోర్డులో రెండు మోడ్‌లు ఉంటాయి. ఎక్కువ కాయిన్లు సేకరించి గెలుపొందడం ఒకటి. కాయిన్లతో సంబంధం లేకుండా గమ్యాన్ని చేరుకోవడం మరొకటి. ఏ సంఘటన మీద పడితే ఎన్ని కాయిన్లు సేకరించాలి? వేరే వాళ్లకు ఎన్ని ఇవ్వాలి? అనే సూచనలు అందులో ఉంటాయి. మధ్యలో యాంగర్, కామ్‌డౌన్, ట్రూ, గ్రాటిట్యూడ్.. లాంటి జోన్లమా ఏర్పాటుచేశాం. ఈ పేర్లకు తగినట్లే యాక్టివిటీస్ ఉంటాయి. ఉదాహరణకు కామ్‌డౌన్ జోన్‌లో అడుగుపెట్టినప్పుడు, పాచిక వేస్తాం. 1 పడితే.. ఐదుసార్లు దీర్ఘశ్వాస తీసుకోవాలి, 2 పడితే.. అంకెలను వెనక క్రమంలో చదవాలి, 3 పడితే.. ధ్యానం చేయాలి. . ఇలా మిగతా జోన్లకీ సంబంధిత యాక్టివిటీలు ఉంటాయి. ఈ ఆటల వల్ల పిల్లల్లో కమ్యూనికేషన్, బృందంతో కలిసి పనిచేయడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయి. నియమ నిబంధనలు పాటించడం, గెలుపోటముల్లో స్థితప్రజ్ఞతతో ఉండడం నేర్చుకుంటారు. పాచిక వేసే అవకాశం వచ్చే దాకా వేచి ఉండే సమానం, ఓర్పు.. లాంటి కృష్ణునిలోని సుగుణాలన్నీ పిల్లలకు అలవడతాయి. హైపరాక్టివ్,




ఏడిహెచ్‌డి.. లాంటి సమస్యలు ఉన్న పిల్లల్లో ఈ నైపుణ్యాలను నేర్పించడం అవసరం. దానివల్ల వారిలో కుదురుగా కూర్చోవడం, ఏకాగ్రత వంటివి పెరుగుతాయి. ప్రస్తుతంఒ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ, ఇస్కాన్ దేవాలయంలో స్టోర్లను ఏర్పాటుచేశాం. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ ఫాట్‌ఫామ్‌ల్లోనూ అందుబాటులో ఉంచాం. యూఎస్‌ఎ, సింగపూర్, యూకెల్లోనూ అమ్ముతున్నాం. భవిష్యత్తులో హనుమంతుడు, గణేశుని మీదా బోర్డుగేములు తీసుకురావాలనుకుంటున్నా. పుస్తకాలు, పజిల్స్ రూపంలోనూ తేవాలనే ప్రణాళిక ఉంది. ఇక, కొవిడ్ సమయంలో.. కచ్చితమైన సమాచారం అందరికీ అందాలనే ఉద్దేశంతో పేరెంటింగ్ విత్ డాక్టర్ అమూల్య పేరుతో ఇన్ఫ్లుయెన్సర్‌గానూ మారా. అందుకుగానూ గతేడాది ఇన్‌స్పైర్ బియాండ్ మదర్‌హుడ్ అనే కమ్యూనిటీ నుంచి బెస్ట్ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు అందుకున్నా. □

# గాలిని శుద్ధి చేసే మొక్కలివి..



సీజన్ మారేటప్పటికల్లా అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కువ సమయం ఇంటికే పరిమితం కావడం వల్ల వ్యాధినిరోధక శక్తి తగ్గుతోంది. అలాకాకుండా ఇంట్లోని వాతావరణమూ ఆరోగ్యకరంగా మారాలంటే.. గది లోపల ఈ మొక్కల్ని పెంచమని సూచిస్తున్నారు నిపుణులు. స్వచ్ఛమైన గాలి కోసం ఎక్కడెక్కడికో వెళ్లక్కర్లేదు. మనం ఉన్న చోటే పచ్చని మొక్కను పెంచితే అదే మనకు ప్రాణ వాయువును ఇస్తుంది. అలా గాలిని శుభ్రం చేయడంలో స్పైడర్ ప్లాంట్ ముందుంటుంది. దీన్ని హాలులో ఓ మూలన పెడితే అందంగా కనిపించడమే కాదు.. తగినంత ఆక్సిజన్‌నీ ఇస్తుంది.

- రబ్బర్ ప్లాంట్ కూడా తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తుంది. గాల్లోని టాక్సిన్లనూ శుద్ధి చేస్తుంది.
- ఇంటి అలంకరణ ఆకర్షణీయంగా కనిపించేలా చేయడంలనట వెదురుకి మించింది లేదు. మీకున్న స్థలాన్ని బట్టి చిన్న కుండీ నుంచి పెద్ద తొట్టె వరకూ ఎందులోనైనా వెదురుని పెంచేయొచ్చు. దీన్ని ముందుగదిలో ఉంచితే చూడ్డానికీ బాగుంటుంది.
- పీస్‌లిల్లీ గాలిని శుభ్రం చేయడమే కాదు.. రాత్రిపూట ఆక్సిజన్‌నూ ఎక్కువగా విడుదల చేస్తుందట. అందుకే, దీన్ని హాల్లోనో, పడకగదికి దగ్గరగానో పెడితే సరి. హాయిగా నిద్రపడుతుంది.

**స్నేక్ ప్లాంట్..** సన్నగా, పొడవాటి చారల ఆకులతో కనిపిస్తుంది. ఇది గాల్లోని సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది., ఇంటిలోపల వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. పైగా నీళ్ల పోయాల్సిన అవసరమూ ఎక్కువగా ఉండదు. ఇంకేం ఎంచక్కా పెంచుకోవచ్చు. □

# ఈ గరిటెలు తేలుతాయి..



ఫ్లోటింగ్ కట్లరీ అదేనండీ నీటలో తేలియాడే వంట సామాను గురించి తెలుసా? అయితే చదవండి. వంట చేయడం, తినడం వరకూ బాగానే ఉంటుంది. ఆ తర్వాత ఉంటుంది అసలు పని. పాత్రలన్నీ సింకులో వేస్తాం. ఇక వాటిల్లో వ్యర్థాలు సింకు రంధ్రానికి అడ్డంపడి.. నీళ్లు నిల్వ ఉండిపోతాయి. వాటిల్లో మనం ముందుగా వేసిన చెంచాలు అడుగున ఉండిపోతాయి. ఆ ఎంగిళ్లలో చేతులుపెట్టి తీయాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ ఫ్లోటింగ్ కట్లరీతో ఆ బాధ ఉండదట. ఎందుకంటే ఈ చెంచాలు, గరిటెలు నీటిలో తేలతాయి. కాబట్టి. అంతేకాదు పెద్ద పాత్రల్లో సూపులు చేస్తున్నప్పుడు గరిటెలు అందులో పడిపోతుంటాయి. వీటతో ఆ సమస్య ఉండదు. మీరు వదిలేసినా అవి పైకే తేలుతాయి. □

# ఇవి సైనస్‌ను తగ్గిస్తాయి..



సైనస్ మహా ఇబ్బందికరమైంది. తరచూ జలుబు, తలనొప్పితో అవస్థపెడుతుంది. చల్లదనం సోకినా, సరిపడని పదార్థాలు తిన్నా క్షణాల్లో శ్వాస ఇబ్బంది, ముక్కు దిబ్బళ్లు వచ్చేస్తాయి. ఈ చలి కాలం దాన్నుంచి బయటపడాలంటే ఇలా చేసి చూడండి.

**వేడివేడిగా...** సైనస్‌తో బాధపడే వారు ఫ్రిజ్‌లోవి తినొద్దు, తాగొద్దు. అన్నం, ఫలహారాలూ ఏవైనా వేడిగా తీసుకోవాలి. సూప్, పాలు, టీ.. ఇలా ఏదైనా వెచ్చగా తాగుతుంటే.. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలుగుతుంది. శొంఠి, ధనియాలతో కషాయం చేసి తాగితే ఇంకా మంచిది.

**ఇట్రస్ ఫ్రూట్స్..** ఆయా కాలాల్లో దొరికే పండ్లు తింటుండాలి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉన్న నారింజ, నిమ్మ, ద్రాక్ష, కివి లాంటివి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. ఈ ఆమ్లఫలాల్లో యాంటీ ఇన్‌ఫమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నందున జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. తేనె రోజూ ఉదయాన్నే గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లలో చెంచా తేనె, పావు చెంచా నిమ్మరసం వేసుకుని తాగుతుంటే సైనస్ బాద నుంచి బయటపడొచ్చు. నీళ్లు ఎంత ఎక్కువ నీళ్లు తాగితే శరీరంలో ఉన్న కల్మషాలు అంత తగ్గిపోతాయి. రోజుకు 2 లీటర్ల చొప్పున నీళ్లు తాగుతుంటే సైనస్ తగ్గే అవకాశం ఉంది.

**అల్లం, వెల్లుల్లి....** వీటిలోని యాంటీ ఫంగల్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నొప్పి, వాపు, అలర్జీలను తగ్గిస్తాయి. కనుక అల్లం, వెల్లుల్లి ఏదో రూపంలో తింటుంటే సైనస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. □

# అమ్మతోనే బజ్జోవాలని..



చంటి గాడు నిద్రపోవాలంటే పక్కన అమ్మ ఉండాలి. లేదంటే గోల చేస్తాడు. ఇక బుజ్జి అయితే అమ్మతోనే బజ్జుంటా అంటూ నానా అల్లరి చేస్తుంది. ఇలా తల్లితో కలిసి నిద్రపోయే చిన్నారుల్లో మానసికాభివృద్ధి ఎలా జరుగుతుందనే దానిపై ఇటీవల ఓ సర్వే జరిగింది. లండన్ మిలీనియం కోహోర్ట్ ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 11 ఏళ్ల వయసు ఉన్న దాదాపు 17వేల మంది పిల్లలపై అధ్యయనం చేపట్టారు. తల్లి మానసిక స్థితి, తల్లిదండ్రుల ఆర్థికస్థితి, నమ్మకాలు, తల్లిపాలు, శిశువు రాత్రిపూట మేల్కొనే ఫ్రీక్వెన్సీ వంటి విషయాలనినంటినీ అనుసంధానించి మరీ పరిశీలించారట. దగ్గర పడుకోబెట్టడం వల్ల అధిక ప్రయోజనాలతోపాటు ఏడెనిమిదేళ్లు దాటినా కొన సాగిస్తే కొన్ని నష్టాలూ ఉన్నట్లు తేలిందట.

**ప్రయోజనాలెన్నో...** పసిపిల్లలైతే మెలకువ వచ్చినప్పుడు, ఆకలి వేసినప్పుడు తల్లిపాలు వెంటనే ఇవ్వొచ్చు. ఇలా రెండుమూడేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించే అవకాశం ఉంటుంది. వీరిలో వ్యాధినిరోధక శక్తీ మెరుగ్గా ఉంటుంది. అలాగే తల్లీబిడ్డ మధ్య భద్రతాభావంతోపాటు వారి మధ్య అనుబంధం కూడా పెరుగుతుంది. సాన్నిహిత్యంతోపాటు అమ్మ తోడుందనే భరోసా పిల్లల్లో కనిపిస్తుంది. ఇంకా ఇలా నిద్రపోవడం వల్ల భరోసా కలిగించే ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలనుర ఇది ప్రోత్సహిస్తుంది. దీంతో తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధం బలోపేతం చేయడమే కాకుండా భావోద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలనూ పెంచుతోందట. అలాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజికపరమైన నైపుణ్యాలు వంటివీ అభివృద్ధి చెందుతాయట. ఇక నష్టాలకొస్తే ఏడెనిమిదేళ్లకూ సహనిద్ర అలవాటు దూరం చేయకపోతే, పెద్దయ్యాక స్వతంత్రంగా నిద్రపోవడాన్ని పిల్లలు సవాల్‌గా ఫీల్ అవుతారు. అలాకాకుండా ఉండాలంటే ఆరేడేళ్లు వచ్చేసరికి విడిగా నిద్రపుచ్చడం మంచిది. □

# గమ్యానికి గమకం



ఇహపరాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుత్మంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి, గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం, జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడి ద్వారా ప్రాణశక్తి, గరుడుకి ద్వారా సూక్ష్మబుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితేన సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం.

సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది, తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగనయంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం, నిష్కామకర్మం మార్గమే గమ్యానికి గమనకం. □

ఆధ్యాత్మికం

# చాయ్ కోసం మసాలా ..



అన్నం తినడంలో ఆలస్యాలూ ఉండొచ్చు కానీ. చాయ్ విషయంలో అలాంటివే ఉండవు. పొద్దున్నే వేడివేడిగా కాస్త టీ తాగితే నిద్రమత్తు వదిలిపోయి చురుగ్గా ఉంటుంది. ఇక అక్కణ్ణించి రాత్రి లోగా ఎన్నిసార్లు తాగితే అంత హుషారు. మనకు ఇంతగా ఇష్టమైన చాయ్ మరింత ప్రత్యేకంగా ఉంటే ఇంకెంత బాగుంటుందో కదూ ! అందుకోసం 'చాయ్ మసాలా పొడి' ఉంటే చాలు.

**ఎలా చేయాలంటారా..** కడాయిలో 50 గ్రాముల యాలకులు, 30 గ్రాముల మిరియాలు, 25 గ్రాముల లవంగాలు, రెండు అంగుళాల దాల్చినచెక్క, ఒక టేబుల్‌స్పూన్ సోంపులను తక్కువ సెగ మీద.. మంచి వాసన వచ్చేదాకా వేయించి, పళ్లెంలోకి తీయాలి. తర్వాత 40 గ్రాముల శొంఠిని కూడా అలాగే ఘుమాయించేదాకా వేగనిచ్చి, పళ్లెంలో వేయాలి. ఈసారి తులసి విత్తనాలు కంకులు 8, సంగం జాజికాయను వేయించాలి. అన్నీ చల్లారాక.. మెత్తగా గ్రైండ్ చేసి సీసాలో భద్రం చేసుకోవాలి. టీ కాచేటప్పుడు.. ఈపొడి కాస్త జోడించారంటే ఇక ఆ అద్భుతమైన రుచీ, పరిమళాల గురించి చెప్పడానికి మాటలు సరిపోవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే. □

# వయసుతో పాటు అందమూ పెరుగుతుంది



సాధారణంగా ఎదుటివారి మొహం చూసి వాళ్ల వయసును అంచనా వేయచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇది సాధ్యం కాకపోవచ్చు. కొంత మంది వయసు పెరిగినా సరే.. నవ యవ్వనంగా కనిపిస్తుంటారు. తీరా వాళ్ల అసలు వయసేంటో తెలుసుకొని ఆశ్చర్యపోవడం మన వంతవుతుంది. చైనా బ్యూటీస్ ఇదే కోవకు చెందుతారు. వయసుతో పాటు అందమూ పెంచుకుంటూ పోతున్నా ఈ ముద్దుగుమ్మల సౌందర్య వెనుక.. ప్రాచీన కాలం నాటి సౌందర్య పద్ధతులున్నాయట! మరి, అవేంటో మనమూ తెలుసుకుందాం రండి.,.

**ముత్యపు పొడితో మెరుపు ...** ముత్యాల్ని మనం జ్యువెలరీలో భాగంగానే చూస్తాం.. కానీ చైనా మహిళలు వీటిని సౌందర్య పోషణలో భాగం చేసుకుంటారట! చర్మాన్ని మెరిపించే గుణాలు వీటిలో ఉండడమే ఇందుకు కారణం. ముత్యాల్ని మెత్తగా పొడి చేసుకుని.. ఆ పొడిని ఫేస్‌ప్యాక్స్‌లో ఉపయోగించడం, ఫేషియర్స్‌లో భాగం చేసుకోవడం.. వంటివి చేస్తుంటారట! ఇక ఈ పొడితో ఉండే అమైనో ఆమ్లాలు, ఖనిజాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి.. చర్మ కాంతిని పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు ఏర్పడకుండా చేసే గుణాలూ ఈ పొడిలో పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. అయితే మన దగ్గర కూడా కొంతమంది ముత్యపు పొడిని ఫేషియల్స్‌లో భాగంగా వాడడం చూస్తుంటాం. కానీ చైనా యువతుల మాదిరిగా ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్లలోనూ దీన్ని వాడడం వల్ల సమన్వంగా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు సలహా ఇస్తున్నారు.



**అందానికి రైస్ వాటర్...** బియ్యం కడిగిన నీటిని మనలో చాలామంది బయటపడేస్తుంటారు. కొంతమంది మాత్రం తమ సౌందర్య పోషణలో భాగం చేసుకుంటుంటారు. కానీ చైనా మహిళలు మాత్రం వీటిని సౌందర్య పోషణలో భాగంగా వాడుతుంటారట! యుక్త వయసు నుంచే వారికి ఇదో అలవాటుగా మారిపోతుందని అక్కడి సౌందర్య నిపుణులు చెబుతున్నారు. వీటితో రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, టోనర్‌గా ఉపయోగించడం.. వంటివి చేస్తుంటారట! ఈ నీళ్లు చర్మంలో పిహెచ్ స్థాయిల్ని బ్యాలన్స్ చేసి.. చర్మ రంధ్రాల్ని బిగుతుగా మార్చుతాయి. అలాగే చర్మానికి మెరుపునూ అందిస్తాయి. తద్వారా నవయవ్వనంగా కనిపించవచ్చు.



**గుహ షా.. జేడ్ రోలర్ ! ..** ఈ రోజుల్లో చాలామంది తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి కొన్ని రకాల టూల్స్‌ని ఉపయోగిస్తున్నారు. గుహషా, జేడ్ రోలర్.. అందులో కొన్ని! అయితే నిజానికి ఇవి చైనీయులు రూపొందించినవే! వాళ్లు ప్రాచీన కాలం నుంచే వీటిని తమ సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు. జేడ్/క్వార్ట్జ్.. వంటి సహజసిద్ధమైన స్టోన్స్‌తో తయారయ్యే ఈ టూల్స్‌తో చార్మనికి మర్దన చేసుకోవడం వల్ల.. చర్మానికి రక్తప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోవడమే కాదు.. ఉబ్బిన చర్మానికి సాంత్వన కూడా లభిస్తుంది. ఇక ఈ టూల్స్‌నీ ముఖంపై ఆయా భాగాల్లో మసాజ్ చేసుకునేలా విభిన్న ఆకృతుల్లో సౌకర్యవంతంగా రూపొందిస్తాయి. □



# పారాలింపిక్స్‌లో భారత్‌కు
# మరో స్వర్ణం, రజతం



## ఖాతాలో 9 కి చేరిన పతకాలు
### బ్యాడ్మింటన్‌లో పసిడితో మెరిసిన నితీశ
### డిస్కస్ త్రోలో తళుకులతో యోగేశ

**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటుతూ పతకాల వేటలో సాగుతున్నారు. దీంతో పతకాల పరంపర కొనసాగుతోంది. తాజాగా పారాలింపిక్స్‌లో భాగంగా సోమవారం జరిగిన క్రీడల్లో ఒక స్వర్ణం, మరో రజతం భారత్ ఖాతా లోకి చేరాయి. దీంతో భారత్ ఖాతాలో రెండో స్వర్ణం చేరినట్లయింది. పారిస్‌లో పతకమే లక్ష్యంగా పెట్టుకున్న నితీశ్ చరిత్ర సృష్టించాడు. పారా ఒలిం పిక్స్‌లో పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో నితీశ్ అదరగొట్టాడు. ఎఫ్ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్లో నితేశ్ గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డేనియల్ బెథెల్‌ను మూడు సెట్లలో ఓడించాడు. తొలి సెట్‌ను 21-14తో అలవోకగా గెలుపొందిన నితీశ్ రెండో సెట్ కోల్పోయాడు. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో పంజా విసిరిన భారత్ షట్లర్ నితీశ్ తన ప్రత్యర్థికి చెమటలు పట్టించాడు. డానియర్ కూడా ఏ మాత్రం తగ్గ లేదు. అయినా చివరకు అతడికి ఓటమి తప్పలేదు. ఆల్ ఓవర్‌గా బెథెల్‌పై 21-14, 18-21, 23-21 తేడాతో నితేశ్ విజయం సాధించాడు. కాగా పారాలింపిక్స్‌లో భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. సోమవారం నాటి ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు.

ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ కథూనియా ఈ రజత పతకం సాధించాడు. బ్రెజిల్‌కు చెందిన శ్లాడి బటిస్ట్ డోస్ శాంటోస్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. పారాలింపిక్స్‌లో బటిప్ట్‌కు ఇది వరుసగా మూడో స్వర్ణం కావడం విశేషం. నేటి ఈవెంట్‌లో బటిస్ట్ తన ఐదో ప్రయత్నంలో డిస్కస్‌ను 46.86 మీటర్ల దూరం విసిరాడు. ఇది పారాలింపిక్స్ రికార్డు. ఈ కేటగిరీలో గ్రీస్‌కు చెందిన కాన్‌స్టాంటినోస్ జోయు నిస్ 41.32 మీటర్ల దూరం డిస్కస్‌ను విసిరి మూడో స్థానంతో కాంస్యం సొంతం చేసుకున్నాడు. కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో బోణీ చేసింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యతంతో మెరిశారు. అంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కాంస్యంతో కంచు మోత మోగించింది. అంతే కాకుండా 200 మీటర్ల టీ35 పరుగుల పోటీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజత పతాకాన్ని సాధించాడు. అలాగే 10మీటర్ల ఎయిర్‌పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ప్రాన్సిస్ రజతంతో మెరిసింది. తాజాగా నితీశ్, యోగేశ్ సాధించిన స్వర్ణం, రజతంతో ప్రస్తుత పారాలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య 9 కి చేరింది. ఇందులో 2 స్వర్ణం, 3 రజతాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి.



## ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు
### 190 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** శ్రీలంక చిత్తు చిత్తుగా ఓటమిపాలైంది. లార్డ్స్ వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 190 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. 483 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 292 పరుగులకు ఆలౌట్ అయింది. లంక బ్యాటర్లలో కరుణ్‌రత్నే 55 పరుగులు, చందీమాల్ 58 పరుగులు, ధనుంజయ డి సిల్వా 50 పరుగులు చేసి హాఫ్ సెంచరీలతో పోరాడినప్పటికీ తమ జట్టును మాత్రం గెలిలించలేకపోయారు. ఇంగ్లండ్ బౌలర్లలో గౌస్ అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగగా, క్రిస్ వోక్స్, స్టోన్ తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 251 పరుగులకే ఆలౌట్ అయింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టుకు 231 పరుగుల భారీ లీడ్ లభించింది. ఈ ఆధిక్యాన్ని కలుపుకొని 483 పరుగుల భారీ టార్గెట్‌ను లంకేయులు ముందు ఇంగ్లీష్ జట్టు ఉంచింది. ఈ కొండంత లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక విఫలమైంది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 427 పరుగులు చేయగా, శ్రీలంక 196 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లలోనూ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీలతో మెరిశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసిన జో రెండో ఇన్నింగ్స్‌లో 103 రన్స్‌తో సత్తా చాటాడు. అదేవిధంగా ఇంగ్లండ్ పేస్ బౌలర్ అటట్కిన్సన్ కూడా అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు. ఎనిమిదో స్థానంలో వచ్చి సెంచరీతో చెలరేగిన అట్కిన్సన్ బౌలింగ్‌లోనూ అదరగొట్టాడు. ఓవరాల్‌గా 7వికెట్లుపడగొట్టి ఇంగ్లండ్‌విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## మహారాజా ట్రోఫీ ఛాంపియన్‌గా మైసూర్



**న్యూఢిల్లీ:** మహారాజా ట్రోఫీ - 2024లో మైసూర్ వారియర్స్ ఛాంపియన్‌గా అవతరించింది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ టోర్నీలో భాగంగా బెంగుళూరు బ్లాస్టర్స్ జట్టుతో జరిగిన ఫైనల్ పోరులో 45 పరుగులతేడాతో మైసూర్ వారియర్స్ గెలు పొంది ట్రోఫీని ముద్దాడింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ టైటిల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బెంగుళూరు బ్లాస్టర్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో ఓపెనర్ కార్తీక్ 71 పరుగులు, కెప్టెన్ కరుణ్ నాయర్ 66 పరుగులు చేసి అర్ధ శతకాలతో మెరవగా, మిడిలార్డర్ బ్యాటర్ మనోజ్ భండాగే 13 బంతుల్లోనే 44 పరుగులతో దుమ్ము లేపాడు. అతడి ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 2 ఫోర్లు ఉండగా, స్ట్రైక్ రేటు 338.46 కావడం గమనార్హం. కాగా ఈ టీ20 టోర్నీ ఆద్యాంతం బ్యాటింగ్‌తో అదరగొట్టిన మైసూర్ జట్టు కెప్టెన్ కరుణ్ నాయర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. 12 మ్యాచ్‌లలో కలిపి 560 పరుగులు సాధించి సూపర్ ఫామ్ కొనసాగించాడు.

## రోహిత్ వద్దు..ధోనీ ముద్దు
### షాక్ ఇచ్చిన హెడ్ కోచ్ గంభీర్

**న్యూఢిల్లీ:** భారత్ క్రికెట్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మకు టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎవరూ ఊహించని షాక్ ఇచ్చాడు. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్ జట్టు బరిలోకి దిగనుంది. అందుకు ఆటగాళ్లు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే గౌతమ్ గంభీర్ తన ఆల్ టైమ్ ఇండియా బెస్ట్ వన్డే ప్లేయింగ్ 11ను సెలక్ట్ చేశాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను తమ జట్టులో చేర్చుకోకుండా దూరం పెట్టాడు. గంభీర్ తన టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా చేర్చుకున్నాడు. ద్రవిడ్‌ను మూడో స్థానంలో, నాలుగో స్థానంలో సచిన్‌ను, విరాట్ కోహ్లీకి 5వ ర్యాంక్ ఇచ్చాడు.

## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో భారత్ ప్లేయర్లు
### టీమిండియా కెప్టెన్‌కు అవమానం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా జరగబోయే ప్రతి ష్టాత్మక మహిళల బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)- 2024లో 6గురు భారత్ మహిళా క్రికెటర్లు ఆడనున్నారు. అయితే భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు మాత్రం అవమానం జరిగింది. బిగ్ బాష్ లీగ్‌లో ఘనమైన ట్రాక్ రికార్డు కలిగిన హర్మన్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపకపోవడం గమనార్హం. మహిళల బిగ్ బాష్ లీగ్ నిమిత్తం నిన్న ఆటగాళ్ల వేలం జరిగింది. ఈ మహిళల బిగ్ బాష్ లీగ్ డ్రాఫ్ట్‌లో మొత్తం 19 మంది భారత్ మహిళా ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో కేవలం టీమిండియాలోని 6గురు మాత్రమే వివిధ ఫ్రాంచైజీల చేత ఎంపిక చేసుకోబడ్డారు. ఆరుగురు మహిళలా క్రికెటర్లను కొనుగోలు చేసిన వివిధ ఫ్రాంచైజీలు టీమ్ కెప్టెన్ హర్మన్‌ను తీసుకునేందుకు ఇష్టపడక పోవడం అభిమానుల్లో చర్చనీయాంశమైంది. టీమిండియాలోని వైస్ కెప్టెన్ స్మృతి మంధానను అడిలైట్ స్ట్రైకర్స్ ఫ్రాంచైజీ ముందస్తుగా (ప్రీ సైన్డ్) సొంతం చేసుకోగా, దయాలన్ హేమలత పెర్త్ ఫ్రాంచైజీ, యస్తికా భాటియా, దీప్తి శర్మలను మెల్ బోర్న్ స్టార్స్ ఫ్రాంచైజీ, ఆల్ రౌండర్ శిఖా పాండే, స్టార్ బ్యాటర్ జెమీయా రోడ్రిగ్స్‌లు బ్రిస్బేన్ హీట్ ఫ్రాంచైజీ ఈ డ్రాఫ్ట్ వేలంలో కొనుగోలు చేశాయి. కానీ హర్మన్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఏవీ ముందుకు రాలేదు. హర్మన్ బిగ్ బాష్ లీగ్‌లో 62 మ్యాచ్‌లు ఆడి 117.16 స్ట్రయిక్ రేట్‌తో 1,440 పరుగులు చేసిన ట్రాక్ రికార్డు ఉంది. 35 ఏళ్ల హర్మన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్ తరపున 5 సీజన్ల పాటు బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొంది.

## 35% పెరిగిన టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు

**ముంబై, సెప్టెంబర్ 2:** పండుగల సీజన్ సమీపిస్తున్న వేళ ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన డేటా ప్రకారం, ఆగస్టు నెలలో మొత్తం విక్రయాలు 35శాతం వృద్ధిని నమోదు చేసి 30,879 యూనిట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే నెలలో దేశీయ, ఎగుమతుల్లో మొత్తం అమ్మకాలు 22,910 యూనిట్లు కాగా, ఈ సారి మరింత పెరగడం విశేషం. టయోటా కిర్లోస్కర్ ఉన్నతాధికారి శబరి మనోహర్, ఒక ప్రకటనలో మాట్లాడుతూ, పండుగల సీజన్‌ను సమీపిస్తున్నందున, మా ఉత్పత్తులకు డిమాండ్ ఉల్లాసంగా ఉంది. అన్ని డీలర్‌షిప్‌లలో వినియోగదారుల నుంచి మంచి డిమాండ్ లభిస్తుందని అన్నారు. ఎస్‌యువిలు, ఎంపివిలు కంపెనీ విక్రయాలు పెరగడానికి గణనీయంగా దోహదపడుతున్నాయి. ఈ సెగ్మెంట్ వాహనాలకు మార్కెట్లో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ




ధోరణి పట్టణకేంద్రాలకు మాత్రమే పరిమితం కాకుండా టైర్-2, టైర్-3 మార్కెట్‌లకు కూడా విస్తరించిందని ఆయన తెలిపారు. కంపెనీ వినియోగదారుల నుంచి వస్తున్న డిమాంబ్ మేరకు ఆగస్టులో ఇన్నోవా హైక్రాస్ జెడ్ఎక్స్ అండ్ జెడ్ఎక్స్ మోడళ్ల బుకింగ్లను తిరిగి అందుబాటులోకి తెచ్చింది.

## ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి కుదించాలి: గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి తగ్గించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. ఈ తరహా వాహనాలపై జిఎస్‌టిని 12శాతానికి పరిమితం చేయాలన్నారు. జిఎస్‌టి తగ్గించడంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. బయో ఎనర్జీ అండ్ టెక్ ఎక్స్‌పోలో ఆయన మాట్లాడారు. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించి బయో ఫ్యూయల్ వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఇంధన రకాలతో నడిస్తే వాటిని ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు అంటారు. సాధారణంగా పెట్రోల్ ప్లస్ ఇథనాల్, మిథనాల్ వంటి



ఇంధనాలతో వీటిని నడపొచ్చు. అయితే ఈ తరహా వాహనాలపై జిఎస్‌టి తగ్గించాలంటే రాష్ట్రాల ఆర్థికమంత్రుల సాయం ముఖ్యమన్నారు. ఇదే విషయమై గతంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరినట్లు చెప్పారు. ఇటీవల మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ తోనూ ఇదే విషయమై మాట్లాడానని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో నిర్వహించే జిఎస్‌టి కౌన్సిల్ సమా వేశంలో ఈ అంశం గురించి లేవనెత్తాలని సూచించినట్లు చెప్పారు. యేటా మన దేశం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోందని గడ్కరీ అన్నారు. ఈ ఇంధన వాడకం అనేది పర్యావరణంపైనే కాకుండా ప్రభుత్వ ఖజానాపైనా భారం పడుతోందన్నారు. అందుకే శిలాజఇంధనాల వాడకాన్ని తగ్గించి బయో ఫ్యూయల్ ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల అటు వ్యవసాయ రంగానికీ మేలు చేకూర్చినట్లవుతుందన్నారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి బలహీన సంకేతాలు కొనసాగినా, ఫైనాన్షియల్, ఐటి స్టాక్స్ మద్దతుతో సూచీలు వరుసగా 13వ రోజూ సూచీలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే మరోసారి సరికొత్త రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 82,725.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,725.28 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాల వద్దకు చేరిన సూచీ, చివరికి 194.07 పాయింట్ల లాభంతో 82,559.84 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 42.80 పాయింట్ల లాభంతో 25,278.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.92గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీఎయిర్ టెల్, ఎల్అండ్‌టి వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ 2532 డాలర్ల వద్ద కొనసాగింది.

## ఎంఅండ్ఎం టోకు విక్రయాలు భేష్




**ముంబై, సెప్టెంబర్ 2:** మహీంద్రా అండ్ మహీంద్రా ఈ ఆగస్టులో మొత్తం తన టోకు అమ్మకాలు 9శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసి 76,755 యూనిట్లకు చేరుకున్నాయి. దేశీయ ప్రయాణికుల వాహన అమ్మకాలు 16శాతం పెరిగి 43,277 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే సమయంలో ఈ అమ్మకాలు 37,270 మాత్రమే. కంపెనీ మొత్తం ఎగుమతులు గత నెలలో 26శాతం పెరిగి 3,060కు చేరాయి. గతేడాది ఆగస్టులో ఎగుమతులు 2,423. క్రితం యేడాది ఆగస్టులో ట్రాక్టర్‌విక్రయాలు, 21,676గా ఉంటే, ఈ యేడాది ఆగస్టు ఒకశాతం పెరిగి 21,917కు చేరాయని ఎంఅండ్ఎం తెలిపింది. ఈయేడాది రుతుపవనాలు ఆశాజనకంగాఉండడంతో ట్రాక్టర్ అమ్మకాల్లో వృద్ధి అవకాశాలు మరింత పెరుగుతాయని మహీంద్రాఅండ్‌మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్, హేమంత్ సిక్కా తెలిపారు.

## సెబి చీఫ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. సెబి చైర్‌పర్సన్‌గా ఉంటూ, ఆమె ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం తీసుకుంటున్నారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత పవన్ ఖేడా సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇది పరస్పర విరుద్ధ ప్రయోజ నాల కిందకే వస్తుందంటూ వ్యాఖ్యానించారు. ఇది ప్రజాసేవల్లో నైతికత, జవాబు దారీతనాన్ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఒక కంపెనీలో పనిచేస్తూ ఒకచోట మాత్రమే వేతనం తీసుకోవాల్సి ఉంటుందని పవన్ అన్నారు. అలాంటిది సెబి చీఫ్ విషయంలో అలా జరగడం లేదన్నారు. సెబి పూర్తికాల సభ్యురాలిగా ఉన్న మాధబి ఐసిఐసిఐ బ్యాంకు, ప్రుడెన్షియల్ నుంచి వేతనం అందుకుంటున్నారని ఆరోపించారు. 2017-2024 మధ్య ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు కూడా అందుకున్నారని పేర్కొన్నారు. ఒక అత్యున్నత నియంత్రణ సంస్థను నడిపిస్తున్న వ్యక్తులు ఇలా వేతనం అందుకోవడం సెబి నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.




2017 నుంచి సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, 2022లో చైర్‌పర్సన్ అయ్యారని పవన్ వెల్లడించారు. గత యేడేళ్ల కాలంలో ఆమె సుమారు రూ.16 కోట్లకుపైగా వేతనం అందుకున్నారని ఆరోపించారు. సెబి చీఫ్‌గా ఉంటూ ఐసిఐసిఐ నుంచి వేతనం ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై బయట వ్యక్తుల ప్రభావం పడకుండా పాదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. వేతనం అందుతుండడం వల్లే ఐసిఐసిఐ బ్యాంకుపై పలు విచారణలు నిలిచిపోయాయని ఆరోపించారు. సెబి చీఫ్ నియామకంలో కీలకమైన కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీలో కీలక వ్యక్తులైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ సాను పవన్ ఖేడా తప్పుబట్టారు.

# వాణిజ్యం

## గాలా ప్రెసిషన్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. సోమవారం ప్రారంభమైన నిమిషాల్లోనే షేర్లన్నీ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. 22.24 లక్షల షేర్ల పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉండగా, 47.77 లక్షల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ సెగ్మెంట్‌లో 3.15 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల విభాగంలో 2.54 రెట్ల షేర్లకు దరఖాస్తులు లభించాయి. సెప్టెంబర్ 4 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతోంది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ తమ ఐపిఒ ధరకు రూ.503-529గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,812తో కనీసం 28 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. గరిష్ట ధర వద్ద మొత్తం రూ.168




కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఐపిఒలో రూ.135.34 కోట్లు విలువ చేసే 25.58 లక్షల కొత్త షేర్లతో పాటు రూ.32.58 కోట్లు విలువ చేసే షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను తమిళనాడులో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుపు, కొత్త పరికరాల కొనుగోలు, రుణ చెల్లింపులు వంటి వాటికి వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను కార్పొరేట్ అవసరాలకు కూడా వాడతామని చెప్పింది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ డిస్క్ అండ్ స్ట్రిప్ స్ప్రింగ్స్, కాయిల్ అండ్ స్పైరల్ స్ప్రింగ్స్, స్పెషల్ ఫాస్టెనింగ్ సొల్యూషన్ వంటి టెక్నికల్ స్ప్రింగులకు సంబంధించిన ప్రెసిషన్ పరికరాలను తయారు చేస్తుంటుంది. కంపెనీ తమ ఉత్పత్తులను ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు, టైర్-1, ఛానెల్ పార్ట్‌నర్లకు అందచేస్తుంటుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.